# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, జూలై 5, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III నంబరు -- 4

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 14

## MONDAY, THE 5th JULY, 2004

**12 L.A. I (II) S. VOL-- III No. - 4**

14 - Ashada , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు పదవ రోజు )

**సోమవారము, జూలై 5, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**5-7-2004**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    ఆప్కాబ్‌లోని కోట్లాది రూపాయల కుంభకోణం గురించి

6. 2004-2005వ సంవత్సరానికిగాను ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

    అభ్యర్థన నెం . XXX(30) - సహకారం

    అభ్యర్థన నెం . XXVII (27) - వ్యవసాయం

    అభ్యర్థన నెం . XXXVIII(38) - పౌరసరఫరాల నిర్వహణ

    అభ్యర్థన నెం . XXVIII(28) -పశుసంవర్ధన మరియు మత్స్యాగారములు

    (ప్రతిపాదించబడినవి)

7. సభా కార్యక్రమము

---------

## సభా కార్యక్రమము

MR.SPEAKER: I have received two Adjournment Motions i.e. first one given notice of by Sri Ch.Venkat Reddy and others regarding closure of powerloom industry in Siricilla of Karimnagar District four days back due to which eight thousand labourers have lost their jobs - has been disallowed and the second Adjournment Motion given notice of by Sri G. Shyamsunder Shivaji and others regarding minimum support price to agricultural produce in particular mirchi etc. - has been disaloowed. I request all of you to please come in a different form, so that I will definitely allow you to discuss the issues.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్. సిరిసిల్లలో చాలామంది ఆత్మహత్యలపాలౌతున్నారు. సిరిసిల్లలో కుటుంబంలో నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. ఇంకా వందమంది.......

MR.SPEAKER: You please come in another form.

శ్రీ ఇ.దయాకర్ రెడ్డి(వర్థన్నపేట)ః చేనేత కార్మికుల చాలామంది ఆత్మహత్యల పాలౌతున్నారు. మిర్చి రైతులు, నిమ్మకాయలు పండించిన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ః మీరు వేరే రూపంలో రండి. శివాజీగారు మీకు తెలుసు. అగ్రికల్చర్ డిమాండ్సు ఉన్నాయి. బడ్జెట్ డిమాండ్సు ఉన్నాయి కాబట్టి దానిలో మీరు మాట్లాడవచ్చు. మీరు వేరే రూపంలో వస్తే అలౌ చేస్తాను. వ్యవసాయ శాఖ డిమాండ్సున్నాయి. దానిలో అలౌ చేస్తాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డిః అధ్యక్షా, ఒక్కరిద్దరు కాదు. ఎనిమిది వేల మంది కార్మికులు బయటపడ్డారు. అందువల్ల దానిపై చర్చ జరగాలని కోరుతున్నాము. వేలాది మంది ఆత్మహత్యలపాలౌతున్నారు.

శ్రీ ఇ. దయాకర్ రావుః రోజు రోజుకు ఇంపార్టెన్సు పెరిగిపోతుంది. ఈ రోజు వారిని ఆదుకుంటే వేలాదిమంది రైతులు బాగుపడతారు. ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జక్ట్. దీని మీద స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. వరంగల్ జిల్లా గురించి ఒకసారి ఆలోచించాలి. నిన్న హాలిడే వచ్చింది. మొన్న సాటర్‌డే. నిమ్మకాయ రైతుల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. ఒక్క రోజు ఆలస్యం అయితే కోట్ల రూపాయల నష్టం వస్తుంది. స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్ః సమస్య తీవ్రతను బట్టి చెబుతున్నాను. I will definitely allow you to speak if you can come in another form. మీరు ఆ సమస్య గురించి ఏ విధంగా రావాలో కలవండి. అడగండి, చెబుతాను.

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డిః ఈ అంశాన్ని చర్చించే అవకాశం కల్పిస్తారా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః డిమాండ్సులో టేకప్ చేస్తే వారు రిప్లై ఇస్తారు. కైండ్లీ టేకప్ క్వశ్చన్ అవర్. Kindly cooperate with the Chair. If you are so specific, you please come in another form.

శ్రీ ఎన్.నర్సింహయ్య(నక్రెకల్)ఃదీని మీద షార్ట్ డిస్కషన్‌కు అనుమతించండి.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డిః 304లో అలౌ చేస్తారా?

MR.SPEAKER: I am not denying the importance of the issue raised by you. ఈ రోజు వ్యవసాయ శాఖ డిమాండ్సున్నాయి. అంత కంటే పెద్ద అవకాశం ఏమి కావాలి? మీరు వివరంగా మాట్లాడవచ్చు. వేరే ఫార్మ్‌లో రండి. డిమాండ్సు ఉన్నప్పుడు స్టేట్‌మెంట్ అంటున్నారు. ఈ రోజు పూర్తిగా వ్యవసాయ శాఖను పరిశీలించే అవకాశం ఉంటుంది. దానిలో మాట్లాడండి.

శ్రీ ఇ.దయాకర్ రావుః పన్నెండు గంటల లోపు స్టేట్‌మెంట్ ఇవ్వాలి. పన్నెండు గంటలకు మార్కెట్ క్లోజ్ అవుతుంది.

MR.SPEAKER: You cannot go on interrupt the proceedinigs of the House. షార్ట్ డిస్కషన్ అంటే మీరు వేరే ఫార్మ్‌లో రండి. యు కెన్ కమ్ ఇన్ దట్ ఫామ్. ఐ విల్ అలౌ యు.

శ్రీ ఇ.దయకార్ రావుః మిర్చి రైతులకు, నిమ్మకాయ రైతులకు సంబందించింది.
ఉ.8.40

మిస్టర్ స్పీకర్ ః నేను చెబుతున్నాను కదా. I will allow you to speak. సమస్య వుంది కాబట్టే వేరే ఫాంలో రండి. I am sorry.

( అంతరాయం )

శ్రీ యం.ఎ. గఫూర్ (కర్నూలు)ః అధ్యక్షా, సభ ఆర్డర్‌లో లేకుంటే ఎలా? ముందు సభను ఆర్డర్‌లో పెట్టండి. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. మైనారిటీలకు సంబంధించినది. రాక రాక మైనారిటీలకు ఒక్కటే క్వొశ్చన్ వచ్చింది.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీరు వేరే ఫాంలో రండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి బడ్జెటు కేటాయింపు

**L.A.Q.NO.** 51(**241**)

Sri/Smt. Abdul Gafoor, M., Nomula Narsimhaiah, Paturu Ramaiah(Giddaluru), Thammineni Veerabhadram(Khammam), Sunnam Rajaiah(Bhadrachalam), Julakanti Ranga Reddy(Miryalaguda), Kolata Lakshmana Murthy(Naguru), Masku Narsimha (Ibrahimpatnam) and Katta Venkatanarasiah - Will the Minister for Minorities Welfare be pleased to state:

a) Whether there is any proposal to make special budgetary allocations for the welfare of Minorities in the State; and
b) If so, the details thereof?

**Minister for Minorities Welfare(Sri Mohammed Fareeduddin):**

a) No Sir.
b) Does not arise.

(INTERRUPTIONS)

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, రైతులు చాలా ఆందోళనలో వున్నారు. మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే దీనిపై ఒక స్వల్ప వ్యవధి చర్చకు రేపు అనుమతించండి. ఆ విధంగా చేస్తే కొంతవరకైనా ఉపయోగపడుతుంది. లేకుంటే మేము స్పెషల్ మెన్షన్ చేస్తాము వారిని సమాధానం చెప్ప, ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. ఆ విధంగా చేసినట్లయితే

మిర్చి రైతులకు, నిమ్మ రైతులకు ఒక మంచి మెస్సేజ్ వెళుతుంది. దాదాపు 30 కోట్ల రూపాయలు బకాయిలు ఇవ్వాలి. చాలా వరకు ఈ రోజు అగ్రికల్చరల్ ఆపరేషన్స్‌లో సాగిపోతుంది. దయచేసి మీరు పాజిటివ్‌గా ఆలోచించండి.

MR.SPEAKER: You please come in the form of Short Notice Question, I will definitely allow you to discuss.

శ్రీ యం.ఎ. గఫూర్ : అధ్యక్షా, ఇప్పుడు మైనారిటీలకు సంబంధించినటువంటి విషయంలో మంత్రిగారు ఎంత నిర్దయగా సమాధానం చెబుతున్నారో చూస్తే నాకు చాలా బాధగా వుంది. మైనారిటీలు అన్ని రంగాలలో వెనుకబడి వున్నారు. విద్యా విషయంలో మిగతావారి కంటె కనీసం 15 శాతం వెనుకబడి వున్నారు. మహిళలు విద్యలో 25 శాతం వెనుకబడి వున్నారు. మైనారిటీలకు ఉపాధి అవకాశాలు ఎక్కడా లేవు. వారికి ఉపాధి తగ్గిపోతుందనే ఆందోళన వుంది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో చాలా స్పష్టంగా చెప్పింది. మేము కనుక అధికారంలోకి వస్తే మైనారిటీలకు రిజర్వేషన్ మరియు వారికి స్పెషల్ ప్యాకేజి ఇస్తామని ఎన్నికల ముందు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇప్పుడు వారు అధికారంలో వున్నారు. మంత్రిగారు తన సమాధానంలో మైనారిటీలకు స్పెషల్ ప్యాకేజీ లేదు, స్పెషల్ ఫండ్స్ ఎలొకేట్ చేయలేదని చెప్పడం న్యాయం కాదు. అధ్యక్షా, స్పెషల్ ఫండ్స్ కేటాయించనట్లయితే మైనారిటీలకు అభివృద్ధి ఎలా వుంటుంది? వారు విద్యా రంగంలో, ఉపాధి మరియు ఆర్థిక విషయాలలో అన్నిటిలోనూ చాలా వెనుకబడి వున్నారనే విషయం అందరూ గుర్తించిన వాస్తవం. మరి వాళ్లు ఏమి గుర్తిస్తున్నారో? ఫండ్స్ ఇవ్వమని అంటున్నారు. డబ్బులు లేకుండా మైనారిటీలను ఎలా గుర్తిస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని చాలా స్పష్టంగా అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు పోయిన బడ్జెట్ 38 కోట్ల రూపాయలు కేటాయించింది కాని ఖర్చు మాత్రం 50,55 కోట్ల రూపాయల వరకు తీసుకుపోవలసి వచ్చిందని చెబుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా వచ్చింది. ఈ ప్రభుత్వంపై మైనారిటీలు చాలా ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశలు తీర్చడానికి బడ్జెట్‌లో 39 కోట్లు పెట్టారు మీరు. అది కాకుండా స్పెషల్ ప్యాకేజీ గురించి మీరేమైనా మాట్లాడతారా? రిజర్వేషన్ విషయం గురించి మీరు ప్రకటన చేశారు. దానికి సంబంధించి మీరు కట్టుబడి వున్నారా? లేదా. రిజర్వేషన్ గురించి ఎప్పటిలోగా అనౌన్స్ చేస్తారు? ఈ విషయాల గురించి మంత్రి గారు స్పెసిఫిక్‌గా చెప్పకపోతే మైనారిటీలకు అన్యాయం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మైనారిటీస్ కార్పోరేషన్ నిర్వీర్యంగా వుంది. మీరు ఏ రకమైన పద్ధతులను చేపట్టి మైనారిటీస్ కార్పోరేషన్‌కు జీవం పోయబోతున్నారు. దీనిని స్పెసిఫిక్‌గా చెప్పవలసిందిగా కోరుతున్నాను. నా బాధ ఒక్కటే. అది ఏమిటంటే మంత్రిగారు తన సమాధానంలో లేదు, ఉత్పన్నం కాదని సమాధానమిచ్చారు. మనం ఇక్కడి నుండి ఒక మంచి మెస్సేజ్ వెళ్లవలసిన అవసరముంది. దాని కొరకు మైనారిటీలకు సంబంధించి వివరణ ఇచ్చిన తరువాత సప్లిమెంటరీస్ కూడా ఇవ్వమని నా మనవి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి(జగిత్యాల): అధ్యక్షా, రాష్ట్రంలోని అల్పసంఖ్యాకవర్గాలలో ముఖ్యంగా ముస్లిం కమ్యూనిటీ ఆర్థికంగా వెనుకబడి వున్న మాట వాస్తవం. విద్యారంగంలో గాని, ఉద్యోగపరంగా గాని, సంక్షేమ కార్యక్రమాలలో వారిని దృష్టిలో పెట్టుకొని గతంలో విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఉఛౌౌరుుజీఛ్చిజూ ఆృఛిజుర్చీటఛీ ఇజ్నాటఋఛ్చటను దృష్టిలో పెట్టుకొని ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. 1994వ సంవత్సరంలో వచ్చిన ప్రభుత్వం ఆ కార్యక్రమాలను నిలిపివేసి కమీషన్ వేసిన విషయం కూడా మనకు తెలుసు. మీరు ప్రత్యేకంగా కేటాయింపులు చేయడంతోబాటు వారికి విద్య, ఉద్యోగ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రాధాన్యత లభింపజేయాలి. అల్పాదాయ వర్గాలలో ముస్లిం కమ్యూనిటీకి సంబంధించి ప్రత్యేకంగా రిజర్వేషన్ చట్టమును మీరు ఎంత త్వరగా తీసుకువస్తే అంత మంచిది. మంత్రిగారు ఈ విషయంపై క్లారిటీ ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల): అధ్యక్షా, గతంలో రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలను కేటాయించి, ఖర్చు పెట్టారు. మైనారిటీల పరిస్థితి ఎలా వుందంటే వారిలో చదువుకొని ఉద్యోగాలలో పైకి వచ్చినవారు 10 శాతం కూడా లేరు. వారిలో అత్యధికులు పట్టణ ప్రాంతాలలో బండ్లమీద అమ్ముకుంటూ, చిన్న చిన్న వృత్తులలో వ్యాపారం చేసుకుంటూ బతుకుతున్నారు. వీరి గురించి అడిగేవారు లేదు కాబట్టి వీరికిజనరల్ బడ్జెట్‌లో కూడా అవకాశం ఇవ్వాలి. బ్యాంకులు వీరి కొరకు అసలు కంట్రిబ్యూట్ చేయడం లేదు. కార్పోరేషన్ ద్వారా గాని, మరొక పద్ధతిలో గాని మైనారిటీలకు కనీసం 100 కోట్ల రూపాయలు కేటాయించాలి. ఆ విధంగా చేసినప్పుడే ఇప్పుడు పెరుగుతున్న అవసరాలను బట్టి చూస్తే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ, పట్టణాలలో పేదరికంలో వున్న మైనారిటీల సమస్య సంతృప్తికరంగా పరిష్కారమవుతుంది. 100 కోట్ల రూపాయలను కేటాయించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా అని నేను మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ మొహమ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, గౌరవసభ్యులు బడ్జెట్ కేటాయింపుల విషయాలను గురించి చెప్పినట్లు గతంలో 50 కోట్ల రూపాయలను కేటాయించి, ఖర్చు చేసిన మాట వాస్తవం. ఇప్పుడు ప్రతిపాదించిన బడ్జెట్ ఇంటీరియమ్ బడ్జెట్, కేవలం ఎనిమిది మాసాలకు సంబంధించినందున ఎక్కువ కేటాయింపులు చేయలేకపోయాము కాని గత ప్రభుత్వం కేటాయించిన 50 కోట్ల రూపాయలను ఖర్చు చేసిన మాట వాస్తవం. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే గత సంవత్సరం ఎక్కువ కేటాయింపులు జరిగాయి. ఎందుకంటే it is only an interim budget for eight months. The previsous Government had allocated more budget just before the elections only to attract the minorities welfare. మీరు కావాలంటే గత పది సంవత్సరాల ఫిగర్స్ చెప్పగలుగుతాను. ఆ విషయం గత పది సంవత్సరాల ఫిగర్స్ చూసినట్లయితే తెలుస్తుంది. 1994-95లో 152.50 లక్షల బడ్జెట్ వుంది. 1999-2000లో 32.75 లక్షలు కేటాయింపులు చేశారు. ఎలక్షన్ ఇయర్ ఎప్పుడెప్పుడయితే వుందో ఆ సంవత్సరమే కేటాయింపులు ఎక్కువ చేసి, తరువాత మాత్రం మరలా తగ్గించారు. ఆ విధంగా ఫిగర్స్ చెబుతున్నాయి. ఈ సంవత్సరం బడ్జెట్‌లో మనం కేటాయించినది తక్కువగా వుందని గౌరవసభ్యులు చెప్పిన మాటతో నేను ఏకీభవిస్తున్నాను. దీనిని నేను కాదనడం లేదు. పూర్తి స్థాయిలో యుటిలైజేషన్ చేసిన తరువాత ఇంకా అవసరముంటే ఫైనాన్స్ మినిష్టరు గారితో, ముఖ్యమంత్రి గారితో మాట్లాడడం జరిగినప్పుడు వారు సానుకూలంగా స్పందించగలరనే నమ్మకం నాకు వుంది.

అధ్యక్షా, రిజర్వేషన్స్‌కి సంబంధించి ముఖ్యమంత్రి గారు ప్రైవేటు ఫంక్షన్స్‌లో మైనారిటీల కొరకు 5 శాతం రిజర్వేషన్‌కు సంబంధించి కట్టుబడి వుంటామని చెప్పారు. దాని కోసం లీగల్‌గా ఏవిధంగా చేయాలో పరిశీలన చేస్తున్నారు. ఈ సెషన్‌లో ఆ విధంగా అనౌన్స్ చేయడం జరుగుతుంది.

శ్రీ యం.ఏ. గఫూర్ : అధ్యక్షా, రిజర్వేషన్‌కి సంబంధించి మంత్రిగారు ఒక మంచి మాట చెప్పారు. కాని సమస్య ఏమిటంటే ఇప్పుడు లీగల్ విషయాలను పరిశీలిస్తే పుట్టుస్వామి కమీషన్ పరిశీలించాలి. అది 15 సంవత్సరాలు అయిపోయింది. చేయకూడదనుకుంటే అట్లాంటి విషయాలకు పొండి. చేయాలనుకుంటే ఈ హౌస్‌లో బిల్లు పెట్టండి. ఏ రూపంలో, ఏ విధంగా 5 శాతం రిజర్వేషన్‌ను చేస్తారో ఖచ్చితంగా, వెంటనే ఇంప్లిమెంట్ చేయండని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవ విషయం ప్రయారిటీస్‌కి సంబంధించినది. గవర్నమెంట్ అనుకున్నదానికి బడ్జెట్‌ను కేటాయించారు అంటే ఎలక్ట్రిసిటీకి పెంచారు, వ్యవసాయానికి పెంచారు కాని మైనారిటీస్ దగ్గరికి వచ్చేసరికి 39 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే వారి ప్రయారిటీస్‌లో మైనారిటీలు లేరా? ఇప్పుడు బడ్జెట్ ఎలోకేషన్స్‌లో ఒక వాగ్దానం చెయ్యండి. ఒక స్పెషల్ ప్యాకేజి ఇస్తామని వాగ్దానం చెయ్యండి. పరిశీలించండి. ఫండ్స్ ఏ విధంగా సమీకరించాలో ఆలోచించండి. ఎందుకంటే మైనారిటీ కార్పోరేషన్‌లో వేలాది అప్లికేషన్స్ పెండింలో వున్నాయి. ఏ జిల్లాకు వెళ్లినా వేలాది అప్లికేషన్స్ పెండింగ్‌లో వున్నాయి. బ్యాంకులు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు లేవు. ఉర్దూ అకాడెమీ ఇంతవరకూ ఉర్దూ పాఠ్యాంశాలు ముద్రించలేదు. మైనారిటీలు అన్ని జిల్లాలలో నెగ్లెట్

చేయబడుతున్నాయి. అధ్యక్షా, మైనారిటీలకు సంబంధించి మేము అనుకున్నాం, ఎప్పుడో చూస్తామని చెబుతున్నారు. స్పెసిఫిక్‌గా స్పెషల్ ప్యాకేజీలకు అన్ని జిల్లాలను కవర్ చేయండి. మిమ్ములను రిక్వెస్ట్ చేసేదేమిటంటే షార్ట్ డిస్కషన్‌ను ఎలౌ చేయండి.

ఉ.8.50

అధ్యక్షా, మైనరిటీ సంక్షేమం గురించి మనం ఒకసారి ఆలోచించాలి. దీనికి షార్ట్ డిస్కషన్ ఎలవ్ చేసినట్లయితే గవర్నమెంట్‌కి కూడా ఉపయోగపడుతుంది. అన్ని విధాలా వారు నిర్లక్ష్యానికి, ఆవేదనకు కూడా గురవుతున్నారు. కాబట్టి, మైనారిటీలకు ఆత్మవిశ్వాసం కలగాలంటే ఈ హౌస్‌లో షార్ట్ డిస్కషన్‌కి ఎలవ్ చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్): అధ్యక్షా, మైనారిటీ వెల్ఫేర్ బడ్జెట్‌ను మనం ఒకసారి చూసినట్లయితే అది చాలా తగ్గించారు, మేము మొన్న కూడా దీనిని రెయిస్ చేశాం. గత సంవత్సరం పెట్టినంత కూడా ఈసారి పెట్టలేదు. మైనారిటీలు ప్రతిసంవత్సరం పెరుగుతున్నారు, చాలా మంది నిరుపేదలవుతున్నారు. చేతివృత్తులు చేసుకొని దినసరి వేతనాలు అందుకొని వారు జీవనం సాగిస్తున్నారు. వాళ్లకు బ్యాంకుల నుండి కూడా ఎటువంటి ఫైనాన్స్‌లు అందడం లేదు. కనీసం మనమైన ఫైనాన్స్ కార్పొరేషన్‌లను స్ట్రెంగ్తెన్ చేసి వాటి ద్వారా రుణాలిప్పించాలని కోరుతున్నాను. మేము లాస్ట్ ఇయర్ ఫైనాన్స్ కార్పొరేషన్ల నుండి డబ్బులు తెప్పించాం. వీరి కోసం ఒక ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తే తప్ప నార్మల్ కోర్సులో జరుగుతుందనుకుంటే చాలా తప్పు. కాబట్టి వారికి ఖచ్చితంగా ఎడ్యుకేషనల్ లోన్స్ ఇప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను, ఎందుకంటే రోజురోజుకి విద్యార్థుల సంఖ్య చాలా తగ్గిపోతుంది, కావాలంటే మీరు స్టాటిస్టిక్స్ కూడా తెప్పించండి, నిరక్షరాస్యులు పెరిగిపోతున్నారు. It is the concerned of the whole society. అందరి కంటే కూడా మైనారిటీలు చాలా వెనుకబడిపోతున్నారు, పేదరికం పెరిగిపోతుంది, అనేక రకాల సమస్యలకు కూడా వారు గురవుతున్నారు, ఉద్యోగాలు కూడా లేకుండా పోతున్నాయి. దీనిపైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇంతకు ముందున్న బడ్జెట్‌కు, ఇప్పటి బడ్జెట్‌కు ఎంత డిఫరెన్స్ ఉందో ఒకసారి చూడాలి , ఏదో దాటేసే ప్రయత్నం చేయకుండా, స్పెషల్ ప్యాకేజ్‌ను మైనారిటీలకు ఏర్పాటు చేసే యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. దాని కోసం ఆల్ కవరేజెస్ తీసుకొని స్పెషల్ ప్యాకేజ్ ఇవ్వాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. అదే విధంగా వెల్ఫేర్ అంతా కూడా నెగ్లెక్ట్ చేయబడింది, వెల్ఫేర్ బడ్జెట్ కూడా నెగ్లెక్ట్ చేయబడింది. ఇది మంచిది కాదు. దయచేసి వెల్ఫేర్ డిమాండ్స్‌ని అడ్వాన్స్ చేయండి. షార్ట్ డిస్కషన్‌కి కూడా ఎలవ్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రంలో మైనారిటీల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. వారికి రెక్కాడితే కాని డొక్కాడదు. అనేక వృత్తులలో ఆధారపడి వారు జీవనం సాగిస్తున్నారు. బ్యాంకులు కూడా ఆర్థిక సాయం అందజేయలేని పరిస్థితి ఉంది. వారిది స్థిరమైన వ్యాపారం కాదు. దీనికి సంబంధించి ఐదు వేల సబ్సిడీలు ఇచ్చేటువంటి పథకాలు కూడా ఉన్నాయి. వాళ్లకు ఆత్మవిస్వాసం కలుగజేయడానికి ప్రభుత్వం ఏదైనా ప్యాకేజ్‌ని ఇవ్వాలని ఆలోచించాలి. బడ్జెట్‌లో తక్కువగా కేటాయింపులు జరిగాయని చర్చకు వచ్చినప్పుడు, ఆర్థికశాఖామాత్యులు అవసరమైతే పది కోట్లు అధనంగా కేటాయిస్తామని చెప్పారు. ఇందాక మంత్రి గారు ఆన్సర్‌లో కూడా అలా చెప్పలేదు. స్పెషల్ ప్యాకేజ్ వారికి ఇవ్వాలని, ఉర్దూ టీచర్లను రిక్రూట్ చేయాలని, దీనిపైన సమగ్రంగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI:

جناب اکبر الدین اویسی ۔ محترم اسپیکر صاحب بڑے افسوس کے ساتھ کہنا پڑتا ہیکہ ابھی وزیر اقلیتی بہبود نے جواب دیا وہ جواب میں اپنی حکومت کی کارکردگی اور مستقبل میں کیاکرنے والے ہیں بتانے کہ بجائے سابقہ حکومت کی کارکردگی بیان کررہے ہیں ۔ ہم سب جانتے ہیں کہ تلگو دیشم کہ زمانے میں کیاہوا کیانہیں ہوا ۔ اور ہم یہ بھی جانتے ہیں کہ انکی موجودہ حالت ناانصافی کرنے کی وجہہ سے ہے ۔ لیکن یہاں کھڑےہوکر منسٹر صاحب یہ جواب دے رہے ہیں کہ پہلے ایسا کئے' ویسا کئے ۔ سوال کب کیا کرے تھے کا نہیں سوال اس بات کا ہیکہ آپ نے آپ کے الیکشن manifesto میں کہا کہ ہر ڈسٹرکٹ میں پالی ٹکنیک قائم کریں گے' آپ نے اپنے election manifesto میں کہا تھاکہ اقلیتوں کیلئے فینانس کارپوریشن کے بجٹ میں اضافہ کیا جائیگا ' بی۔سی ریزرویشن کے تعلق سے آپ دیکھتے ہیں کہ۔۔۔

---

The academic year has already started. In this present Session only, I request the Government to pass this Bill pertains to reservations to the minorities. Otherwise, there is no use of passing the Bill after the academic year is over. Let the Government come out with its clear cut policy because first impression is the best impression. I also request the Hon'ble Speaker to allow a Short Discussion on the welfare of Minorities in the State. Lastly, Speaker Sir, I would like to ask very categorically as to whether there is any concrete proposal with the Government to announce special package for the benefit and upliftment of the minorities in the State.

اور جناب دوسری بات یہ ہیکہ آج بی-سی- میں یا اوپن زمرہ میں ریزرویشن لانے والے ہیں کیونکہ پچھلے پچاس برسوں سے ہم کانگریس سے صرف زبانی ہمدردیاں ' صرف زبانی باتیں اور وعدوں کو سنتے آ رہے ہیں اور یہ بھی جانتے ہیں کہ اس پر کتنا عمل کرتے ہیں - انکا طرز عمل ایک الگ انداز کا ہوتا ہے - پرسوں ہی وزیر آعظم ڈاکٹر منموہن سنگھ صاحب نے اقلیتوں کے تعلق سے ایک میٹنگ طلب کئے یہاں پر بھی چیف منسٹر صاحب میٹنگ بلائے اور وعدے اور تیقنات دئے لیکن کوئی وعدہ پر عمل نہیں ہوا - یہ حکومت کیا اقلیتوں کے تعلق سے اور مسلمانوں کے مسائل سے سنجیدہ ہے یا نہیں اور اب تک تو جو ہوا اس سے پتہ چلتاہیکہ سنجیدگی تو بلکل ہی نہیں ہے- اور آج ہمارے دیویندر گوڑ صاحب بولے ایسا ہوا ' ویسا ہوا - اردو کا ایک زبردست محاورہ ہے کہ ماں سے زیادہ چاہے خود بھی پاپا کہلائی جب آپ کے قلم کی جنبش سے کچھ ہوسکتا تھا کچھ بھی نہیں کرے اور آج ان کے قلم کی جنبش سے ہوتا ہے تو یہ بھی نہیں کرنا چاہتے اور کہہ رہے ہیں کہ کریں گے - آپ اردو داں ہے صاحب اس لئے آخری میں اردو میں ایک شعر بولوں گا

ے آہ کو چاہئے اک عمر اثر ہونے تک کون جیتا ہے تیرے زُلف کو سر ہونے تک

کون زندہ رہیں گے 'کب تک زندہ رہیں گے نہیں معلوم - کب تک یہ ناانصافی ہوگی معلوم نہیں صرف وعدے کئے جارہے ہیں- اقلیتوں کے ساتھ انصاف کر رہے ہیں یا نہیں اسکا اب جولب دیں -

---

మహ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, సభ్యులు ఆవేదన వ్యక్తపరిచారు, దాని గురించి చెప్పదలచుకున్నాను. గౌరవసభ్యులు దేవేందర్ గౌడ్ గారు మైనారిటీ వెల్ఫేర్‌కు మేము తక్కువ కేటాయించామని అన్నారు. వారు కేవలం ఎలక్షన్‌ని దృష్టిలో పెట్టుకొని ఎక్కువ కేటాయించారు. ఈ ప్రభుత్వం తప్పకుండా మైనారిటీలకు 100 పర్సెంట్ న్యాయం చేస్తామని చెబుతున్నాను. ఎందుకంటే ఎన్నికలలో మైనారిటీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించారు. ఆ విశ్వాసం ప్రభుత్వానికి ఉంది, అన్ని విషయాలలో వారిని ఆదుకోడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మనవిచేస్తున్నాను. కేటాయింపుల విషయంలో ఫైనాన్స్ మినిస్టర్ గారు అవసరమైతే అధనంగా పదికోట్లు కేటాయిస్తామని చెప్పారు. ఒకసారి ప్రశ్న చూసుకుంటే whether there is a proposal for any special budjet allocation అని ఉంది , దానికి నో అని సమాధానం చెప్పాను. సప్లిమెంటరీలో కూడా సమాధానం చెబుతాను. కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో యుటిలైజ్ చేసుకున్న తరువాత అవసరమైతే కేటాయింపు చేస్తాం.

మిస్టర్ స్పీకర్: ప్రత్యేకంగా ఏమైనా కేటాయింపు చేస్తారా అని ప్రశ్న అడిగారు, దానికి లేదు అవసరమైతే తీసుకుంటామని మినిస్టర్ గారు రిప్లై ఇచ్చారు.

శ్రీ యం.ఎ. గఫూర్: అధ్యక్షా, మీరు ఏవైతే వాగ్ధానాలు చేసారో, వాటిని నెరవేరుస్తారని ప్రజలు ఆశతో చూస్తున్నారు. కాబట్టి ఈ సెషన్‌లో ఒక స్పెషల్ ప్యాకేజ్‌ను వారికోసం పెడతారా, లేదా! ఇంకా సభ్యుల యొక్క అభిప్రాయాలను తెలుసుకోడానికి షార్ట్ డిస్కషన్‌కి ఎలవ్ చేసి ఆ తరువాత వారికి ప్యాకేజ్ ఇస్తే బాగుంటుంది.

మహ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, సభ్యులు ఏ విధంగా మాట్లాడుతున్నారంటే సెషన్ అయిపోయిన తరువాత మేము ఉండము అన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఇంకా ఐదు సంవత్సరాల వ్యవధి ఉంది. వాగ్ధానాలను నెరవేర్చడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చెప్పిన వాగ్ధానాలని నెరవేర్చడానికి మేము కట్టుబడి ఉన్నాం.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: షార్ట్ డిస్కషన్ గురించి మనం బి.ఏ.సిలో మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుందాం. Question No. 98 is postponed on the request of the Member.
ఉ.9.00

## నిజామాబాదు జిల్లా కమ్మర్ పల్లి గండి రిజర్వ్ ఫారెస్టు చట్ట విరుద్ధ ఆక్రమణ

ప్రశ్న నెం. 53( 38)

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి)–గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. నిజామాబాద్‌లోని కమ్మరపల్లిగండి రిజర్వు ఫారెస్టు భూములను అధికారులతో కుమ్మక్కై, కొంతమంది అనధికార వ్యక్తులు ఆక్రమించుకొన్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి(శ్రీ ఎస్. విజయరామ రాజు)ః**

అ. అవునండీ. నిజామాబాద్ డివిజను, కమ్మరపల్లి రేంజి, కొత్తురు రిజర్వు ఫారెస్టు గండి ప్రాంతంలోని 5 నుండి 60 హెక్టార్లు 13.26 ఎకరాలు విస్తీర్ణం గల భూమి ఆక్రమణలో వుంది. అయితే, ఈ విషయంలో అధికారులతో కుమ్మక్కయినట్లుగా ఎటువంటి ఆధారం లేదు.
ఆ. 1967, ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టంలోని 20వ విభాగం క్రింద, 1980, అటవీ (సంరక్షణ) చట్టం క్రింద ప్రస్తావనలో ఉన్న ఆక్రమణదారులపై అటవీ శాఖ ఒక కేసును నమోదుచేయడం జరిగింది. ప్రస్తుతం ఆక్రమణలో ఉన్న భూమి విషయంలో కమ్మరపల్లి గ్రామంలోని 333, 334 సర్వే నెంబర్లను గురించడంలో తేడాలు ఉన్నందువల్ల, అటవీ, రెవిన్యూ సర్వే, భూమి రికార్డుల శాఖల అధికారులతో ఆ భూమిని ఉమ్మడిగా తనిఖీ చేయించవలసిందిగా అటవీశాఖ, రెవిన్యూ అధికారులకు లేఖ వ్రాసింది.

శ్రీ కె. రాములు: అధ్యక్షా, ఇక్కడ 13.26 ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేయబడింది. ఇది నేషనల్ హైవే 16 కొమ్మరపల్లిలో ఉంది. ఈ భూమి ఆక్రమణకు గురి అయింది. మంత్రి గారు చెబుతూ, there is no evidence of connivance of officials in this manner అని అన్నారు. ఒక వేళ అఫీషియల్స్ కన్నీవెన్స్ లేనట్లయితే ఆక్రమణ ఏ విధంగా

జరిగింది. ఈ విషయంపై కరెక్ట్‌గా ఎంక్వయిరీ చేసి ఆఫీసర్స్ మీద రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేసి యాక్షన్ తీసుకుంటారా? రెండవది ఆ భూమిని ఎన్ని రోజుల లోపం మళ్లీ ప్రభుత్వానికి వాపసు తీసుకొస్తారు

శ్రీ ఎస్. విజయరామ రాజు: అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా సమాధానం చెప్పాను. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి ఏమి లేదు. ఈ భూమిని గుర్తించడంలో సర్వే ల్యాండ్ ఇన్‌స్పెక్టర్ నల్గొండ వారు ఏమి చేశారంటే మ్యాప్‌లో రిజర్వ్‌డ్ ఫారెస్ట్ కాకుండా అవుట్‌సైడ్ రిజర్వ్‌డ్ ఫారెస్ట్ అని వారు చెప్పడం జరిగింది. 1948లో ఆనాడు హైదరాబాద్ నిజాం మ్యాప్ ప్రకారంగా ఫారెస్ట్ భూమి ఉంది. ఇక్కడ కూడా already we have taken action. మేము రెవిన్యూ వాళ్లను, మా డిపార్ట్‌మెంటును, ల్యాండ్ సర్వే డిపార్ట్‌మెంట్ ఉమ్మడిగా సర్వే చేస్తాం. దీని మీద కూడా ఒక కేసును రిజిస్టర్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: సభ్యులు అడిగేదేమిటంటే, officials from both sides along with concerned villagers అందరూ కూర్చుంటే ఆ డిస్ప్యూట్ సెటిల్ అవుతుందని అంటున్నారు . ఆ ప్రకారం చేయండి.

SRI S. VIJAYARAMA RAJU: That we are doing sir.

శ్రీ కె. రాములు: అధ్యక్షా, ఇది ఖమ్మం, నల్గొండ బార్డర్‌లో ఉన్న కమ్మరపల్లి గండిలో ఉంది. ఫారెస్ట్ అఫీషియల్స్‌ను, లోకల్ విలేజర్స్ కూర్చున్నట్లయితే ఈ డిస్ప్యూట్ సెటిల్ అవుతుంది.

మిస్టర్ స్పీకర్: ఇది చిన్న మండలానికి సంబంధించినది.

## నెల్లూరు పురపాలక సంఘంలో డ్వాక్రా మహిళలకు ఎన్.ఎస్.డి.పి., ఎస్.జె.ఎస్.ఆర్.వై. నిధులు

ప్రశ్న నెం. 54(142)

ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), ఆదాల ప్రభాకర రెడ్డి(సర్వేపల్లి), పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు), ఎం. వెంకటరమణ (తిరుపతి)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. నెల్లూరు మునిసిపాలిటిలో డి.డబ్ల్యు.సి.యు.ఎ మహిళలకు ఎన్ఎస్‌డిపి, ఎస్‌జెఎస్ఆర్‌పై క్రింద ఏవైనా పనులను కేటాయించారా?

ఆ. అయితే, కేటాయించిన పనుల విలువెంత?

ఇ. కేటాయింపులలో ఏదైనా పక్షపాతం చూపినట్లు, కేటాయించిన నిధులను దుర్వినియోగపరచినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఈ. అయితే, వాటిపై తీసుకున్న చర్య ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)**

అ. అవునండీ

ఆ. మహిళా గ్రూపులకు రూ. 4,22,57,162/- నిధుల మొత్తాన్ని కేటాయించడమయింది.

ఇ. లేదండి.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, నెల్లూరులో దాదాపు 1,202 పొదుపు లక్ష్మి గ్రూపులున్నాయి అందులో ఇరవై వేల మంది సభ్యులున్నారు. అలాగే, ఎన్ఎస్‌డిపి, ఎస్‌జెఎస్ఆర్‌పై క్రింద పొదుపు లక్ష్మి గ్రూపులకు ఎన్నో వర్క్స్ ఇచ్చారు. ఈ వర్క్స్‌కి 5, 10 వేల రూపాయలు వారి చేతిలో ఇలా పెట్టి అలా తీసేసుకుంటున్నారు. అవి దళారుల చేతిలోకి వెళ్తున్నాయి. అధికారులు , స్థానికంగా ఉన్నటువంటి పాలకులు ఇటువంటి వాటికి పాల్పడుతున్నారు. అదే విధంగా చేసినటువంటి పనులలో కూడా ఏమాత్రం నాణ్యత లేదు. మా నెల్లూరు తప్ప ఎక్కడా ఇటువంటి రోడ్స్ కనబడవు. బిటి రోడ్లలో తారు లేకుండా మీరు చూసి ఉండరు, సిసి రోడ్లలో సిమెంట్ లేకుండా చూసి ఉండరు, మెటల్ రోడ్లలో మెటల్ లేకుండా వేసినటువంటి దాఖలాలు ఎక్కడా కనపడవు. దాదాపు 4 కోట్ల 25 లక్షల రూపాయలు ఈ పనులకు కేటాయిస్తే దీనిలో రెండు కోట్లు స్వాహా చేసారు. దాదాపు 22 లక్షల రూపాయల ఎన్ఎస్‌డిపి పైపులు దొంగతనం చేసారు. దీని మీద ఎంక్వయిరీ కూడా చేసారు, ఎంక్వయిరీ చేసిన తరువాత వాటికి కళ్లు మూసి, అలా బయటకి పంపించారు, ఏమి చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. అదే విధంగా 9300 గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు, వాటికి అయిదు వందలు, వెయ్యి రూపాయలు అధనంగా వసూలు చేసారు. సబ్సిడీ లోన్స్ అయితే బోగస్‌గా ఉన్నటువంటి గ్రూపులకు కేవలం రెండు మూడు వార్డ్లకు మాత్రమే ఇవ్వడం జరిగింది. సబ్సిడీని కమీషనర్, ఛైర్‌పర్సన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ముగ్గురు పంచుకోవడం జరిగింది. ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ మాత్రమే బోగస్ గ్రూప్స్‌కు ఇవ్వడం జరిగింది. కేవలం రెండు వార్డులలో ఈ లోన్స్ ఇచ్చారు. దాదాపు కోటి రూపాయలు హరించడం జరిగింది. విజిలెన్స్ వాళ్లు ఆల్‌రెడీ రెయిడ్ చేయడం జరిగింది, మంత్రి గారు ఎంక్వయిరీ లేదని అన్నారు. వారం నుండి వెళ్లి ఉన్నారు, అక్కడ రూమ్స్ అన్ని తాళాలు వేసి ఉన్నాయి, ఎటువంటి పుస్తకాలు వాళ్లకు ఇవ్వలేదు. డబ్బు అంతా ఎక్కడకి వెళ్లిందనేది పెద్ద సమస్యగా మారింది. నెల్లూరు అంతా బంగారు మయం అయింది. కేవలం పచ్చ చొక్కాలు మాత్రమే మనం చూసాం, ఇప్పుడు నెల్లూరులో పచ్చ చేతులు, పచ్చ మెడలు అన్ని పచ్చగా ఉన్నాయి. ఇదంతా పబ్లిక్ మనీ. ఇది వేస్ట్ అవడం అంటే చాలా దురదృష్టకరం. దీనికి పాల్పడిన వారిపై క్రిమినల్ ఛార్జెస్ పెట్టే అవకాశం ఉందా, లేదా. ఇప్పుడు విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతుంది, దానిని నిబద్ధతో చేసి, రిపోర్ట్ తెప్పించి నాన్ అఫీషియల్స్ మీద, పాలకుల మీద చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. Let ut start from this Government. ఈ గవర్నమెంట్ నుండైనా మొదలు పెట్టాలి. వారికి ఏ విధమైన భయం లేకుండా పోతుంది, ఎవరు పడితే వారు తినేస్తున్నారు. పొలిటీషియన్స్ మీద క్రిమినల్ ఛార్జెస్ పెట్టడానికి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నిస్వార్థ ప్రభుత్వంలో విజిలెన్స్ రిపోర్ట్ తెప్పించి వారి మీద చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.10

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, నెల్లూరు మున్సిపాల్టీలో ఇప్పటివరకు 213 పనులను కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీల ద్వారా చేయించడం జరిగింది. ప్రతి పని కూడా ఆ సొసైటీలు ప్రతిపాదించిన మేరకే వాటిని ఫైనలైజ్ చేయడం జరిగింది. మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం పొందిన తరువాతనే ఆయా సొసైటీలకు అప్పగించి, ఎన్‌ఎస్‌డిపి, ఎస్‌జెఎస్‌ఆర్‌పై గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా చేయించడం జరిగింది. ఆ పనులు పూర్తయిన వెంటనే ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ద్వారా ఎం--బుక్‌లో రికార్డు చేయించి చెక్ మెజర్‌మెంట్స్ చేయించి, ఆ తరువాతనే వారికి చెక్కుల రూపంలో ఈ సొసైటీలకు ఇవ్వడం అనేది జరిగింది. అంచేత అధ్యక్షా, ఈ వివరాలు కావాలన్నా కూడా గౌరవ సభ్యులకు ఇస్తాను . అయితే ఏదైనా స్పెసిఫిక్‌గా జరిగిన పనుల్లో ఫలానా పని లేక ఫలానా కారణంతో ఈ విధంగా మిస్‌అప్రాప్రియేషన్ జరిగిందని కాని లేక తప్పులు చోటు చేసుకున్నాయని కాని చెప్పి గౌ.సభ్యులు నాకు ఇచ్చినట్లయితే వెంటనే నేను దాని మీద ఒక వారం రోజుల లోపల ఎంక్వయిరీ చేయించి, దానిని పది రోజుల్లో వారికి సమాచారం ఇస్తాను. అదీ కాకుండా ఈ రోజున విజిలెన్స్ ఎంక్వయిరీ చేస్తున్నారని చెప్పారు. ఆ ఎంక్వయిరీ జరిగిన తరువాత ఇచ్చే రిపోర్టును మరొక విధంగా ఆలోచించడం జరగదు. వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం చాల తీవ్రమైన చర్యలు తీసుకొంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చాలా వివరంగా చెప్పారు. వారిని కోరుకునేది ఒకటే. అన్నీ నిబద్ధతతో జరిగినవని చెప్పి అధికారులు ఇచ్చిన రిపోర్టును మనకు ఇచ్చారు, కాని వాస్తవానికి ఆ విధంగా జరగడం లేదు. 10 వేలు, 5 వేల రూ.లకు మీరు ఇచ్చినటువంటి పనులను మహిళల దగ్గర నుండి బలవంతంగా తీసుకుంటున్నారు పాలకులు. ఆ విషయాన్ని మీరు ఎంక్వయిరీ చేయించండి. అదే విధంగా ఈ రోజున అక్కడ విజిలెన్స్ వాళ్లకు కనీసం పుస్తకాలు కూడా ఇవ్వడం లేదు. ప్రాజెక్టు ఆఫీసర్ ఆఫీసుకు తాళాలు వేశారు. ఆ తాళాల్ని తీయించే దానికి మీరు ప్రయత్నం చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : మిస్‌అప్రాప్రియేషన్ జరిగిందని గౌ.సభ్యులు చెపుతున్నారు. నేను ఇందాకే మనవి చేసినట్లుగా స్పెసిఫిక్‌గా చెప్పితే, వెంటనే నేను దాని మీద ఎంక్వయిరీ చేయిస్తాను. విజిలెన్స్ వారికి పుస్తకాలు ఇవ్వడం లేదని చెప్పారు. విజిలెన్స్ వారు మమ్మల్ని కోరుకున్నట్లయితే వారికి తగినటువంటి సహాయసహకారాలు అందించి, వారి యొక్క ఎంక్వయిరీ మంచిగా జరిగేందుకు మేము తోడ్పడుతాము.

## ఒంగోలులో అంగన్‌వాడీ వర్కర్ల మెరిట్ లిస్ట్ గల్లంతు

ప్రశ్న నెం. 55(1)

శ్రీమతి ఎల్.లలిత కుమారి(పలమనేరు) – గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)ప్లేస్‌మెంట్ ఏజెన్సీ 19-9-2003 తేదీన ఒంగోలులోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి ఇచ్చిన అంగన్‌వాడి వర్కర్ల ఒరిజినల్ మెరిట్ జాబితా కనపడటం లేదనే విషయం వాస్తవమేనా?

ఆ)అయితే సంబంధిత అధికారులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ)19-9-2003 తేదీన ఫలితాలు ప్రకటించినట్టి ఒంగోలు జోనులో సూపర్‌వైజర్ల పోస్టుల కోసం చేసిన ఎంపికలో రోస్టరు పాయింట్లను పాటించలేదనే విషయం కూడా వాస్తవమేనా?

ఈ ) అయితే, దీనికి బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

ముఖ్యమంత్రి తరపున సాంస్కృతిక మరియు చక్కెర శాఖల మంత్రి (డా.జె. గీతారెడ్డి ):

అ)లేదండీ . ప్లేస్‌మెంట్ ఏజెన్సీలు అంగన్‌వాడి వర్కర్ల ఒరిజినల్ మెరిట్ జాబితాను 19-9-2003 తేదీన ఇవ్వలేదు. ప్లేస్‌మెంట్ ఏజెన్సీ సూపర్‌వైజర్ల పోస్టు కోసం అంగన్‌వాడి వర్కర్ల మార్కుల జాబితాను మాత్రమే 14-9-2003 తేదీన ఇచ్చింది. వాస్తవానికి, ఒంగోలులోని రీజనల్ డిప్యూటీ డైరక్టర్ మెరిట్ జాబితాను తయారుచేశారు. దీనిని 19-9-2003 తేదీన ప్రచురించడమయింది.
ఆ) ప్లేస్‌మెంట్ ఏజెన్సీలు తయారుచేసి, ఒంగోలులోని రీజనల్ డిప్యూటీ డైరక్టరుకు ఇచ్చిన ఫలితాల పట్టికలలో అనేక అవకతవకలు వున్నట్లు గమనించినందున, ప్రభుత్వం ప్లేస్‌మెంట్ ఏజన్సీలు చేసిన ఎంపిక ఫలితాన్ని రద్దు చేసి, ఒంగోలులోని రీజనల్ డిప్యూటీ డైరక్టర్ కార్యాలయ సూపరింటెండెంటుపై క్రమశిక్షణా చర్యను ప్రారంభించి, ఆయనను నెల్లూరు జిల్లాకు బదిలీ చేసింది. రీజనల్ డిప్యూటీ డైరక్టరును కూడా ఒంగోలు నుండి బదిలీ చేయడమయింది.
ఇ) ఎంపిక ప్రక్రియనంతటిని రద్దు చేసినందున, రోస్టరు పాయింట్ల పాటింపుకు సంబంధించిన ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఈ ) పైన పేర్కొన్నట్లుగా, ఒంగోలులోని రీజనల్ డిప్యూటీ డైరక్టర్ కార్యాలయ సూపరింటెండెంటుపై క్రమశిక్షణా చర్యను ప్రారంభించడమయింది.

శ్రీ కె.పి. కొండారెడ్డి (మార్కాపూర్): స్పీకర్ సార్, గత ప్రభుత్వ హయాంలో ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. మహిళా కమీషన్ మెంబర్ అయితేనేమి, అధికారులు అయితేనేమి అధిక మొత్తంలో ప్రతి ఉద్యోగానికి 50 వేల రూ.ల వరకు తీసుకున్నందువల్లనే అప్పటి కలెక్టరుగారు ఉద్యోగాల భర్తీని ఆపమని ప్రభుత్వానికి చెప్పారు. కలెక్టరు వ్రాసిన రిపోర్టు మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు? అవినీతికి పాల్పడిన అధికారుల మీద ఏమి చర్య తీసుకున్నారు? ఆ ఉద్యోగాలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? అసలు భర్తీ చేస్తారా లేదా మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల మీద విచారణ చేసి, బాధ్యులైన అధికారుల మీద కఠిన చర్యలు తీసుకొంటారా లేదా కూడా మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్ల నియామకంలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా మూడు సంవత్సరాల కిందట అంగన్ వాడీ వర్కర్ల నియామకంలో లోకల్ ఎం .ఎల్.ఏ. సబ్ కలెక్టరు, జిల్లా అధికారి, వైద్య ఆరోగ్య శాఖాధికారి ఈ విధంగా ముగ్గురు, నల్గురు అధికారులతో కూడిన కమిటీ ఏర్పడి సూక్ష్మంగా పరిశీలించి, సెలక్టు చేసే వారు. అయితే సంవత్సర కాలం నుండి మదర్స్ కమిటీల పేరుతో నియామకాలు చేయడం వల్ల అనేక మతలబులు జరిగాయి. మనీ మేకింగ్ పద్ధతులకు పాల్పడటం వల్ల అవకతవకలు జరుగుతున్నాయి. కాబట్టి పాత పద్ధతిలోనే సెలక్షన్స్ చేస్తారా లేదా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కొండారెడ్డిగారు చెప్పినట్లుగా, action has been initiated. సంబంధిత అధికారిని ట్రాన్స్‌ఫర్ చేస్తూ, ఒక ఎంక్వయిరీ ఆఫీసర్‌ను కలెక్టరు వేయడం జరిగింది. That Enquiry Officer has completed the preliminary enquiry. ఆ ప్రిలిమినరీ ఎంక్వయిరీ డేట్ 20-2-2004. అతను సబ్మిట్ చేసిన రిపోర్టు ప్రకారం, there is a prima facie case. అవకతవకలు జరగాయన్నారు. And as per the CCA Rules, now regular enquiry is being sought and as for the question of Rajaiahgaru, the information that I have, in the Selection Committee, the Chairman is the Collector, Director, Medical and Health Department and the Regional Director, ఈ ముగ్గురితో కమిటీ ఫార్మ్ అయింది. అట్లాగే సెలక్షన్ ఏజెన్సీలు ఏవయితే ఉన్నాయో, అవి రిజల్ట్సును అనౌన్స్ చేయలేదు. ఆ ప్లేస్‌మెంట్ ఏజెన్సీలను రద్దు చేయడం జరిగింది.

శ్రీ సున్నం రాజయ్య : ఇటీవల కాలంలో మదర్స్ కమిటీల పేరుతో నియామకాలు చేయడం వల్ల ఈ మతలబులు జరిగాయి. గతంలో స్థానిక ఎం.ఎల్.ఏ., జిల్లా అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్, వైద్య శాఖాధికారి ఉండటం వల్ల నియామకాలు సుస్పష్టంగా జరిగాయి. అయితే సంవత్సరం కాలం నుండి ఇబ్బడిముబ్బడిగా చేతులు మారుతున్నాయి. మదర్స్ కమిటీ పేరుతో స్థానిక ప్రాజెక్టు అధికారులు, సి.డి.పి.ఓ.లు చీటికి మాటికీ డబ్బుతో మాయమవుతున్నారు. ఒక్కొక్క జిల్లాలో ఆ విధంగా 10, 15 ఉదాహరణలు చెప్పగలను. కాబట్టి గతంలో ఉన్న మాదిరిగా లోకల్ ఎం.ఎల్.ఏ. తదితర అధికారులతో కమిటీ వేసి నియామకాలు జరుపుతారా లేదా?

డా.జె. గీతారెడ్డి : తప్పకుండా we will examine. అయితే కమిటీ గురించి రాజయ్యగారు అడిగారు. లోకల్ ఎం.ఎల్.ఏ.ను ఇన్‌వాల్వ్ చేస్తారా లేదా అని అడిగారు. This is definitely going to be examined and we will take appropriate action.

## ఎస్.టి., ఎస్.సి., బి.సి. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రశ్న నెం. 56(175)

సర్వశ్రీ శ్రీనివాసులరెడ్డి పోలంరెడ్డి, వివేకానందరెడ్డి ఆనం, రామనారాయణ రెడ్డి, ఆనం, ప్రభాకర్‌రెడ్డి ఆదాల, వెంకటరమణ ఎం . – గౌ. పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) మన రాష్ట్ర పాఠశాలల్లో ఎస్.టి., ఎస్.సి., మరియు బి.సి. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలను సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) శాఖలోని కొంత మంది అధికారులు పంపిణీ చేయని పుస్తకాలను బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా?

ఇ) విద్యా సంవత్సరంలో పాఠ్యపుస్తకాలు లభించనందున ఓ.సి. విద్యార్థులు డూప్లికేటు పుస్తకాలను కొనుకుంటున్న విషయం వాస్తవమేనా?

ఈ ) డూప్లికేటు పుస్తకాల ముద్రణకు బాధ్యులైన వ్యక్తులను ప్రభుత్వం గుర్తించిందా?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి ):**

అ) అవునండీ.

ఆ) విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. మొత్తం రెండు సంఘటనలు జరిగాయి. ఒకటి రామంతపూర్‌లోనూ, రెండవది నెల్లూరు జిల్లా పెళ్లకూరు గ్రామంలోని యు.పి. స్కూల్‌లో జరిగింది. అలాగే 20-5-2004వ తేదీన రామాంతాపూర్‌లోని సెంట్రల్ గోదాము నుండి కొన్ని పుస్తకాలను ప్రయివేట్ విక్రేతలకు సరఫరా చేయడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రాగానే ప్రాథమిక విచారణ జరిపి, అందుకు బాధ్యులైన అసిస్టెంట్ స్టోర్ కీపర్ శ్రీ వెంకటేశ్వర్‌గారిని సస్పెండ్ చేయడం జరిగింది. దీనిపై రెగ్యులర్ విచారణ కొనసాగుతున్నది. అలాగే పోలీసు దర్యాప్తును కొనసాగిస్తున్నాము. అట్లాగే 17-6-2004న నెల్లూరు జిల్లా పెళ్లకూరు యు.పి. స్కూల్ నుండి గత సంవత్సరంలో మిగిలిపోయిన పుస్తకాలను మండల కేంద్రానికి తరలించి, విక్రయించినట్లు సమాచారం అందింది. దీనిపైన జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా విచారణ జరిపించడం జరిగింది. బాధ్యులుగా భావించిన ఎం.ఇ.ఓ. శ్రీ సిహెచ్. సుబ్రహ్మణ్యం, రిసోర్స్ పర్సన్స్ అయిన రాజేంద్ర ప్రసాద్,శేఖర్ బాబులను సస్పెండ్ చేయడం జరిగింది.

ఇ) లేదండీ

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.9.20

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ప్రతి సంవత్సరం మొదటి యూనిట్ టెస్ట్ అయ్యే నాటికి 30 శాతం అచ్చు పుస్తకాలు మాత్రమే వస్తున్నాయి. రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ విద్యా సంవత్సరంలో 70 శాతం వరకు అచ్చు పుస్తకాలను 15, 20 రోజుల్లో యివ్వడం జరిగింది. ల్యాంగ్వేజ్ బుక్స్ యింకా యివ్వవలసి వున్నది. గ్రూప్ బుక్స్ కూడా కొంత యివ్వవలసి వున్నది. నాలుగవ తరగతి తెలుగు యింకా రిలీజ్ కాలేదు. 6వ తరగతి, 7వ తరగతి, 9వ తరగతి సంస్కృత పుస్తకాలు యింకా రిలీజ్ కాలేదు. పాఠ్యపుస్తకాలు డిలే కావడం వల్ల విద్యార్థులు చాలా యిబ్బందులుపడుతున్నారు. కొన్ని టైటిల్స్ ఈరోజుకు కూడా రాలేదు. ముఖ్యంగా ఈ నెలాఖరులో మొదటి యూనిట్ టెస్ట్ వుంది. వచ్చే నెల క్వార్టర్లీ పరీక్షలు వస్తున్నాయి. వీటన్నింటికి గల కారణాలు తెలిపే విజిలెన్స్ రిపోర్ట్ ఒకటి వుంది. ఆ రిపోర్టును ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకుంటుందా, లేదా? ఈ విషయం తెలుపవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. వీటన్నింటి వల్ల ఎకడమిక్ క్యాలెండర్ అస్తవ్యస్థం అయ్యే ప్రమాదం వుంది. గతంలో జరిగిందేదో జరిగిపోయింది. వారు చేయలేకపోయారు, పోయారు. 30 శాతం, 70 శాతం మధ్య చాలా తేడా వుంది. గత సంవత్సరం వరకు 30 శాతం కాగా యిప్పుడు 70 శాతం పాఠ్య పుస్తకాలను సరఫరా చేస్తున్నారు. దీన్ని యింకా పరిపుష్టం చేయవలసిన అవసరం వుంది. ఎకడమిక్ క్యాలెండర్ నిర్వహించడం జరిగిందా, లేదా? ఎప్పటిలోగా అన్ని పుస్తకాలను యివ్వడం జరుగుతుందని అడుగుతున్నాను. కొందరిని అదుపులోకి తీసుకున్నామని, సస్పెండ్ చేశామని మంత్రిగారు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠంశాలలకు, పురపాలక సంస్థల పాఠశాలలకు, జిల్లా పరిషత్ పాఠశాలలకు మాత్రమే 30 శాతం, అంతకంటే తక్కువగా పాఠ్య పుస్తకాలు వుంటున్నాయి? ప్రైవేట్ స్కూల్స్‌కు ఏ రకంగా ఆల్‌రెడీ డిస్ట్రిబ్యూషన్ జరిగింది? వీటికి సంబంధించి విజిలెన్స్ రిపోర్ట్ వుంది. విజిలెన్స్ రిపోర్ట్‌ను పరిగణనలోనికి తీసుకొని అస్తవ్యస్థమైన విషయాలను సరిచేస్తారా?

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, రెండు రోజుల సెలవులకు మా జిల్లాకు వెళ్లి వచ్చాను. ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను యిస్తుందని విద్యార్థులు ఆశతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఎన్ని పాఠ్య పుస్తకాలు అవసరమని మీరు భావించారు? ఇంతవరకు ఎన్ని పాఠ్య పుస్తకాలను సప్లయ్ చేయడం జరిగింది? గత ప్రభుత్వ హయాంలో ఎంత శాతం వరకు పాఠ్య పుస్తకాలను సప్లయ్ చేయడం జరిగింది? పాఠశాలలను తెరచిన తరువాత పాఠ్య పుస్తకాల కొరత ఎక్కువగా వున్నట్లుగా మంత్రిగారు స్వయంగా ఒప్పుకున్నారు. 30 శాతం పుస్తకాలను మాత్రమే సప్లయ్ చేసినట్లు, యింకా సప్లయ్ చేయవలసిన అవసరం వున్నట్లు ఆమె స్వయంగా ఒప్పుకున్నారు. పాఠశాలలు తెరిచి నెలరోజులు కావస్తున్నా, అనుకున్న రీతిలో పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు ప్రభుత్వ లెక్కల ప్రకారమే అనుకున్నట్లుగా చేరలేదు. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ఎప్పటిలోగా ఎంత పర్సెంట్ పుస్తకాలు యివ్వదలచుకున్నారు?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, యస్‌సి, యస్‌టి, బిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడంలో యింకా షార్టేజ్ వున్న మాట వాస్తవం . యస్‌సి, యస్‌టి, బిసి విద్యార్థులకు యివ్వగా అదనంగా మిగిలిన పుస్తకాలను ఒసి విద్యార్థులకు యివ్వవచ్చు కదా. పాఠ్యపుస్తకాల మీద ఫ్రీ బుక్స్ విషయంలో 'యఫ్' అని , మిగతా పుస్తకాలకు సంబంధించి ' యస్ 'అని ప్రింట్‌లోనే వుంది. నేను యింతకుముందు కూడా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. ఒసి విద్యార్థులు, దె ఆర్ ఫోర్స్డ్ టు పర్ఛేజ్. మీరు యస్‌సి, యస్‌టి, బిసి లకు పంపిణీ చేయగా మిగిలిన పాఠ్య పుస్తకాలను ' ఫర్ సేల్' అని చిన్న స్టాంప్ వేసి అమ్మడం వల్ల విద్యార్థుల అవసరం తీరుతుంది. అనవసరంగా స్టాక్ పెరగకుండా వుంటుందని సూచన కూడా యిచ్చాను. దాన్ని పరిశీలించారా? దీనివల్ల దొంగచాటుగా అమ్ముకునే పరిస్థితి కూడా తప్పుతుంది. ఇందుకోసం ఏమి చర్యలు తీసుకుంటున్నారు? మంత్రిగారు మంచి మేడమ్. కమిషనర్ లేక, ప్రిన్సిపల్ సెక్రటరీగారికి మీటింగ్స్‌తోనే సరిపోవడం వల్ల ఆమె హ్యాండీక్యాప్డ్

అయినారు. మీకు వారసత్వంగా వచ్చిన పుస్తకాల పంపిణీలో జాప్యతను యింకా ఎంతకాలం కొనసాగిస్తారు? భవిష్యత్తులో షార్టేజ్ రాకుండా చర్యలు తీసుకుంటారా?

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్): ఈయొక్క పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఒక ప్రహసనంగా మారుతోంది. పుస్తకాల కొరత, ముద్రణ కొరత, వచ్చిన పుస్తకాలు సరియగు పద్ధతిలో పంపిణీ కాని పరిస్థితి వుంది. యస్‌సి, యస్‌టి, బిసి విద్యార్థులకు మన రాష్ట్రంలో ఎన్ని పాఠ్య పుస్తకాల అవసరం వుంటుంది? ఎన్ని ముద్రించారు? ఇంకా ఎంత కొరత వుంది? ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనందున, ఎప్పటిలోగా పాఠ్య పుస్తకాలను డిస్ట్రిబ్యూట్ చేస్తారు? దీనికోసం వున్న వ్యవస్థ ఏమిటి? సిస్టమ్‌ను చెకప్ చేయడానికి అధికారులు కాకుండా, ఇతర వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా? యస్‌సి, యస్‌టి, బిసి విద్యార్థులకు పుస్తకాలు అందే విధంగా అధికారిక వ్యవస్థ కాకుండా, చెకప్ కొరకు మరేదైనా వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తుందా?

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): అధ్యక్షా, ప్రభుత్వానికి చిన్న సూచన చేయదలచుకున్నాను. ఈనాడు పాఠ్యపుస్తకాల కాపీ రైట్ ప్రభుత్వానికి వుంది. ఆ హక్కును ప్రభుత్వం కొంతవరకు వదలుకునే పక్షంలో ప్రైవేట్ వారు ముందుకువచ్చి ప్రింట్ చేస్తే, డబ్బు చెల్లించి కొనుక్కునేవారికి సకాలంలో పుస్తకాలు దొరికే అవకాశం వుంటుంది. కాపీరైట్ ప్రభుత్వం దగ్గర వుంచుకోవడం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం అంటూ ఏమీ లేదు. దీనికి సంబంధించి నిర్దిష్టమైన ఆలోచన చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనివల్ల బ్లాక్ మార్కె ట్ అనేది ఆటోమేటిక్‌గా లేకుండా పోతుంది. ప్రతి సంవత్సరం జాప్యం జరిగిందని అంటున్నారు. ఏసంవత్సరం, ఏ తేదీ నాటికి ఎంత మొత్తంలో టెక్ట్స్ బుక్స్ పంపిణీ చేశారో చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ9.30

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- అధ్యక్షా, ఇప్పటి వరకు సభ్యులు మాట్లాడిన వారు అందరూ కూడా ఈ ఏడాది పుస్తకాల సరఫరా గురించి, ఇంతవరకు ప్రింట్ చేసిన వాటి గురించి అడిగారు. ఆలస్యం జరగకుండా ఉండడానికి ఇంకా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని అడిగారు. వాస్తవంగా తీసుకుంటే పుస్తకాల ప్రింటింగ్ అన్నది రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, స్థానిక సంస్థలకు చెందిన పాఠశాలలకు చెందిన1 నుంచి 5 వ తరగతి చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా అంద చేయాలన్న ఆలోచన. అలాగే పాఠశాలల్లో 6 నుంచి 10 వ తరగతి చదివే ఎస్.సి, ఎస్.టి, బిసి, వికలాంగులయిన విద్యార్థులకు మాత్రం పుస్తకాలు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుంది. గుర్తింపు పొందిన ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుంచి 10 వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను ఎస్.సి., ఎస్.టి, బి.సి., వికలాంగులైన వారికి ఉచితంగా అందచేయడం జరుగుతుంది. బాలికల ఓ.సి గర్ల్స్‌కు 8వ తరగతి వరకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుంది. ఇక పోతే ఈ ఏడాది పుస్తకాల సరఫరా గురించి అడగడం జరిగింది. ఈ ఏడాది ప్రభుత్వ పాఠ్య పుస్తకాల సరఫరా కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవం. గత ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా వ్యవహరించకపోవడం వల్ల, అస్సాంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా పేపర్ అందకపోవడం వల్ల కూడా పుస్తకాల సరఫరా జాప్యానికి కారణం. నేను మొట్టమొదటి రోజు ఈప్రింటింగ్ ప్రెస్‌ను పరిశీలించడం జరిగింది. తరువాత ప్రతి రోజు సమీక్ష చేస్తున్నాను. 3 వ తేదీ వరకు జరిగిన సమీక్షల ద్వారా ఎన్ని పుస్తకాలు జిల్లాల్లో స్కూల్స్‌కు సరఫరా చేశాము అన్నది నా దగ్గర క్లియర్‌గా ఉంది. ఈ ఏడాది 8,78,75,729 పుస్తకాలు అవసరం కాగా గత ఏడాది పంపిణీ కాకుండా మిగిలిన 1 కోటి 7 వేల పుస్తకాలను మినహాయించి ఈ ఏడాది 7,71,27,000 పుస్తకాలు ముద్రించడం జరిగింది. గత ఏడాది మిగిలిపోయిన పుస్తకాలు ఈ ఏడాది పంపిణీ చేయడం జరిగింది. ఇది 3 వ తారీఖు వరకు వచ్చిన సమీక్షలో ఇంతవరకు 6,29,260 పుస్తకాలు జిల్లాలకు పంపించడం జరిగింది. కాగా మరో 70 లక్షల పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. కొన్ని సాంకేతిక కారాణాల వల్ల రంగుల పుస్తకాలు జాప్యం జరిగిన మాట

వాస్తవం. ఏది ఏమైనా జులై 15 వ తేదీ నాటికి విద్యార్థులందరికీ అవసరమైన పాఠ్య పుస్తకాలు సరఫరా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు. అలాగే సంవత్సరాల వారీగా ఎంతమంది ఎస్.సి, ఎస్.టి., బి.సి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సరఫరా చేశారన్న ప్రశ్న రావడం జరిగింది. 2003-2004 సంవత్సరంలో ఎస్.సి విద్యార్థులకు 21.47 లక్షల మందికి 167.32 లక్షల పుస్తకాలు సరఫరా చేయడం జరిగింది. ఎస్.టి విద్యార్థులకు 11.64 లక్షల మందికి 81.60 లక్షల పుస్తకాలు సరఫరా చేయడం జరిగింది. బి.సి విద్యార్థులకు 46.49 లక్షల మందికి 322.64 లక్షల పుస్తకాలు సరఫరా చేయడం జరిగింది. 2004-2005 లో ఎస్.సి విద్యార్థులకు 22.60 లక్షల మందికి 192.32 లక్షల పుస్తకాలను బిసి విద్యార్థులకు 48.94 లక్షల మందికి 366.68 లక్షల పుస్తకాలను ఇవ్వవలసి ఉంటుంది అని అంచనా వేశాము. పాఠ్యపుస్తకాల పంపిణీ జరుగుతోంది. అలాగే పుస్తకాల అమ్మకానికి సంబంధించి సేల్ అని ముద్రణ ఉంటుంది. ఫ్రీ పుస్తకాలకు ఫ్రీ అని ముద్రించడం జరుగుతున్నది. ఇది నోముల నర్సింహయ్య గారు అడిగిన ప్రశ్నకు సమాధానం.

అలాగే 2004-2005 సంవత్సరానికి అవసరం అయ్యే పుస్తకాలు 878.75 లక్షలు. జిల్లాలకు సరఫరా అయినవి 641.26 లక్షలు. ముద్రణ 715.37 లక్షలు ఇప్పటివరకు పూర్తి అయ్యాయి. ఇప్పటికి 80 శాతం పుస్తకాలు జిల్లాలకు ఇచ్చాము. ఇంకా కొన్ని పుస్తకాలు ఇవ్వవలసి ఉంది. ఈ నెల 15 తేదీ లోపల పూర్తిగా చేస్తాము అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- మంత్రి గారు చాలా వివరంగా సమాధానం ఇచ్చారు. ఒక చిన్న విషయం సర్. తెలుగు మీడియమ్‌కు సంబంధించిన పుస్తకాల గురించి చాలా చక్కగా వివరంగా చెప్పారు. ఉర్దూ మీడియం పుస్తకాల గురించిన వివరాలు చెప్పలేదు. చాలా మంది స్కూల్స్‌కు వెళ్లి పుస్తకాలు లేక ఖాళీగా కూర్చుంటున్నారు. ఉర్దూ మీడియమ్ పుస్తకాలు ఎప్పటిలోగా అందజేస్తారు?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- గత ప్రభుత్వం తీసుకున్నటువంటి --

డా. ఎన్. జనార్థన రెడ్డి(నాగర్‌కర్నూల్):- అన్నీ గత ప్రభుత్వమే అని చెబుతున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక ఏమి చేసిందో చెప్పండి.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఈ పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తి కావలసి ఉంది. మేము వచ్చిన 15 రోజుల లోపల స్కూల్స్ రీ ఓపెన్ చేయడం జరిగింది. ఇది ఒక క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయవలసిన కార్యక్రమం. అందువల్ల ఈ లోపాలను వెంటనే సవరించి వచ్చే సంవత్సరానికి ఈ పాఠ్య పుస్తకాలను సరఫరా చేయడంలో జాప్యం జరగకుండా మేము చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Very comprehensive reply.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- గత ప్రభుత్వంలో అని చెప్పక ఏమి చెప్పమంటారు? ఆ పాపాలన్నీ మా మీద పెట్టుకున్నాము. వాటికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

కొంతవరకు ఉర్దూ మీడియమ్ పుస్తకాలు పంపడం జరిగింది.

శ్రీ పి. కేశవ్:– మంత్రి గారిని నేను స్పెసిఫిక్‌గా క్వశ్చన్ అడిగాను. సజెషన్ ఇచ్చాను. కాపీ రైట్ యాక్ట్ ఉంది. దాని నుంచి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఆదాయం లేదు. ఆ కాపీ రైట్ రాయల్టీని ఇతరులకు, ప్రైవేట్ సంస్థలకు ఇస్తే డబ్బు కట్టి కొనుక్కునేవాళ్లు లేకపోతే ఎవరైనా ప్రింట్ చేసి ఉదార మనస్కులు ఉంటే తక్కువ ధరకు అమ్మేవారు ఉంటారు. ఆ కాపీ రైట్ వదులుకుంటారా? ఇది నేను స్పెసిఫిక్‌గా అడిగాను. రెండవది – గత సంవత్సరంలో పంపిణీ ఎంతవరకు చేశారు? ఇప్పుడు ఎంతవరకు చేశారు? గత ప్రభుత్వం గురించి మాట్లాడడం వారి జన్మహక్కు. దానిని గురించి మేము మాట్లాడడం లేదు. అయితే క్యాబినెట్‌లో చేరాలా, వద్దా అని జరిగిన జాప్యంలో కూడా ఈ పాఠ్య పుస్తకాల పంపిణీలో జాప్యం జరిగింది అన్నది నా ఆలోచన.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:– ప్రైవేటు ముద్రణాలయాలకు కాపీ రైట్ ఇచ్చే విషయం పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్:– ఆల్‌రెడీ 9.35 అయింది.

## వ్యవసాయ పంపుసెట్లకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు

ప్రశ్న నెం.57 (204)

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు), శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు (నరసాపూర్) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో అక్రమ విద్యుత్ కనక్షన్లతో ఉన్న వ్యవసాయ పంపుసెట్ల సంఖ్య ఎంత?

ఆ) ఆ వ్యవసాయ పంపుసెట్ల అక్రమ విద్యుత్తు కనక్షన్లను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? ఎప్పటిలోగా వాటిని క్రమబద్ధీకరిస్తారు?

ఇ) వ్యవసాయ పంపుసెట్లకు కొత్త విద్యుత్తు కనక్షన్లు ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**ముఖ్యమంత్రి గారి తరఫున ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య)ః**

అ) రాష్ట్రంలో 31.5.2004 తేదీ నాటికి అనధికార విద్యుత్ కనక్షన్లు ఉన్న వ్యవసాయ పంపుసెట్లు 1,39,544 ఉన్నాయి.
ఆ మరియు ఇ) పెండింగులో ఉన్న అనధికార వ్యవసాయ వినియోగదారులు దరఖాస్తుల నుండి, కొత్త దరఖాస్తుదారులు, తత్కాల్ పథకం క్రింద రిజిస్టరయిన వారి నుండి ఈ సంవత్సరం 50,000 వ్యవసాయ సర్వీసులను విడుదల చేయాలని ప్రతిపాదించడమయింది.

మిస్టర్ స్పీకర్:– ఓన్లీ సింగిల్ సప్లమెంటరీ.

శ్రీ ఇ. దయాకర రావు:– చాలా ఇంపార్టెంట్ ఉంది. ఈ ఒక్క ప్రశ్నకు సప్లమెంటరీస్ ఎలౌ చయండి.

మిస్టర్ స్పీకర్:– ఎవ్రీ క్వశ్చన్ ఈజ్ ఇంపార్టెంట్. I called Mr. Subbaraidu.

శ్రీ ఇ. దయాకర రావు:– ఇంపార్టెంట్ క్వశ్చన్ సర్. పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్:– మీరు పోస్ట్‌పోన్‌మెంట్ కావాలంటే పోస్ట్‌పోన్ చేస్తాను. దీనిని మళ్లీ మీరు ప్రాక్టీస్‌గాతీసుకుంటారు. ఒ.కె. పోస్ట్‌పోన్డ్.

## చదువుల పండుగ కార్యక్రమం

ప్రశ్న నెం. 58(172)

సర్వశ్రీ ఎ. ప్రభాకర రెడ్డి, ఎ.రామనారాయణ రెడ్డి, ఎ. వివేకానంద రెడ్డి, పి. శ్రీనివాసులు రెడ్డి, ఎం.వెంకటరమణ – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో చదువుల పండుగ కు ఖర్చు చేసిన మొత్తం ఎంత?

ఆ) చదువుల పండుగ సందర్భంగా పాఠశాలల్లో కొత్తగా చేరిన వారి సంఖ్య ఎంత?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి):**

అ మరియు ఆ) చదువుల పండుగను ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించి, బడిలో చేరే పిల్లల సంఖ్యను పెంచేందుకు ముమ్మర సామాజిక సమీకరణ కార్యక్రమంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమాలు, సర్వ శిక్షా అభ్యాస్ వంటి కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించడమైంది. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక నిధులను విడుదల చేయలేదు. 2003 చదువుల పండుగ సందర్భంగా 1,94,564 మంది పిల్లలు పాఠశాలల్లో కొత్తగా చేరారు.

శ్రీ ఎ. ప్రభాకర రెడ్డి:– చదువుల పండుగ అని చెప్పి చాలా పెద్ద ఆర్భాటాలు చేశారు. ఆ ఆర్భాటాలకు ఖర్చు లేదు అని మంత్రి గారు చెబుతున్నారు.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి మీరు కూడా తిరిగారు అన్న మాటలు)
తిరిగాము కాబట్టే మాకు తెలుసు.

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న అడగండి.
ఉ.9.40

శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి : అధ్యక్షా, నేను తిరిగిన మాట వాస్తవం. తిరిగితేనే నాకు కొన్ని విషయాలు తెలిశాయి. అందుకే ప్రశ్న వేయడం జరిగింది. మనకు స్కూల్సులో పని దినాలు 220 ఉన్నాయి. వాటిలో ప్రతి దానికి ఈ టీచర్సును ఉపయోగిస్తున్నారు. నిజానికి ఈ 220 రోజులలో 100 కి మాత్రమే ఇవి కుదించబడ్డాయి. చదువుల పండగ అంటూ ఒక్క టీచరు కూడా స్కూలులో ఉండే పరిస్థితి లేదు. వీధుల మీద పడి పిల్లలు ఎక్కడ దొరుకుతారా అని చూస్తున్నారు. వచ్చిన పిల్లలైనా పోనీ స్కూల్సులో ఉంటున్నారా అంటే అదీ లేదు. డి.ఎస్.సి. రిక్రూట్‌మెంటు కోసం 30 రోజులు పోతోంది. ఏ టీచరు కైనా ట్రాన్స్‌ఫర్ అయితే 15 రోజులు ఉండరు. సెన్సస్, వోటర్సు, మైక్రోప్లాన్ వంటివి ఏం జరిగినా దానికి టీచర్సుకి 10 రోజులు పోతోంది. అలాగే సంవత్సరంలో వచ్చే రెండవ శనివారాలు, ఇండిపెడెన్స్‌డే, రిపబ్లిక్‌డే వంటి సెలవులు వస్తున్నాయి. ఇంకా సైన్సు ఫేర్ల కొరకు 8 రోజులు, గతంలో 'పోదాం బడికి' 'మళ్లీ బడికి' వంటి వాటికి 15 రోజులు ఈ విధంగా ఎన్నో రోజులు వేస్టు అయి, టీచర్సు పాఠాలు చెప్పే పరిస్థితిలో లేరు. కాబట్టి ఇతర కార్యక్రమాలకు నిరుద్యోగులైన వారు, ఖాళీగా ఉన్న వారు గ్రామాలలో

సెక్రటరీల వంటి వారు ఉన్నారు. వారి సేవలు వినియోగించుకుందాము. టీచర్సును చదువు చెప్పడానికి మాత్రమే వినియోగించుకుంటే బాగుంటుంది.

అలాగే డ్రాప్ అవుట్ పిల్లలను మళ్లీ చేరుస్తున్నాము. వారెందుకు డ్రాప్అవుట్ అవుతున్నారో చూడాలి. వారు గ్రామాలలో కనీసం రోజుకి రూ.20 నుంచి 30 వరకూ సంపాదిస్తున్నారు. నానిని సప్లిమెంటు చేస్తే ఈ స్కూల్సులో పిల్లలుంటారు. అప్పు డే కంటిన్యూగా ఉండే అవకాశం ఉంది. వారిని బలవంతంగా తీసుకువస్తే 10 రోజులుంటారు, మళ్లీ వెళ్లిపోతారు. దీనిని గమనించి తగు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

తర్వాత, స్కూల్సులో కంపల్సరీగా బాత్రూమ్సు, నీటి వసతి ఏర్పాటు చేయాలి. నేను నిన్న ఒక స్కూలు కు వెళ్లాను. అక్కడ కనీసం వందమంది ఆడపిల్లలు ఉన్నారు. అక్కడ అదనపు గదులు కట్టారు గానీ అవి చాలడం లేదు. ఇంకా కట్టాల్సిన అవసరం ఉంది. ఒకే రూములో మూడు క్లాసులు జరిపే స్కూల్సు ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని అదనపు గదులు కేటాయించి, కొత్త భవనాలు కట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ చదువుల పండగ అనేది 2003 నవంబరు 24వ తేదీ నుంచి 29 వరకూ నిర్వహించడం జరిగింది. దీనిలో 'డిపెక్ట్', 'సర్వ శిక్ష అభయాన్' అమలు చేసే కార్యక్రమాలలో భాగంగానే ఈ 'చదువుల పండగ' ను నిర్వహించడం జరిగింది. డిపెక్ట్, సర్వశిక్ష అభయాన్ కార్యక్రమాలకు కేటాయించిన నిధులలోనే చదువుల పండగను కూడా నిర్వహించడం జరిగింది. దీనికి ప్రత్యేకించి నిధులను కేటాయించడం జరగలేదు.

దీనికి ఎలాట్ చేసిన నిధులు దుర్వినియోగం అయినాయన్న విషయం నా దృష్టికి తెచ్చారు. ఈ చదువుల పండగను వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జరగగా, దీనికి రూ. ఒక కోటీ 38 లక్షలు ఖర్చు అయిందని చెప్పారు. అవి ఎక్కడ నుంచి వచ్చాయన్న దానికి సమాధానం చెప్పాను. ఈ ఒక కోటీ 38 లక్షల రూపాయలు కమ్యూనిటీ మొబిలైజేషన్ మరియు మీడియా డాక్యుమెంటేషన్ కింద గౌరవనీయులైన అప్పటి ముఖ్యమంత్రి గారు చేపట్టిన కార్యక్రమాలు లైవ్ టెలికాస్టు చేయడంతో బాటు చదువుల పండగ పోస్టర్సు, క్యాసెట్సు తయారీకి, వార్తా పత్రికల ప్రకటనల జారీ చేయడం తోబాటు ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం, మండల స్థాయి సదస్సులు, ర్యాలీలు, వాహనాల అద్దెలకు, అధికారుల టిఎ, డిఎలకు ఖర్చు చేయడం జరిగింది. కమ్యూనిటీ మొబిలైజేషను కు రూ.6.42 కోట్లు కేటాయించగా, రూ.3.12 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అలాగే మీడియా డాక్యుమెంటేషను కింద రూ.2.06 కోట్లు కేటాయించగా రూ.89 లక్షలు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అంటే 2003-04 సంవత్సరంలో పై రెండు విభాగాలకు గాను రూ.8.48 కోట్లు కేటాయింపు జరగగా, రూ.4.01 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ రూ.4 కోట్ల 1 లక్ష లో ఈ వారం రోజుల చదువుల పండుగకు రూ.ఒక కోటీ 38 లక్షలు ఖర్చు చేయడం జరిగింది, ప్రత్యేకించి దీనికి నిధులు కేటాయించకుండా.

అలాగే ప్రభాకర రెడ్డి గారు ప్రశ్న వేస్తూ స్పెసిఫిక్ గా అడిగేరు. ఈ డ్రాప్ అవుట్స్ తగ్గించడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారు అని. ఆల్టర్నేట్ సోర్సెస్ ఏవైనా చూపిస్తారా అని అడిగేరు. అలాగే బాత్‌రూమ్సు, నీటి వసతి తక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమాలన్నీ సర్వశిక్ష అభయాన్, డిపెక్ట్ లలో ఉన్నాయి. శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ తప్పనిసరిగా చేయాలి. కాంపౌండు వాల్సు నిర్మాణం చేయాలి. పిల్లలకు కావలసిన అన్ని సౌకర్యాలూ కల్పించడం దాని లక్ష్యం. పాఠశాలల పని దినాలు వృధా కాకుండా తప్పకుండా చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అలాగే డ్రాపవుట్స్ గురించి కూడా తగు చర్యలు తీసుకుంటాము. పాఠశాలల్లో కనీస వసతులు, తరగతి గదుల కొరత ఉన్న మాట వాస్తవమే. మేము గమనించాము. నీటి మీద

తగు చర్యలు తప్పకుండా త్వరగా తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఇంకా డీటెయిల్డు గా కావాలంటే నెల్లూరులో చదువుల పండగకు ఎంతయిందో, జిల్లాల వారీగా ఎంతయిందో, ఎవరికైనా అనుమానాలుంటే చెప్పమంటే చెబుతాను.

MR. SPEAKER: Question No.89 (59) postponed at the request of the Member.

## పాలిటెక్నిక్ కళాశాలలలో డెవలప్‌మెంట్ ఫీజుల వసూలు

ప్రశ్న నెం. 60 (128)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకరరెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, ఎం. వెంకట రమణ – గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. పాలిటెక్నిక్ కళాశాలల్లో అభివృద్ధి రుసుమును వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా?
బి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు ఇది వర్తించని విషయం కూడా వాస్తవమేనా?
సి. అయితే, ఫీజును వసూలు చేయడానికి గల కారణాలేమిటి?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి ( శ్రీ నాయని నరసింహారెడ్డి):**

ఎ. లేదండీ, ప్రస్తుతం వసూలు చేయటం లేదు.
బి. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
సి. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, చిన్న తరహా పరిశ్రమలకు, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు, సాంకేతిక విద్య చాలా అవసరమన్న విషయాన్ని గత ప్రభుత్వం విస్మరించి, ఈ సాంకేతిక విద్య కోసం అప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోలేదు. మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. గవర్నమెంటు జీవో నెం. 179/63 ని అనుసరించి డెవలప్‌మెంటు ఫీజును వసూలు చేస్తున్నారా? ఈ ఫీజు రూ.2,500 నుంచి రూ.6,250 వరకూ వసూలు చేస్తున్న విషయం వాస్తవమా? రాష్ట్ర వ్యాప్తంగా 58 కళాశాల లున్నాయి. దీనిలో ప్రిన్సిపల్ పోస్టులు గాని, ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులు గాని చాలా ఖాళీ లున్నాయి. వాటిని ఎప్పటి లోగా భర్తీ చేస్తారు? నెల్లూరు జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న లాబ్స్ పరిస్థితి చాలా దీనంగా ఉంది. నిన్న ఆ యొక్క పాలిటెక్నిక్ కాలేజీని సందర్శించడం జరిగింది. అక్కడున్న పరిస్థితి చూస్తే, హైడ్రాలిక్ లాబ్సులో ఎక్విప్‌మెంటు ఒక్కటి కూడా పని చేయడం లేదు. లాబ్సులో ఎక్విప్‌మెంటు సరిగ్గా లేదు. ఈ లాబ్‌కు కావలసిన ఎక్విప్‌మెంటును ఎప్పటిలోగా సమకూరుస్తారు? ఈ రోజు పాలిటెక్నిక్ కాలేజీలలో షార్టు టెర్మ్ కోర్సెస్ ప్రవేశపెట్టారు.
ఉ 9 . 50

ఇదిచాలా ఇంపార్టెంట్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ కోర్సులు . టైలరింగ్, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్, టాయిస్ మేకింగ్, శారీస్ ప్రింటింగ్ , నిట్టింగ్, ప్లంబింగ్, కంప్యూటర్ హార్ట్‌వేర్ అండ్ సాఫ్ట్‌వేర్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, బ్యూటీషియన్

మొదలైనటువంటి కోర్సులు ప్రవేశపెట్టారు . తద్వారా రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యో సమస్య కొంతవరకు నిర్మూలించడానికి అవకాశం ఉంది. దీనిని పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం పరిశీలిస్తుందా అని తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . కొత్తగా నెల్లూరు పాలిటెక్నికల్ కాలేజ్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ కోర్సు ప్రవేశపెట్టారు . దీనికి బిల్డింగ్ లేదు, కిచెన్ లేదు, ల్యాబ్ లేదు . ఇది చాలా ముఖ్యమైన కోర్సు, హోటల్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందుతున్నందున ఈ కోర్సు చదివిన వారికి తప్పకుండా జాబ్ వచ్చే అవశాశం ఉన్నందున దీనికి కావలసిన సదుపాయాలు ఎప్పటిలోగా కలుగజేస్తారని తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . అక్కడ 1970 లో హాస్టల్ బిల్డింగు 289 మందికి వసతి ఉండే విధంగా నిర్మించారు . నిన్న ఆ హాస్టల్‌ను సందర్శించినపుడు, పశువుల దొడ్డికంటె అధ్వాన్నమైన పరిస్థితిలో అక్కడి విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు . ఫ్యాన్లు లేవు, మెట్లు లేవు, గాలి లేదు, తలుపులు లేవు, మెయిన్‌టెనెన్స్ లేదు, స్లాబ్స్ క్రింద పడిపోయే పరిస్థితిలో ప్రాణరక్షణ లేని పరిస్థితి ఉంది . పాలిటెక్నిక్ చదువుకునేవారు ఎక్కువగా పేద కుటుంబాల నుండి వచ్చిన వారు సాంకేతిక విద్యను నేర్చుకుంటారు . దీనికి వెంటనే ప్రభుతం ఆ భవన నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది . ఎప్పటిలోగా కేటాయించుతారు ? 15 సంవత్సరాల నుండి ఈ బిల్డింగు ఎటువంటి మరమ్మతులకు నోచుకోక కరంటు వైర్లు వూడిపోయి, పెయింటింగ్ లేక , శిథిలావస్థలో ఉంది . దీనికి తప్పకుండా నిధులు కేటాయించి, సాంకేతిక విద్యపై ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించినట్లయితే, నిరుద్యోగ సమస్య నివారణ కావడానికి అవకాశం ఉంది కాబట్టి శ్రద్ధ తీసుకోవాలని చెబుతూ, ఈ కార్యక్రమం ఎప్పటిలోగా పూర్తిచేస్తారని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను .

శ్రీ నాయిని నరసింహా రెడ్డి : అధ్యక్షా, ఏ ఐ సి టి యు, భారతప్రభుత్వ మానవ వనరుల శాఖవారు కళాశాల అభివృద్ధికి 2000 సంవత్సరరలో కొన్ని నామ్స్ ఫిక్స్ చేశారు . దాని ప్రకారం 18 . 7 . 2000నాడు హైకోర్టువారు 2000-2001 ఎడ్మిషన్లకు డెవలప్‌మెంట్ ఫీజు విద్యార్థుల నుండి కలక్ట్ చేయడానికి ఫిక్స్ చేసి అధికారాలు జారీచేశారు . పై ఆదేశాల ను అనుసరించి జివో ఎంఎస్ నెం . 179, తేదీ 29 . 2 . 2001 లో డెవలప్‌మెంట్ పీజు ఫిక్స్ చేశారు . దాని ప్రకారం ఫార్మసీ ఫ్రీసీటు రు 3000, పేమెంట్ సీటు రు 5000, ఎన్ ఆర్ ఐ సీటు 500 డాలర్లు, ఇంజనీరింగ్‌లో ఫ్రీసీటు రు 1000, పేమెంట్ సీటు రు 3500, ఆర్కిటెక్చర్‌లో ఫ్రీసీటు రు 3000, పేమెంట్ సీటు రు 5000, ఎన్ ఆర్ ఐ సీటు రు 500 డాలర్లు . మన రాష్ట్రంలో ఫ్రీసీటు కాసిఫికేషన్ లేనందున జివో ఎంఎస్ నెం . 673, తేదీ 13 . 9 . 2000 ద్వారా యావరేజ్ పీజు ఫిక్స్ చేశాము . దాని ద్వారా ఇంజ్నీరింగ్ ప్రైవేట్ కాలేజెస్‌లో రు 2250 గవర్నమెంట్ కాలేజ్‌లో రు 1000, ఫార్మాసిస్ట్ కోర్సు ప్రైవేటులో రు 5000, గవర్నమెంట్‌లో రు 3000, ఆర్కిటెక్చర్ ప్రైవేటులో రు 6250, గవర్నమెంట్‌లో రు 3000 . 2000-2001 విద్యాసంవత్సరానికి డెవలప్‌మెంట్ ఫీజు కలక్ట్ చేయలేదు . అప్పటికే ఎడ్మిషన్లు పూర్తయినందున 2002 -2003 సంవత్సరానికి డెవలప్‌మెంట్ ఫీజు కలక్ట్ చేశాము .

గౌరవసభ్యులు చెప్పిన నెల్లూరు కాలేజ్ డెవలప్‌మెంట్ కొరకు తప్పకుండా పరిశీ లించుతాము, అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తామని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను .

## తూర్పుగోదావరి జిల్లాలోని సాగో ఫ్యాక్టరీచే వ్యర్థపదార్థాల విడుదల

ప్రశ్న నెం . 40 (186 )

శ్రీ తోట గోపాలకృష్ణ,(పెద్దాపురం)– గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం నియోజకవర్గంలో వున్న సాగో ఫ్యాక్టరీ విడుదలచేసే వ్యర్థపదార్థాల వల్ల గోదావరి నది కాలువలోని నీరు కలుషితమై, ప్రజలు అనారోగ్యం పాలవుతున్న విషయం వాస్తవమేనా ?

బి హైకోర్టు కూడా ఈ విషయంలో ఉత్తర్వులు జారీచేసిన మాట వాస్తవమేనా ?

సి అయితే, కాలుష్యాన్ని నిరోధించి పరిసర గ్రామాలలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**అడవులు, పర్యావరణ శాఖమంత్రి (శ్రీ ఎస్ విజయ రామరాజు):**

ఎ. అవునండీ .

బి. లేదండీ .

సి . కాలుష్య బెడద నుండి సామర్లకోట కాలువను సంరక్షించడానికి సామర్లకోట వద్ద వున్న 8 సాగో పరిశ్రమలను 30 .1 . 2003 తేదీన మూసివేస్తూ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఇప్పటికే కఠినమైన చర్యను తీసుకున్నది . తదనంతరం, సాగో పరిశ్రమలు, వ్యర్థపదార్థాలను శుద్ధిచేసే ప్లాంటులను నిర్మించి, 2004 లో ప్రారంభించాయి . మండలి, పరిశ్రమలను సునిశితంగా పర్యవేకించి, వ్యర్థపదార్థాల విడుదల ప్రమాణాలను పాటించడంలో పరిశ్రమలు విఫలమైనట్లయితే, తగినచర్య తీసుకుంటుంది .

శ్రీ తోట గోపాలకృష్ణ ః అధ్యక్షా, సంతోషం . మొట్టమొదటగా ప్రజలకు అన్యాయం జరుగుతున్న మాట వాస్తవమని మంత్రిగారు ఒప్పుకున్నారు . వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను . రెండవ విషయం ఏమిటంటే హైకోర్టు స్టే లేదని చెప్పారు . డబ్ల్యు పిఎంపి నం . 6495/2002 లో స్టే ఇచ్చారు . తరువాత పాత ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా స్టే ఇచ్చారు . దీనిని మంత్రిగారు ఒకసారి పర్యవేక్షించాలని కోరుతున్నాను . శుద్ధిచేసే ప్లాంటు ఈ పరిశ్రమలలో లేదు . ఎవరినైనా అధికారిని నాతో పంపితే, దగ్గర వుండి వైరిఫై చేయించి చూపిస్తానని సభాముఖంగా తెలియజేస్తున్నాను . ఎందుకంటే వారు తప్పుడు సమాచారం ఇచ్చారు . వేట్లపాలెం దగ్గర డ్రైన్స్ నుండి కుర్దు అనే డ్యాం ఉంది . శుద్ధిచేసే నీరు పైప్‌లైన్ ద్వారా డ్యాం నుండి అక్కడ వదిలిపెడుతున్నారు అన్నారు . కానీ శుద్ధి చేయకుండా నీరు పంపుతున్నారు కాబట్టి దాని గురించి అట్టిపెట్టారు . దాని గురించి హైకోర్టుకు వెళ్లారు . శుద్ధి చేసే పరికరాలు లేకుండా కాలుష్యనీరు మామూలుగా వెళుతున్నది కాబట్టి రైతులు అభ్యంతరం చెప్పారు . దాని గురించి టాస్క్‌ఫోర్స్ ఏమి చెప్పారంటే, "In spite of several notices issued by the Regional Office in Rajahmundry, you have failed to instal effluent treatment plant." వారు అది కూడా చెప్పారు . మరొక విషయం ఏమిటంటే, జోనల్ ఆఫీసర్, విశాఖపట్టణం కూడా చూశారు . ఇవన్నీ అక్కడి 11 గ్రామాల నుండి రైతులు మాకు రిప్రజెంట్ చేశారు . ఇది మా దగ్గర వుంది . మీద్వారా మంత్రి గారిని కోరేది మీరు ఒకసారి నా వెంట ఒక ఆఫీసర్‌ను పంపితే నేను పర్సనల్‌గా తీసుకుని వెళ్లి ఇనస్పెక్షన్ చేయిస్తాను . శుద్ధిచేసే ఏర్పాట్లు ఏ పరిశ్రమలోనూ లేదని తెలియజేస్తున్నాను . అక్కడి రైతులను కాపాడాలని మరొకసారి మీద్వారా వారికి విన్నవించుకుంటున్నాను .

శ్రీ ఎస్ విజయ రామరాజు ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినదానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను . వారు స్టే ఉందని అన్నారు . వేరే విషయానికి సంబంధించి హైకోర్టు స్టే ఉంది . పైప్‌లైన్ నిర్మాణం ఆపుచేయాలని కోర్టు స్టే ఇచ్చింది . దీనిని

వెకేట్ చేయడానికి ఎఫిడవిట్ 2002 లో ఇచ్చాము . కాలుష్యం శుద్ధి చేయడానికి అవసరమైన ట్యాంక్ నిర్మాణం చేశారు . ఇకముందు వారు వ్యర్థ పదార్థాలు విడిచిపెట్టడం జరిగితే, we will ask the Sago plant to close down immediately.
ఉ.10.00

శ్రీ తోట గోపాలకృష్ణ ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానమిస్తూ పైప్‌లైన్ నిర్మాణానికి సంబంధించి స్టే ఇచ్చారని చెప్పారు. అయితే అక్కడ ఈస్ట్ ఏలేరు కెనాల్ అని ఒకటుంది. ఆ పైప్‌లైన్ ద్వారా వ్యర్థ పదార్థాలను తీసుకుని అక్కడకు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి సముద్రంలో కలిసిపోతుంది కనుక రైతులు కోరేది ఈస్ట్ ఏలేరు కెనాల్ ద్వారా ఆ నీరు వెళ్లే ఏర్పాటు చేయించండి అని కోరుతున్నారు. పైప్‌లైన్ ఈ కురుదు డ్యామ్‌కు వెళ్లే బదులుగా ఈస్ట్ ఏలేరు కెనాల్‌కు వెళ్లే ఏర్పాటు చేయించమని కోరుతున్నారు, నేను కూడా అదే విన్నవించుకుంటున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ ః సర్, ఇది స్పెసిఫిక్‌గా తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిందే కావచ్చు కాని విషయం ఏమిటంటే, అర్బన్ ఏరియాలలో ఇండస్ట్రీస్ పెట్టారు. ఇండస్ట్రీస్ రావడం ఆహ్వానించదగ్గ పరిణామమే. అయితే శబ్ద కాలుష్యం, జల కాలుష్యం, వాయు కాలుష్యం, విపరీతంగా పెరిగిపోతోంది. చుట్టు ప్రక్కల గ్రామాలలో వుండే ప్రజలు అనేక జబ్బుల పాలవుతున్నారు. పంటలు మాడిపోతున్నాయి. అట్లాగే ఎఫ్లుయంట్ ప్లాంట్ పెట్టకుండా, ట్రీట్‌మెంట్ చేయని పొల్యూటెడ్ వాటర్‌ను నదులలో ఒదిలిపెట్టడం వల్ల, తుంగభద్ర నదిలో చేపలన్నీ చచ్చిపోతున్నాయి. అక్కడ నదిలో నీటిని త్రాగి పశువులు బ్రతకడం లేదు. ఇక్కడ ఒక నియంత్రణ మండలి వుంది. వారు ఎప్పుడూ జిల్లాలలో పర్యటించరు. కంప్లయింట్స్ ఇస్తే వారికి డబ్బులు వస్తాయి. అంతకంటే దాని వల్ల ప్రయోజనం కలగడం లేదు. మంత్రిగారు దానిని ఎఫెక్టివ్‌గా పని చేయించడానికి, కంప్లయింట్స్ వున్న చోటనైనా, అక్కడ వున్న ఇండస్ట్రీస్‌ను ఇన్‌స్పెక్ట్ చేసి, ఎఫెక్టివ్‌గా పనిచేయించడానికి ఆదేశాలు ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు ః అధ్యక్షా, నేను ఇదివరకే చెప్పాను, వ్యర్థపదార్థాలను శుద్ధి చేసే ప్లాంట్స్ నిర్మాణపు పనులను 2004 జనవరిలోనే ప్రారంభించారు.

మిస్టర్ స్పీకర్ ః ఓవరాల్‌గా పొల్యూషన్ కంట్రోల్ కొరకు, రివర్స్ పొల్యూట్ కాకుండా మీరు ఫర్దర్‌గా చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నారు.

శ్రీ ఎస్. విజయరామరాజు ః అవసరమైన చర్యలన్నీ తప్పకుండా తీసుకుంటాము. ఇది మనుష్యుల యొక్క ఆరోగ్యానికి సంబంధించింది కనుక, we will certainly take all the necessary measures.

## గుంటూరు జిల్లా ఎడ్లపాడు నూలు మిల్లు పునరుద్ధరణ

L.A.Q.No.48(200)

Sri Narendra Kumar Dhulipala - Will the Hon'ble Chief Minister be pleased to state:

a) whether there is any proposal with the Government to revive the Spinning Mill in Yedlapadu of Guntur District; and
b) if so, the steps to be taken in the matter?

**ON BEHALF OF CHIEF MINISTER, MINISTER FOR RURAL DEVELOPMENT (SRI D.SRINIVAS):**

a) No Sir.

b) Does not arise.

శ్రీ కె.అచ్చన్నాయుడు : సర్, మంత్రిగారి సమాధానంలో 'ఇది ఉత్పన్నం కాద'ని అన్నారు. మీద్వారా మంత్రిగారిని నేను అడుగుతున్నాను. ఈ మధ్య కాలంలో మీరు అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి రాకముందు ప్రతి ఊరూ వెళ్లి, ప్రతి ఇంటికీ వెళ్లి, తెలుగు దేశం ప్రభుత్వం, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ ధారాదత్తం చేసేస్తున్నారు, మూత పడిపోయాయని ప్రతి రోజూ, ప్రతి నిమిషమూ చెప్పారు. మళ్లీ వీరు ఒక హామీ కూడా ఇచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క రోజులోనే ఈ రాష్ట్రంలో మూత పడిన ఫ్యాక్టరీలన్నిటినీ తెరిపిస్తామని ప్రతి ఒక్కరూ మాట్లాడారు. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు కాని, డి.శ్రీనివాస్ గారు కాని, ఢిల్లీ నుంచి వచ్చిన ప్రతీ ఒకరూ అట్లాగే మాట్లాడారు. ఈ రాష్ట్రంలో వుండే కమ్యూనిస్ట్‌లు మాత్రం మాట్లాడడం లేదు, వారు కూడా మాట్లాడాలి. అటువంటిది ఈ రోజు ఈ క్వశ్చన్ వేస్తే, ఇది ఉత్పన్నం కాదని, ఇది సమస్యే కాదని చెప్పడం విడ్డూరంగా వుంది. ప్రభుత్వాన్ని, మంత్రిగారిని నేను అడుగుతున్నాను. ఏ హామీనైతే ఇచ్చి మీరు అధికారంలోకి వచ్చారో, రాష్ట్రంలో మూత పడిన ఫ్యాక్టరీలనన్నీ కూడా తెరిపిస్తామని వీధి వీధికీ, ఊరు ఊరుకీ తిరిగి చెప్పారో, ఆ ప్రకారంగా ఎప్పటిలోగా వాటిని తెరిపిస్తారు. ప్రత్యేకించి, గుంటూరు జిల్లా ఎడ్లపాడులో వున్న నూలు మిల్లును తెరిపించి వారికి న్యాయం చేస్తారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, అసెంబ్లీలో నేను రాజకీయాలకు చాలా దూరంగా వుంటానని మీకందరికీ బాగా తెలుసు, అధ్యక్షుల వారికి బాగా తెలుసు, ప్రతిపక్ష నాయకులకూ బాగా తెలుసు. నేను ప్రతిపక్ష నాయకులకు, ప్రత్యేకంగా అచ్చన్నాయుడు గారికి తెలియజేస్తున్నాను. మా ముఖ్యమంత్రిగారు కాని, పి.సి.సి. అధ్యక్షులు కాని, ఎవరం హామీలు ఇచ్చినా, లెక్క పత్రాలు లేని హామీలను ఇవ్వలేదు. మేము ఇచ్చే హామీలను పదేపదే మాకు ఎవరూ గుర్తు చేయవలసిన అవసరం లేదు. వాటినన్నిటినీ గుర్తు పెట్టుకుంటాము, తప్పకుండా సిక్ మిల్స్‌ను రివైవ్ చేస్తామని చెప్పిన మాట వాస్తవం. ఎక్కడైతే అవకాశం వుందో అక్కడ తెరిపించే ప్రయత్నాలను చేస్తాము.

2003, మే 23న ఆ మిల్‌ను లిక్విడేట్ చేసేసి, వి.ఆర్.ఎస్. ఇచ్చి, ఎంప్లాయీస్‌ను పంపించేసి, లిక్విడేటర్‌ను అపాయింట్ చేసి, the spinning mill is under way for liquidation now. అయినప్పటికీ కూడా అక్కడ ఏ మాత్రం అవకాశం లేదు. ఎక్కడైనా, ఏ కోపరేటివ్ మిల్ అయినా రివైవ్ చేసే అవకాశం వుందో, అక్కడ instructions have abeen issued to the relevant officers to look into those things. అంతే కాని, మీరు పూర్తిగా పనికి రాకుండా చేసి పారేసిన వాటిని మేము రివైవ్ చేస్తామని ఎప్పుడూ చెప్పలేదే. కనుక దీనిని రివైవ్ చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు, అక్కడ ఏ మాత్రమూ కూడా అవకాశం లేదు.

శ్రీ కె.అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మూతపడిన ఏ ఫ్యాక్టరీ గురించి అడిగినా సరే, ఇదే సమాధానం వస్తోంది. హామీ ఇచ్చే ముందే ఈ పరిస్థితి వుందని తెలుసుకోవాలి కదా. హామీ ఇచ్చే ముందే రాష్ట్రంలో ఈ పరిస్థితి వుంది, ఈ ఫ్యాక్టరీని నడిపించడం ప్రభుత్వానికి కష్టమవుతుందని తెలుసుకోవాలి కదా.

ఏదో కావాలని, ఆ రోజు ముఖ్యమంత్రిగారు మూయించేసారని చెప్పడం ఎంత వరకూ సమంజసం ? ఈ రోజు ఆ ప్రాంతంలో కాని, రాష్ట్రంలో కాని ఫ్యాక్టరీలు మూత పడిపోవడం వల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. మీరు మాట ఇచ్చారు. దీనిపైన ఒక హౌజ్ కమిటీని వేయమనండి. రాష్ట్రం అంతా తిరుగుదాము, ఎన్ని ఫ్యాక్టరీలు మూత పడ్డాయి, అక్కడ వున్న పరిస్థితులు ఏమిటి, మళ్లీ తిరిగి తెరిపించడానికి వీలు పడుతుందా లేదా అనేది తెలుసుకుందాము.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కమ్యూనిస్ట్‌లు మాట్లాడడం లేదనే ఒక అభియోగాన్ని మోపారు, ఇది చాలా అన్యాయం. బడ్జెట్ పై జరిగిన చర్చలో మేము చాలా స్పష్టంగా మా ప్రసంగంలో కూడా చెప్పడం జరిగింది. మీరు మూసివేసిన పరిశ్రమలను తెరిపించమని కోరడం జరిగింది. మరీ సిక్ అయిపోతే వద్దు కాని తెరిపించడానికి అవకాశం వున్న ప్రభుత్వ రంగ సంస్థలను అన్నిటినీ పరిరక్షించాలని మేము మా యొక్క స్పష్టమైన వైఖరిని తెలియజేస్తున్నాము. ఆ విషయమై మేము ప్రభుత్వానికి చాలా సూచనలు ఇచ్చాము, వాటిని అమలు చేయాలని, ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని కూడా కోరుతున్నాము.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల): స్పీకర్ సర్, ఈ రాష్ట్రంలో 11 స్పిన్నింగ్ మిల్స్ వున్నాయి. మరి ప్రపంచ బ్యాంకు ఆదేశాల వల్లనో లేక మరే కారణాల వల్లనో కాని మొత్తం అన్నిటినీ క్లోజ్ చేసి పారేసారు. కొన్నిటిని అమ్మేసారు. ఈ ఫాక్టరీ లిక్విడేట్ అయిపోయింది. 2, 3 సార్లు ఆక్షన్ పెట్టేసారు. ఆక్షన్ పెట్టిన తరువాత సరియైన ధరలు రాలేదనో, లేక వారి మనుషులు రాలేదనో దానిని ప్రక్కన పెట్టేసారు. అక్కడ ఇంకొక స్పిన్నింగ్ మిల్ కూడా రు.20 కోట్లు, 30 కోట్లు, 40 కోట్లు ఖరీదు చేసే దానిని రు. 4 కోట్లు, రు.3 కోట్లకు అమ్మి పారేసారు.

ఈ రాష్ట్ర సంపదనంతా అమ్మి పారేస్తున్నారని, నష్టాల ఊబిలోకి నెట్టేసి, అన్నిటినీ ప్రైవేటు పరం చేయడమనేది కరెక్ట్ పద్ధతి కాదని వారి దృష్టికి తీసుకు వెళితే దాని మీద సరియైన చర్య లేదు. అయితే ఎక్కడెక్కడైతే వీలుందో వాటిని రివైవ్ చేస్తారు, లిక్విడేట్ అయిన వాటిని రివైవ్ చేయమని అడగడంలో అర్థం లేదు.

శ్రీ పి.కేశవ్ : అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మంత్రిగారు మూసివేసిన మిల్ లిక్విడేట్ అయిపోయిందని చెప్పారు. ప్రభుత్వం ఏ ఫాక్టరీలను తెరవడానికి అవకాశం వుందో, వేటిని తెరవడానికి అవకాశం లేదో, వాటి జాబితాను సభలో ఉంచే అవకాశం వుందా ? ఇచ్చిన హామీ ప్రకారం సిక్ మిల్స్‌ను రివైవ్ చేయడం కోసం బడ్జెట్‌లో ఎంత మొత్తాన్ని కేటాయించారనేది స్పెసిఫిక్‌గా మంత్రిగారు చెప్పగలిగితే ఆర్థిక శాఖా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, ఎడ్లపాడు మిల్ మాడర్న్ మిల్. ఎడ్లపాడు, నంద్యాల, ఇవన్నీ ఒక దశలో వచ్చిన మిల్స్. వరల్డ్ బ్యాంక్ నుంచి పెద్ద ఎత్తున డబ్బులు తెచ్చారు. ఆ డబ్బులతో కాటన్ గ్రోయర్స్‌కు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో వాటిని ఇన్‌స్టాల్ చేసారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల సహకార రంగంలో వుండే ఎడ్లపాడు కాని, నంద్యాల మిల్ కాని, వయబుల్ మిల్స్‌ను నాశనం చేయడం జరిగింది. దీనికి లిక్విడేటర్‌ను అపాయింట్ చేయడం కూడా జరిగింది.
ఉ.10.10

నేను తమ ద్వారా కోరేదేమంటే, ఇప్పుడు ప్రభుత్వం మారింది. ఇంతకుముందు ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో వరల్డ్‌బ్యాంక్ నుండి కావచ్చు, ఇంకోటి కావచ్చు. నాశనం చేశారు. దానిని ఏమయినా రివైవ్ చేయడానికి అవకాశం ఉందా. పరిశీలించమనండి. వారు పరిశీలించడానికి లేదంటే కాదు. నంద్యాల చాలా మంచి మిల్లు. మాడ్రన్ మిల్లు. ఒక్కసారి వాటిని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: గఫూర్‌గారు చాలా చక్కని ప్రశ్న ఆవేదనతో అడిగారు. ఇది రెలవెంట్ క్వశ్చన్ . ఏ కారణమయినప్పటికీ నేను దూషణలు ఆడను. ఎప్పుడు కూడా అలా మాట్లాడను. వారి అడ్మినిస్ట్రేషన్‌వల్ల మూతపడిన మిల్లును కొద్దోగొప్పో ఏదోవిధంగా ప్రభుత్వం మీద భారం పడకుండా ఏదయినా తెరిచే అవకాశం ఉంటే తెరుస్తాము. ప్రభుత్వం తరఫున కోఆపరేటివ్ షుగర్

ఫ్యాక్టరీస్ క్రింద రెండు సార్లు సమావేశాలు జరిగాయి. రివైవ్ చేయాలనేదే ప్రభుత్వోద్దేశ్యం. ఎడ్లపాడుకు సంబంధించి రు.27.21 కోట్లు ఆస్థులున్నాయి. రు.44.14 కోట్లు అప్పులున్నాయి. అంటే రు.16.93 కోట్ల నష్టం. ఎక్కడయితే మొత్తం మీద అవకాశం లేకుండాపోతే అక్కడ లిక్విడేషన్ ప్రాసెస్ పూర్తవుతుంది. ఎవరివల్ల జరిగిందోఅనేది చెప్పదలచుకోలేదు. గఫూర్‌గారు అన్నట్లుగా మేము ఎక్కడయితే అవకాశం ఉందో జనరల్ పాలసీ క్వశ్చన్ చెబుతున్నాను. అసలయితే ఎడ్లపాడు స్పిన్నింగ్ మిల్లు గురించి చెప్పాలి. అది సమస్య లేదు. కాబట్టి ఇన్ జనరల్‌గా చెబుతాను. ప్రభుత్వ విధానంలో తప్పకుండా అవకాశం ఉంటే రివైవ్ చేయాలనుంది. సభ్యులు చక్కని సలహాలు చెప్పారు. కేశవ్‌గారు ప్రశ్న అడిగారు. వారు ఇంకొక ఫార్మ్‌లో వస్తే, సదరు మంత్రి సమాధానం చెబుతారు. అది దీనికి రిలెవెంట్ కాదు.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## చాగలనాడు ఎత్తిపోతల నీటిపారుదల ప్రాజెక్టుకు ఉచితంగా విద్యుచ్ఛక్తి

ప్రశ్న నెం:60 ఎ(83-కె)

శ్రీ తోట నర్సింహం (జగ్గంపేట)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) తూర్పుగోదావరి జిల్లాలోని చంగల్‌నాడు ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేసే ప్రతిపాదన ఏదేని ఉందా?

బి) అయితే, దీనిని ఎప్పటిలోగా సరఫరా చేస్తారు?

**ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక వ్యవహారాల శాఖామాత్యులు(శ్రీ కె. రోశయ్య ):**

ఎ) చాగల్‌నాడు ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు ప్రభుత్వ ఎత్తిపోతల సాగునీటి పథకం. ప్రభుత్వ ఎత్తిపోతల సాగునీటి పథకానికి సాగునీటి శాఖ బడ్జటు ద్వారా ప్రభుత్వం టారిఫ్‌ను చెల్లిస్తున్నది
బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ తోట నర్సింహం: గౌ.న ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు మన రాష్ట్ర రైతాంగానికి ఉచిత విద్యుత్ ప్రకటించినందువల్ల మా జగ్గంపేట నియోజకవర్గం తరఫున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వం టారిఫ్ చెల్లిస్తుందని చెప్పడం వల్ల మా రైతుల తరఫున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కానీ 10.6.04నాడు చంగల్‌నాడు లిఫ్ట్‌ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారు నాకు ఒక లెటర్ వ్రాశారు. దానిలో రైతులు ఎకరానికి రు.1,450 లు విద్యుత్‌కిగాను చెల్లించవలసిందిగా రైతులందరికి చెప్పమన్నారు. ఈనాడు ఈ చంగల్‌నాడు ఆయకట్టు క్రింద 35,000 ఎకరాలు వస్తుంది.దీని మీద రైతులు గత సంవత్సరం విద్యుత్ బకాయిలు ఎకరానికి రు.1,800 కట్టాలని నిర్ణయించారు. రైతులు కట్టలేని స్థితిలో ఎకరానికి రు.500 మాత్రమే కట్టారు. దాని రీత్యా రు .14.00 లక్షల డబ్బు వచ్చింది. మిగిలిన రు.97.00 లక్షల విద్యుత్ బకాయిలను ప్రభుత్వం చెల్లించడం జరిగింది. మొన్న ఇ.ఇ.గారు వ్రాసిన లెటర్ ప్రకారంగా రైతులు ఈ సంవత్సరం కూడా క ట్టాలని వచ్చింది. దాని మీద ప్రభుత్వం ఎప్పటిలోగా ఉచిత విద్యుత్‌ని ప్రకటిస్తారు. గత సంవత్సరంలో రైతులు చెల్లించవలసిన బకాయిలను ఎప్పటిలోగా రద్దు చేస్తారని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ): ఈ చంగల్‌నాడు ఎత్తిపోతల పథకానికి జ్యోతుల నెహ్రూగారు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు చంద్రబాబునాయుడుగారు రు.100 కోట్లకుపైగా ఖర్చుపెట్టి దీనిని పూర్తి చేయడం జరిగింది. ఆ రోజుల్లో 20 గంటలు నిరంతరంగా కరెంటు సప్లయి చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా అప్పుడే నందిగామా నియోజకవర్గంలో 13.84 లక్షలు చం ద్రబాబునాయుడుగారు మా ప్రాంతానికి వచ్చి వేదాద్రి ఎత్తిపోతల పథకానికి ఇవ్వడం జరిగింది. నిన్న ముఖ్యమంత్రిగారు, మంత్రి మారప్పగారు వచ్చి నీటిని విడుదల చేశారు. ఏ విధంగా చంగల్‌నాడు ఎత్తిపోతల పథకానికి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ద్వారా డబ్బు కేటాయించారో అదే విధంగా ఏ.పి.ఎస్.ఐ.డి.సి., ద్వారా నిర్మాణం చేసి రైతాంగానికి అప్పచెబుతున్న ఈ ప్రాజెక్ట్‌ని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారు టేకప్ చేసి, 20 గంటల నిరంతర పవర్ సప్లయి అక్కడ ఇచ్చినట్లుగా ఇక్కడ కూడా ఇవ్వాలని కోరుతున్నాను. చంద్రబాబునాయుడుగారు అప్పుడు ఇచ్చారు. అదే విధంగా మైనర్ ఇరిగేషన్ ద్వారా ఇక్కడ ఉన్న సబ్ డివిజన్స్ ద్వారా చేయాలి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. నిన్న స్వయంగా వారు చూశారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ బకాయిలన్నీ రద్దు చేయాలని కోరుతున్నాను. ఏ.ఐ.బి.పి స్కీమ్స్ క్రింద 9 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ గత 9 సంవత్సరాల్లో ...

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్: జనరలైజ్ చేసి జవాబు అడిగితే ఎలా?

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: రైతులు పడే కష్టాలు తమకు తెలుసు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కంటిన్యూ పవర్ సప్లయి 20 గంటలు ఇచ్చే విధంగా, పాత బకాయిలను రద్దు చేయాలని అలా అయితే ఉచిత విద్యుత్ ఈ రైతాంగానికి వస్తుందని ఆ విధంగా ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగారు ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: తూర్పు గోదావరి జిల్లాలో జగ్గంపేట, కడియం రెండు అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈ ప్రాజెక్ట్ జీవనాధారం. కోన సీమ ప్రాంతానికి నీరు విడుదల చేయడం జరిగింది. మెట్ట ప్రాంతాలకు జీవనాధారమైన చంగల్‌నాడు ఎత్తిపోతల పథకానికి జూలై1నాడు నీరు విడుదల చేస్తామన్నారు. దానికి అనుగుణంగా రైతులు ఆశించి నారుమడ్లు వేసుకున్నారు. జూలై1నుండి జూలై 5 అన్నారు. అసలు ఎప్పటి లోపల రైతులకు ఇస్తారు. షుమారు రు. 97 లక్షల విద్యుత్ బకాయిలు ఉన్నాయని ఎత్తిపోతల పథకాన్ని ఆపివేయడం జరిగింది. ఈనాడు అక్కడ రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతులు రాస్తారోకో చేస్తున్నారు. ఇది తీవ్రమైన విషయం. బకాయిలు చెల్లించే ప్రభుత్వ పాలసీ ఏ విధంగా ఉంటుందోకానీ వెంటనే విద్యుత్ సరఫరాని పునరుద్ధరించి ఆ ప్రాజెక్ట్‌ని ప్రారంభించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఈ ఎత్తిపోతల పథకాలకుగాను ప్రాజెక్ట్‌లు అనేకం ఉన్నాయి. ఉచిత విద్యుత్ రైతులకు ఇస్తున్నాము. ఎత్తిపోతల పథకాలు రైతులకు ఉపయోగపడుతున్నాయి. కాబట్టి ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఉన్నాయో వాటన్నింటి బకాయిలను రద్దు చేయడం, చాలా ప్రాంతాలలో మోటార్లు కాలిపోవడం, పంపుసెట్లు రిపేర్లు మొదలైన పనులున్నాయి. రిపేర్లు చేసే పరిస్థితి లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో...

మిస్టర్ స్పీకర్: దానికి సంబంధించి సమాచారాన్ని మంత్రిగారికి వ్రాసి ఇవ్వండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకొని చంగల్‌పాడు , మిగతా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ని వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉందని తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: స్పెసిఫిక్ క్వశ్చన్‌ని జనరలైజ్ చేసి జవాబు కావాలంటే ఎలా?

శ్రీ కె. రోశయ్య: ప్రశ్న వేసిన సభ్యులు నర్సింహంగారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వ్రాసిన లేఖ గురించి చెప్పారు. ఆ లెటర్ నేను ఇప్పుడే చూశాను. అది సరిగ్గా అర్ధం చేసుకుని వ్రాసిన లెటర్ కాదు. ప్రభుత్వ విధానం చాలా స్పష్టంగా ఉంది. ప్రభుత్వం నోట్ చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు డిపార్ట్‌మెంట్ బడ్జట్‌లో కేటాయింపు చేసి, దానికి ట్రాన్స్‌కో కట్టడం జరుగుతోంది. ఫ్రీగా ఇచ్చినట్లు పవర్‌కి సంబంధించినంతవరకూ పే చేయలేదు. మిగిలిన మెయిన్‌టెనెన్స్ రైతుల నుండి షేర్ చేస్తారు. అదే విధంగా సొసైటీస్ క్రింద కూడా ఫ్రీగా ఇవ్వడం జరుగుతుంది. పవర్ వరకూ ఫ్రీగా ఇస్తాము. మిగిలిన వాటికి సంబంధం లేదు. మిత్రులు ఉమామహేశ్వరరావుగారు నందిగామా గురించి చెప్పారు.

ఉ.10.20

నందిగామ గురించి చెప్పారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకం దీని క్రిందే చేశారని చెప్పారు. చంద్రబాబునాయుడు గారి దృష్టికి వారు ఆనాడు తీసుకువెళ్లలేదా, నాకు అర్ధం కావడం లేదు.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు :- అధ్యక్షా, ఎ.పి. ఎస్.ఐ.డి.సి. సంస్థ ద్వారా చాగలనాడు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా రన్ అవుతోంది. అలాగే వేదాద్రి, కంచర్ల ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా రన్‌చేసి రైతాంగానికి ఉపయోగపడేట్లు చేయాలి.

శ్రీ కె. రోశయ్య :- వారు వేసిన ప్రశ్నను బట్టి నాకర్థమయిందేమంటే, చాగలనాడు గవర్నమెంట్ స్కీమ్ క్రింద ఇన్‌క్లూడై పనిచేస్తోంది. అది ఇంకా ఇంక్లూడ్ కాలేదు. ఇంక్లూడ్ చేయాలని అంటున్నారా? ఇదివరకే చేసి ఉండాల్సింది. ఒకవేళ ఆలస్యమైనా, అటువంటి ప్రతిపాదన వస్తే జాగ్రత్తగా ఆలోచించి, దాంట్లో ఉన్న సాదకబాధకాలు చూసి చేస్తాము.

శ్రీ కె. సుబ్బరాయుడు :- అధ్యక్షా, చాగలనాడు ఎత్తిపోతల సాగునీటి ప్రాజక్టు ప్రభుత్వ ఎత్తిపోతల సాగునీటి పథకం. సాగునీటి బడ్జెటు ద్వారా ప్రభుత్వం ట్యారిఫ్ చెల్లిస్తుందని మంత్రి గారు సమాధానంలో చెప్పారు. సభని తప్పుద్రోవ పట్టిస్తున్నారు. రైతులు ఇరిగేషన్ శాఖ వారికి పవర్ ట్యారిఫ్ చెల్లిస్తున్నారా? లేదా? వారు పవర్ ట్యారిఫ్ చెల్లిస్తే, అది ప్రభుత్వ అకౌంట్‌లోకి వచ్చిన తరువాత దానిని ప్రభుత్వం ట్రన్స్‌కో వారికి చెల్లిస్తున్నారు. ఆ పవర్ ట్యారిఫ్‌ని పూర్తిగా రద్దు చేస్తారా ? లేదా?

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, గౌరవనీయులైన సుబ్బరాయుడు గారి ప్రశ్నకు సమాధానం ఒక్కటే. 14.5.2004న రైతాంగానికి ఉచిత విద్యుత్‌ని ఇచ్చే నిర్ణయం తీసుకొన్నాము. అంతకు ముందున్న రోజుల్లో పవర్ బిల్స్ షేర్ చేసుకొని కట్టుకొన్నారు. దీనికి సంబంధం ఏమిటి? 14.5.2004 చాగలనాడు ఎత్తిపోతల పథకంలో బిల్ ఎద్దైతే ఉందో, అది ఆరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారే పే చేస్తారు. రైతుల నుండి వసూలు చేయము. అంతకు ముందు దానికి దీనికి సంబంధం లేదు. దయచేసి తప్పుదారి పట్టించాలిసన అవసరం మాకు లేదు. దీంట్లో తప్పుదారి లేదు. ఒప్పుగానే చెప్పాను.

మిస్టర్ స్పీకర్ :- క్వశ్చన్ నెం79 క్యూ. దయచేసి అందరూ కూర్చోండి.

(అంతరాయం )

శ్రీ కె.సుబ్బరాయుడు :- రోశయ్య గార్కి మళ్లీ చెపుతున్నాను. ఫ్రీ పవర్ అనౌన్స్ చేసే వరకు ఉన్న అరియర్స్‌తో మాకు సంబంధం లేదు అని అంటున్నారు. రూ.1200 కోట్ల అరియర్స్‌ని వెయివ్ చేశారు. ఇవి ఫ్రీ పవర్ అనౌన్స్ చేసిన తరువాత వచ్చిన అరియర్లా లేక ముందు ఉన్న అరియర్లా? చాగలనాడు ఫ్రీ పవర్ క్రింద ఇంక్లూడ్ చేసుకొంటున్నారా? లేదా? రైతులు ఇరిగేషన్

డిపార్ట్‌మెంట్‌కి కడితే, ఆ డబ్బు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు ట్రాన్స్‌కో వారికి కడితే, ప్రభుత్వం ద్వారా కడితే ట్రాన్స్‌కోకి చెల్లింపులు జరుగుతున్నాయి. మా ప్రభుత్వం రైతుల అభ్యర్థన మేరకు 20 గంటల పాటు ఖచ్చితంగా పవర్ ఇస్తామని ఇవ్వడం జరిగింది. మీరు అలాగే ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ? లేదా?

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఏదైనా ఒక నిర్ణయం తీసుకొన్నాక అది ప్రాస్‌పెక్టివ్ గానే అమలు జరుగుతుంది. 14.5.2004కి ముందు ఈ సంఘం చెల్లించి ఉంటే దానికి ఈ రోజు వాపస్ ఇవ్వడం జరగదు. రైతులు వారు కానీ, వీరు కానీ మరొక కన్జ్యూమర్ గానీ. ఒకవేళ అరియర్స్ ఉండి ఉంటే, గవర్నమెంట్ ఓన్డ్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో అరియర్‌స్ ఉంటే, వాటిని డిపార్ట్‌మెంట్‌కి బదులు గవర్నమెంట్ ఓన్ చేయడమా, ఇప్పుడు 1300 కోట్ల పై చిలుకు అరియర్ రద్దు చేశాము. ఆ అరియర్స్ క్యాటగిరిలోఇది స్ట్రెయిట్‌గా రాదు. వారుచెప్పిన సూచనల ప్రకారం అరియర్స్ ఉంటే వాటిని డిపార్ట్‌మెంట్ ద్వారానా, దీని ద్వారానా అన్నది ఎగ్జామిన్ చేయిస్తాను.

## దీర్ఘకాలిక శిక్షను అనుభవిస్తున్న ఖైదీల విడుదల

ప్రశ్న నెం. 60-బి(79 – క్యూ)

సర్వశ్రీ వీరభద్రం తమ్మినేని, నరసింహయ్య నోముల, రామయ్య పాటూరి, అబ్దుల్ గఫూర్,ఎం. రంగారెడ్డి జూలకంటి, రాజయ్య సున్నం, లక్షణమూర్తి, కొలాక, వెంకటనర్సయ్య కట్టా, నర్సింహ మస్కు - గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ. దీర్ఘకాలంగా శిక్షలు అమభవిస్తున్న ఖైదీల కెసులను సమీక్షించి, ప్రత్యేక సందర్భాలలొ వారి సత్‌ప్రవర్తనను బట్టి వారిని విడుదల చేస్తున్న విషయం వాస్తవమెనా?

బి. అయితే, వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అట్టి సమీక్షను చేయడమవుతుందా?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి )ః**

ఎ. అవునండి.

బి. ఈ విషయం ప్రభుత్వ పరిశిలనలో వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఖైదీలు నాలుగు గోడల మధ్య మగ్గుతున్న సమస్య ఇది. మహాత్మాగాంధీ గారు తన జైలు అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, 5 సంవత్సరాలు పూరైన తరువాత ఖైదీకి రెమిషన్ ఇచ్చి విడుదల చేయడం సరైనదే అన్న మాట మన ముందు ఉంది. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోం శాఖ మంత్రి దేవేందర్‌గౌడ్ గార్లు ప్రతిపక్ష నాయకులను పిలిచి ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. 7 సంవత్సరాలు పూర్తి చేసిన ఖైదీలందరికి, మూడు సంవత్సరాల రెమిషన్ ఇస్తే పది సంవత్సరాలతో విడుదల చేయడానికి అధికారులందరూ ఈ విషయంలో అప్పుడు ఒప్పుకొన్నారు. ఏమైందో కానీ అమలు చేయలేదు. అందుకే వారు ప్రతిపక్షంలో కూర్చొన్నారు. చర్లపల్లి జైల్లో 800 మంది లైఫ్ కన్విక్ట్స్ ఉన్నారు. వారు శిక్ష అనుభవిస్తున్నారు. కానీ, 8 , 9 సంవత్సరాలు దాటినా, వారితోబాటు, వారు వారి కుటుంబ సభ్యులు, పిల్లలు, భార్య అందరూ పరోక్షంగా శిక్షని అనుభవిస్తున్నారు. దీనికి సంబంధించినంత వరకు ఇది ఆల్‌రెడీ సెటిలైన ఇస్యూ. కాబట్టి ఎప్పటిలోపు మంత్రి గారు పూర్తి చేస్తారు. వివరంగా తెలియజేయాలి. మోరల్ కన్విక్షన్‌లో కూడా అందరూ జైల్లో సఫరౌతున్నారు. ఈ విషయాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి ఎప్పటి లోపు చర్యలు తీసుకొంటారు. ఆగస్ట్ 15వ తేదీన మీరు విడుదల

చేయండి.  ఇప్పుడైనా మంచి మెసేజ్ ఇవ్వండి.  వారిని విడుదల చేయండి.   ఈ విషయమై మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కొరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి :– అధ్యక్షా, 850 మంది ఖైదీలు చర్లపల్లిలోని హైటెక్ జైల్లో ఉన్నారు.  దీంట్లో రకరకాల నేరాలు చేసిన వారు ఉన్నారు.  పొలిటికల్‌గా పోయిన వారు, దొంగతనం చేసిన వారు, పాకిస్థాన్ ఏజంట్స్ ఇలా రకరకాల నేరాలు చేసిన వార్ని ఒకేదగ్గర ఉంచడం వల్ల వల్ల, అనేక రకాల నష్టాలు జరిగే పరిస్థితి ఉంది.  అలా వివిధ నేరాలకు సంబంధించిన ఖైదీలను సపరేట్‌గా ఉంచినట్లైతే బాగుంటుంది.  ఈ విషయాన్ని కూడా మంత్రిగారు పరిగణలో తీసుకొవాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి :– అధ్యక్షా, ఈ మధ్య కాలంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, మాజీ హోం మంత్రి దేవేందర్‌గౌడ్ గారు, చాలా ఉదారంగా కనిపిస్తున్నారు.  జి.ఓ. నెం 50 ప్రకారం, జైల్లో ఉన్న వారు ఎంతో మానసిక క్షోభకి గురయ్యే పరిస్థితి వచ్చింది.  దీనితో, పది సంవత్సరాలు ఉన్న వారిని విడుదల చేసే పరిస్థితి లేదు. ఎమ్.ఎల్.ఏ రిప్రజంటేషన్ ఇస్తే, పెరోల్ పై కూడా మంత్రి ఎండార్స్ చేసే పరిస్థితి లేదు.  ఒక అధికారే చేసే పరిస్థితి ఉంది.  పెరోల్ సాంక్షన్ చేసే పరిస్థితి లేకుండా చేశారు.  సత్ప్రవర్తన కల్గిన ఖైదీలు ఓపెన్ జైల్లో ఉన్నారు.  మేము స్వయంగా చూశాము.  ఇటువంటి వారిని విడుదల చేయడానికి చర్యలు తీసుకొంటారా?  నేను మంత్రి గార్ని కలిసినప్పుడు కూడా చెప్పడం జరిగింది.  సత్ప్రవర్తన కలిగిన వారు ఇప్పటికే జైలు శిక్ష అనుభవించారు.  వారే కాకుండా పరోక్షంగా వారి భార్య, పిల్లలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. దీర్ఘ కాలంగా శిక్షలు అనుభవిస్తున్న ఖైదీల కేసులను సమీక్షించి, వచ్చే ఆగస్ట్ 15 లోపు వీరిని విడుదల చేయడానికి ప్రభుత్వం ఆలోచించాలి.
ఉ. 10.30

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, సభ్యులు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ప్రకారం చేయడం లేదని చెప్పారు.  కానీ మీరు ఇచ్చిన సూచనలు, సలహాలతో లేక ఇతరత్రా అధికారులు కొన్ని గైడ్‌లైన్స్ చేశారు. ఓపెన్ జైల్‌లో పది సంవత్సరాలుగా వుంటున్న వారిని వదలి వేయాలన్న నిర్ణయం వారు తీసుకోలేదు.  వారు కొన్ని గైడ్‌లైన్స్‌ను నిర్దేశించారు.  ఒక సంవత్సరం ఓపెన్ జైల్‌లో ఉండాలని ఆర్గనైస్డ్ ప్లాన్ అండ్ మర్డరర్స్‌ను వదలి పెట్ట కూడదన్న నిర్ణయం తీసుకున్నారు.  ఆ నిర్ణయం కింద ఒక రెకమెండేషన్ చేయబడింది. దాని ప్రకారం రాష్ట్రం అంతా పరిశీలించినా కేవలం ఐదు లేక ఆరు మంది మాత్రమే ఆ నిర్ణయం అమలు కిందకు రావడం జరిగింది. అలాంటి వా రిని మాత్రమే జైలు నుండి వదల వలసి ఉంది.  గతంలో ప్రభుత్వం చేసినటువంటి గైడ్‌లైన్స్, నిర్ణయించిన విధివిధానాల ద్వారా ఐదు నుంచి పది మంది మాత్రమే ఈ ఉత్తర్వు కిందకు వస్తారు తప్ప మరొకటి కాదు.  కొత్తగా మానవతా దృక్పథంతో గైడ్‌లైన్స్‌ను తిరిగి మార్చే విధంగా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది.  ఎటువంటి గైడ్‌లైన్స్ ఉండాలి? దోషులకు శిక్ష ఎలా ఉండాలి అన్న విషయాలను మానవతా దృక్పథంతో ఆలోచించి ఆ విధంగా పరిశీలించి దోషులను వదలి పెట్టాలి? ఏ పద్ధతిలో ఎవరెవరిని వదలడానికి అవకాశాలున్నాయన్న విషయాలన ప్రభుత్వం తిరిగి పరిశీలిస్తుంది.   అందుకుగాను అన్ని పార్టీల నుంచి గానీ, ప్రజల నుంచి గానీ ప్రభుత్వంపై ,ఆరోపణలు, నిందలు రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.  అందరు ఫ్లోర్ లీడర్స్ నుండి ,అందరు ప్రతినిధుల నుండి సూచనలు, సలహాలను తీసుకుని తిరిగి గైడ్‌లైన్స్ నిర్ణయించి వచ్చే ఆగస్టు 15 వ తేదీ లోగా మానవతా దృక్పథంతో ఈ ప్రభుత్వం కొంత మందిని వదలి పెట్టడానికి నిర్ణయం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ ఎన్. అమర్‌నాధ్ రెడ్డి (పుంగనూరు): అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం చట్టం 1987/ సెక్షన్ 107, సబ్ సెక్షన్ –2 ప్రకారం ఉన్నతాధికారుల నియామకం కోసం నిర్దిష్టమైన మార్గదర్శకాలున్నాయి.  ముఖ్యంగా జె.ఇ.ఓ స్థాయి అధికారుల ఆ

పోస్టులలో నియమించడంలో కొన్ని స్పష్టమైన ఆదేశాలున్నాయి. అటువంటి జె.ఇ.ఓ స్థాయి పోస్టులలో నియామకం జరగాలంటే జాయింట్ కలెక్టర్ కేడర్‌లో గానీ, దానికి సమానమైనటువంటి సర్వీసులలో ఉండే వారిని అంటే ఐఏఎస్ కేడర్‌లో ఉండే వ్యక్తులను నియమించాలి. అయితే జె.ఇ.ఓ స్థాయి అధికారి అంటే తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ భూముల పరిరక్షించడంలో అక్కడ మెజిస్ట్రేరియల్ అధికారులు ఉండాలి. ఈ రోజు టిటిడి పరిస్థితిని చూసినట్లయితే , ఎక్కడో కేంద్ర సర్వీసు శాఖలో గల వ్యక్తులను ఇక్కడికి డెప్యుటేషన్ మీద తీసుకు రావడం, అది కూడా కడప జిల్లా వాస్తవ్యులు ధర్మారెడ్డిని ఇక్కడకు డెప్యుటేషన్‌పై తీసుకు రావడం జరిగింది. ఒక చిత్తూరు జిల్లా వాసిగా ఈ డెప్యుటేషన్ పై తీసుకు రావడాన్ని చూసిన నేను మా వెంకట రమణ స్వామిని కూడా వారు డెప్యుటేషన్ మీద ఎక్కడికైనా బయటకు తీసుకుపోతారని భయపడుతూ ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకు వచ్చాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు : అధ్యక్షా, వారు జె.ఇ.ఓ ను డెప్యుటేషన్ పై నియమించడానికి సంబంధించి ప్రస్తావించారు. ఆదిలాబాద్‌లో జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తున్న వారిని తిరుమల తిరుపతి దేవస్థానానికి న జె.ఇ.ఓగా నియమించడం జరిగింది. వారన్నట్లు ఏదో ఢిల్లీ నుంచి వచ్చిన అతను కాదు. ఆదిలాబాద్ నుంచి తీసుకు వచ్చిన ఐఏఎస్ అధికారినే అక్కడ జె.ఇ.ఓని నియమించడం జరిగింది. ఎందుకంటే లా అండ్ ఎక్విజేషన్ వగైరా వగైరాలున్నాయి. ఈ దేవుణ్ణి అక్కడ నుంచీ ఎక్కడికీ పంపము. దేవుణ్ణి రక్షిస్తాం . బాధపడకండి.

( అంతరాయం )

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు : ఇదివరకు వేసిన అతను జె.సి ఉన్నారు. ఇప్పుడు ఉన్నతను కొత్తతను.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : పాయింట్ నోట్ చేసుకున్నారు. ఇంకా ఏమైనా ఇన్ఫర్మేషన్ ఉంటే పాసాన్ చేయండి. రెలెవెంట్ ఇన్ఫర్మేషన్ అయితే పంపించండి.

శ్రీ పి. రామయ్య : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం .హోం మినిస్టర్ గారు ఉండాలి. సి.ఎమ్. గారు కూడా ఉన్నారు.

అల్లాపూర్ గ్రామం, నారాయణ్ ఖేడ్ మండలం, మెదక్ జిల్లాలో మొన్న గోవింద రెడ్డి అనే అతనిని ఎవరో గుర్తు తెలియని వారు హత్య చేశారు. ఆ హత్యను ఆ గ్రామంలోని ఇద్దరు దళితులు చేశారని అక్కడి పెత్తందారులు దళితులపై కేసులు బనాయించారు. ఆ దళితులపై బనాయించబడిన కేసును విచారించడానికి ఎమ్.ఆర్.ఓ అక్కడికి వెళితే, విచారణ జరిగితే వాస్తవాలు బయటపడతాయని వారిని అక్కడికి రానీయకుండా ఆ గ్రామంలోని అగ్రవర్ణాల వారు అడ్డుకుంటున్నారు. ఆర్.డి.ఓ ను ఘెరావ్ చేశారు. అక్రమంగా దళితులపై ఈ హత్యా కేసును మోపారని, ఆ కేసు వాస్తవం కాదని ప్రభుత్వం గమనించింది.

ఈ కేసును దళితులపై మోపడానికి ఒక నేపథ్యం ఉంది. తుకారాం అనే ఇంటర్మీడియట్ విద్యార్థి , గత నెల అంటే జూన్ నెల, 20 వ తేదీన హనుమాన్ దేవాలయంలో ప్రవేశించి పూజ చేసుకుని, కొబ్బరి కాయ కొట్టాడు. ' ఔరా! ఒక దళితుడు వచ్చి ఈ దేవాలయాన్ని అపవిత్రం చేస్తాడా ! ' అని ఆ గ్రామంలోని అగ్ర వర్ణాల పెత్తందారులు అంతా కలిసి పల్లెనంతా తీసుకువచ్చి, దళితులను తీసుకు వచ్చి వారి కాళ్లు మొక్కవలసిందిగా చెప్పారు. అయితే దళిత విద్యార్థి ఆ విధంగా వారి కాళ్లు మొక్కడానికి

నిరాకరించాడు. కానీ ఆ విద్యార్థి తల్లిదండ్రులు తమ కొడుకు బదులు తాము వాళ్ల కాళ్లు మొక్కుతామన్నారు. వాళ్లు మొక్కారు. ఈ విషయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు వినాలి.

మిష్టర్ స్పీకర్ : వారు నోట్ చేసుకుంటున్నారు.

శ్రీ పి. రామయ్య : అధ్యక్షా, దళిత విద్యార్థి తల్లిదండ్రులు కాళ్లు మొక్కారు. అయినప్పటికీ పెత్తందారుల ఆగ్రహం చల్లారలేదు. అందువల్ల ఆ దళితులను గ్రామ బహిష్కరణ చేశారు. దానిని వారు ఉల్లంఘించినట్లయితే 500 రూపాయల జుర్మానా విధిస్తామనీ, చెప్పు దెబ్బలు కొడతామని చెప్పారు. అంతేకాకుండా ఆ గ్రామంలో ఎవరూ వారిని పనికి పిలువ కూడదని చెప్పారు. అలాగే , ముగ్గురు పాలేర్లను పనినుంచి తొలగించారు. ఈ విధంగా అక్కడ జరిగితే ' రాష్ట్ర కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ' ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వచ్చింది. వెంటనే అధికారులు అక్కడికి వెళ్లారు. వారు చెప్పింది వాస్తవమని తెలిసి 20 మందిని అరెస్టు చేశారు. దళితుల మీద అక్రమంగా కేసులు బనాయించారన్న విషయం అందరికీ తెలుసు. కనుక దళితులపై బనాయించబడిన కేసులను ఉపసంహరించాలి. హత్య చేసినది ఎవరు? నేరస్తులు ఎవరు అన్న దానిని విచారించి, వారిని పట్టుకోవచ్చు, అరెస్టు చేయవచ్చు. కానీ అక్కడి పెత్తం దారులు దళితులపై పగ తీర్చుకోవడం కోసం ఈ విధంగా దళితులను అరెస్ట్ చేశారు. అంతే కాదు ఆ సంఘానికి రాష్ట్ర నాయకుడుగా ఉన్న మల్లేష్ , జిల్లా నాయకుడు, కార్యదర్శి ముప్పారం ప్రకాశం వీళ్లిద్దరూ అక్కడ గ్రామంలో విచారణ చేద్దామని , తాము దర్యాప్తు చేసి వాస్తవాలను తెలుసుకుందామని అక్కడికి వెళితే ఆ నాయకులిద్దరినీ కూడా అక్కడ అరెస్ట్ చేయడం ఇదెక్కడి న్యాయమండీ?

దళితులపై రాష్ట్రంలో జరిగే దుర్మార్గాలు, దాడులు, అత్యాచారాలు తమకు తెలియనిది కాదు. ఇదంతా గతంలో శాసన సభ మూడున్నర గంటలపాటు చర్చించి ' పున్నయ్య కమిషన్ ను వేయడానికి ఆ చర్చ ఉపయోగపడింది. తర్వాత వా స్తవా లు ఏమి చెప్పినా ' పున్నయ్య కమిషన్' విచారించి రిపోర్ట్ ఇచ్చింది. వాస్తవాలు తేలిన తర్వాత వాటిని అమలు జరపడానికి సిఫార్సులు చేస్తూ ప్రభుత్వం 18 జి.ఓ.లను జారీ చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ఆ జి.ఓ.లను ఇంతవరకు అమలు జరిపిన పాపానపోలేదు. ఇప్పుడు రెగ్యులర్ కమిషన్ కూడా ఉంది. దళితులంటే అంత హేళనగా, చులకనగా చూస్తుంటే అధికారులు ఏమిచేస్తున్నారని, ఆ జి.ఓ.లు, ఉత్తర్వులు ఎందుకని, అధికారులు ఏమి చేస్తున్నారు అని, ఆ కమిషన్లు ఏమిచేస్తున్నాయని నేను అడుగుతున్నాను. వాటిని గమనించి ఆ ఇద్దరు నాయకులను విడుదలచేయాలి. హత్య కేసును విచారించి, నిజాలు తెలుసుకుని , దళితులపై పెట్టబడిన కేసులను తొలగించాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఉ.10.40

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నాకు పూర్తిగా తెలుసు. అల్లూరు గ్రామం, నారాయణఖేడ్ మండలం, మెదక్ జిల్లా, 22 మందిని అరెస్టు చేశాము. ప్రతి రోజు పేపర్లో ఇటువంటి విషయాలు వస్తే తగు ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తున్నాము. దయచేసి గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. ఈ విషయాన్ని నోట్ చేసుకున్నాను, తగు సమాచారం పంపిస్తాను.

మిష్టర్ స్పీకర్: మూడు రోజులో సమాధానం పంపుతానని మంత్రిగారు చెప్పారు.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను, వారికి సమాచారం పంపిస్తాను.

శ్రీ సి.హెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెరిగి 100 శాతం ఉత్తీర్ణత వస్తుంది. 10వ తరగతి వరకు ఉన్న గురుకుల పాఠశాలలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని ప్రతిపాదనలు జిల్లా కలెక్టరు ద్వారా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విభాగానికి వచ్చాయి, పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సంవత్సరం అకడమిక్ సంవత్సరం ప్రారంభమై ఇప్పటికే నెల రోజులు గడుస్తుంది, తక్షణమే ప్రతిపాదనలను మంజూరు చేసి ఎస్.సి., బి.సి. పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలి. కరీంనగర్ జిల్లాలో కొహెడా, మంథని సంబంధించి అన్నీ సౌకర్యాలు ఉన్నాయి. అక్కడ తక్షణమే అప్‌గ్రేడేషన్ ఉత్తర్వు మంజూరు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇంటర్మీడియట్ వరకు ఉన్న గురుకుల పాఠలాలను జిల్లాకు ఒకటి చొప్పున డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మెస్ చార్జీస్‌కు సంబంధించి కూడా నవోదయ పాఠశాలల్లో 25 రూపాయలు ఇస్తున్నారు, గురుకుల పాఠశాలల్లో 10.16 పైసలు ఇస్తున్నారు. దీనిని కూడా పెంచే దానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని, నాణ్యమైన మంచి ఫుడ్ ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ గురుకుల పాఠశాలల్లో 120 ప్రిన్సిపాల్ పోస్టులు, 3200 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

**SRI AKBARUDDIN OWAISI**(Chandrayanagutta)**:** Speaker sir, yesterday the Union Minister for Home had issued a statement in the press conference stating that POTA will be finished by bringing a Bill in the session to be commenced from 5th July, 2004. I would like to submit that the Congress led government at the centre is adopting one stand and the Congress government in our state is adopting another stand. What has happened in Anis Mohinuddin case? A meeting was called for by the Home Minister, an assurance was given stating that POTA case will not be put on Anis Mohinuddin. Inspite of that POTA case was booked against him. An assurance was given that he can apply for bail and the government will not oppose. Inspite of that not only the government opposed the bail plea but they have also asked for fifteen more days of police custody. The Home Minister said that he will be remanded for judicial custody but it was not done. The police took him initially for five days custody and now the state government said that the police is filing a petition in the court requesting the court to accord permission to take the accused to Gujarat for conducting Narco Analysis Test. Every body knows about the administration in Gujarat and the feelings in Gujarat. People also know as to how the police in Gujarat are reacting. My question is that does the M.L.A. enjoy the privilege or not? The Minister gives an assurance to the legislature stating that POTA will not be booked against him. Answer was given by the Hon'ble Chief Minister that it was done by the previous government. The previous government has done so many mistakes and that is why people have imposed faith and confidence in the congress government. How can the congress government escape saying that it is done by the previous government? The PWG sympathizers are booked under POTA. Our Chief Minister is a doctor by profession.

میں آپ سے یہ پوچھنا چاہتا ہوں کہ آخر ہمکو کب انصاف ملے گا ۔ انصاف ملے گا یا نہیں ملے گا۔ ہم پر ظلم کس طریقہ سے کیا جارہا ہے۔ ہم یہ سمجھ رہے تھے کہ کانگریس حکومت آنے کے بعد یہ ظلم کا سلسلہ ختم ہوجائے گا لیکن ابھی تک یہ سلسلہ جاری ہے۔ منسٹر صاحب تیقن دینے کے باوجود بھی انیس محی الدین پر پوٹا لگا دیا گیا۔ ہمیں یہ معلوم ہوا ہیکہ اس لڑکے نارکو انالیسس ٹسٹ کروانے کیلئے گجرات لے جانے والے ہیں جبکہ انیس محی الدین کو لائی ڈیٹکٹر کے ذریعہ جانچ کی گئی ۔ آخر یہ ظلم کا سلسلہ کب ختم ہوگا ؟

محترم اسپیکر صاحب ۔ آپ جو بات کررہے ہیں زیرو اوور میں اسکا مکمل جواب نہیں آیگا ۔ آپ تشریف رکھیئے۔

جناب اکبر الدین اویسی۔ پوٹا کو Review کرنے کی ضرورت ہے ۔ اب تک کتنے مسلمانوں کو پوٹا میں ملوث کیا گیا اور کتنے لوگوں پر سے پوٹا نکالا گیا ۔ اب تک ہمیں کوئی انصاف نہیں ملا ۔ افسوس کی بات ہیکہ کانگریس ہمارے ساتھ صرف ہمدردیوں کی بات کرتی ہے

---

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఈ విషయం నాకు రిప్రజంట్ చేసినారు. ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. పోటో విషయంలో నేను పరిశీలిస్తున్నాను. పోటో పెట్టకుండా ఏర్పాటు చేస్తాను. మిగతా విషయాల్లో సాధ్యమైనంత త్వరగా అతన్ని రిమాండ్ నుంచి వదిలివేయడానికి కూడా ఏర్పాటు చేస్తాను.

**MR. SPEAKER:** You have got the reply in zero hour. The Minister said that POTA will not be applied and other issues will be taken care.

**(Interruptions from Sri Akbaruddin Owaisi)**

The Minister was categorical. This is zero hour. I cannot help you more than this.
This is zero hour, you cannot argue like this.

**(Interruptions)**

جناب اسپیکر صاحب ۔ اگر آپ تفصیلی جواب چاہتے ہیں تو دوسرے فارم میں آیئے ۔

جناب اکبر الدین اویسی صاحب۔ ہوم منسٹر صاحب سے ملے ' چیف منسٹر صاحب سے ملے انہوں نے یہ تیقن دیا کہ اس لڑکے پر پوٹا نہیں لگایا جائے گا ۔

جناب اسپیکر صاحب ۔ آپ منسٹر صاحب کے چیمبر میں جاکر بات کیجئے ۔

جناب اکبرالدین اویسی ۔ ہم چار مرتبہ منسٹر صاحب سے ملے اور چیف منسٹر صاحب سے ملے اور ہمیں یہ تیقن دیا گیا ہیکہ اس لڑکے پر پوٹا نہیں لگایا جائے گا ۔ آپ منسٹر صاحب کو کہئے کہ وہ اس ایوان میں جواب دیں ۔ نارکو ٹسٹ کرانے کیلئے گجرات لیجانے کی وجہ کیا ہے ۔ آپکو معلوم ہیکہ گجرات کی پولیس کیسی ہے ۔ تو اس سے صاف اندازہ ہوتا ہیکہ آپکی حکومت میں اور مودی کی حکومت میں کوئی فرق نہیں رہا وہاں پر بھی مسلمانوں پر ظلم چلتا رہا اور یہاں پر بھی کانگریس کی حکومت میں مسلمانوں پر ظلم ہو رہاہے ۔ پھر اب انصاف کہاں ملے گا ۔

جناب اسپیکر صاحب ۔ آپ کسی اور فارم میں آیئے میں ضرور آپکو بات کرنے کاموقع دونگا ۔

جناب اکبر الدین صاحب ۔ منسٹر صاحب ایوان کو mislead کر رہے ہیں ۔ منسٹر صاحب نے کہاکہ اس لڑکے پر پوٹا نہیں لگایا جائے گا لیکن پولیس نے اس لڑکے پر پوٹا لگا دیا جسکے کاغذات میرے ہاتھ میں موجود ہے۔ منسٹر صاحب غیر ضروری ایوان کو گمراہ کررہے ہیں۔

---

మిష్టర్ స్పీకర్: మినిష్టర్‌గారూ, వారందరి సభ్యులనూ పిలిపించి మాట్లాడండి.

శ్రీ కె. జానారెడ్డి: అలాగే చేస్తాను.

(అంతరాయం)

جناب اکبر الدین اویسی ۔ ہوم منسٹر صاحب اس ایوان میں تیقن دیئے تھے کہ انیس محی الدین پر پوٹا نہیں لگا جائے گا اور انہوں نے اپنے چیمبر میں بلوا کر یہی کہاتھا کہ اس لڑکے پر پوٹا نہیں لگایا جائے اور ایک منسٹر محمد شبیر علی بھی اس میٹنگ میں موجود تھے انہوں نے بھی اخبارات میں یہ اطلاع دی کہ اس لڑکے پر پوٹا نہیں لگایا جائے گا۔

---

محترم اسپیکر صاحب ۔ زیرو اوور میں اس سے زیادہ موقع نہیں دے سکتا اگر آپ منسٹر صاحب سے تفصیلی جولب چاہتے ہیں تو اس مسئلہ کو دیگر قواعد کہ تحت اٹھایئے میں ضرور آپکو وقت دوں گا ۔

---

**جناب اکبر الدین صاحب ۔ آخر اس لڑکے کو گجرات لے جانے کی کیا ضرورت ہے ۔**

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, సభ్యులందరినీ పిలిచి గతంలోనే మాట్లాడాను, తెలియచేసాను. అయినప్పటికీ సభ్యులు ఇన్‌సిస్ట్ చేస్తున్నారు. కేసుయొక్క తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మరొక్కసారి సభ్యులకు వివరిస్తాను. ఇప్పటివరకు పోటా అప్లై చేసి ఉండలేదు. పోటా క్రింద ఇప్పటివరకు తీసుకుని ఉండలేదు. అధ్యక్షా, పోటా అప్లై చేయటానికి గవర్నమెంట్‌నుండి పర్మిషన్ కావాలి. ఒకవేళ ప్రపోజల్ వారు అడిగి ఉంటారు. నేను పర్మిషన్ ఇవ్వలేదు. I have to think about it. పోటా ఇప్పటివరకు అప్లై చేయలేదు. Investigation is under process. ఇన్‌వెస్టిగేషన్ అయిన తరువాత అప్లై చేయాలా, వద్దా అనేది పరిశీలిస్తాను, తగిన సమయంలో తెలియచేస్తాను.

**(అంతరాయం)**

At this stage members belonging to MIM party rushed to the podium.

جناب اسپیکر صاحب ۔ میں معافی چاہتا ہوں آپ procedure کے مطابق آپ اس مسئلہ کو اٹھایئے اور اپنے سیٹوں پر بیٹھ جایئے۔

جناب سید احمد پاشاہ قادری ۔ اس لڑکے پر پولیس جھوٹے الزامات لگا رہی ہے ۔

جناب ممتاز احمد خان صاحب ۔ پولیس اس لڑکے پر جھوٹے الزامات لگا رہی ہے اور میں حکومت سے پوچھنا چاہتا ہوں آخر اس لڑکے کو گجرات لیجانے کی وجہ کیا ہے ۔

جناب اسپیکر ۔ اس سے زیادہ میں آپ کی مدد نہیں کرسکتا آپ لوگ جایئے اور اپنی سیٹوں پر بیٹھ جایئے ۔

جناب اسپیکر صاحب ۔ میں معافی چاہتا ہوں آپ procedure کے مطابق آپ اس مسئلہ کو اٹھایئے اور اپنے سیٹوں پر بیٹھ جایئے۔

جناب سید احمد پاشاہ قادری ۔ اس لڑکے پر پولیس جھوٹے الزامات لگا رہی ہے ۔

جناب ممتاز احمد خان صاحب ۔ پولیس اس لڑکے پر جھوٹے الزامات لگا رہی ہے اور میں حکومت سے پوچھنا چاہتا ہوں آخر اس لڑکے کو گجرات لیجانے کی وجہ کیا ہے ۔

جناب اسپیکر ۔ اس سے زیادہ میں آپ کی مدد نہیں کرسکتا آپ لوگ جایئے اور اپنی سیٹوں پر بیٹھ جایئے ۔

ఉ. 11.00

(మజ్లిస్ సభ్యులు పోటా చట్టంకింద తమ పార్టీ కార్యకర్తను ఎందుకు అక్రమంగా అరెస్ట్ చేశారో ప్రభుత్వం చెప్పాలనికోరుతూ అధ్యక్ష స్థానం వద్దకు వెళ్లి పట్టుపట్టసాగారు)

جناب اکبرالدین اویسی ۔ اس لڑکے کو گجرات لیجانے کی کیا ضرورت ہے ۔ آپ بولنے کے باوجود پولیس اس پوٹا لگاتی ہے ۔ تو آپکی کانگریس حکومت اور گجرات کی مودی حکومت میں کوئی فرق نہیں رہا ۔

جناب اسپیکر صاحب ۔ آخر اس لڑکے کے ساتھ کیا معاملہ کرنے والے ہیں ۔ گجرات کو کیوں لیجانے چاہتے ہیں ۔

బి.నారాయణ రెడ్డిః అధ్యక్షా, ఇది వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారికి సంబంధించిన విషయం.........

جناب سید احمد پاشاہ قادری ۔ اس لڑکے کو گجرات لے جا رہے ہیں۔ بچے کی زندگی کا سوال ہے۔ آخر اس بچہ کا قصور کیا ہے ۔ کیوں اسکو سزا دی جا رہی ہے ۔

جناب اسپیکر صاحب ۔ زیرو اوور پر چرچہ کرنے کی بات ٹھیک نہیں ہے آپ دوسرے فارم پر آیئے میں وقت دونگا ۔

---

శ్రీ బి.నారాయణ రెడ్డిఃఅధ్యక్షా, మా అనంతపురంలో వున్నటువంటి వైద్య కళాశాలలో గత మూడేళ్లుగా సరియైన వసతులు లేవు. అదేవిధంగా దాదాపు 74 మంది డాక్టర్ల పోస్టులు ఖాళీగా వున్నందువల్లఅక్కడ ప్రజలకు సరియైన వైద్య సౌకర్యాలు అందడం లేదు. దాదాపుగా గత మూడేళ్ల నుండి అక్కడ సరియైన వసతులు లేకపోవడం వల్లనూ అదేవిధంగా తగిన డాక్టర్లు లేకపోవడం వల్లనూ ప్రజలకు సరియైన వైద్యం అందడం లేదు. అక్కడ సరియైనవసతులు లేవన్న కారణం చేత వంద మెడికల్ సీట్లను కేన్సిల్ చేయబోతున్నారని వార్తాపత్రికలలో రాయడం జరిగింది. అదేమాదిరిగా

جناب سید احمد پاشاہ قادری ۔ اس لڑکے کو گجرات لے جا رہے ہیں۔ بچے کی زندگی کا سوال ہے۔ آخر اس بچہ کا قصور کیا ہے ۔ کیوں اسکو سزا دی جا رہی ہے ۔

جناب اسپیکر صاحب ۔ زیرو اوور پر چرچہ کرنے کی بات ٹھیک نہیں ہے آپ دوسرے فارم پر آیئے میں وقت دونگا ۔

---

శ్రీ బి. నారాయణ రెడ్డిః అధ్యక్షా మా అనంతపురం మెడికల్ కాలేజీలో తగిన వసతి సౌకర్యాలు లేనందువల్లనే అక్కడి మెడికల్ కళాశాలలలో వున్న వంద సీట్లను ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ వారు క్యాన్సిల్ చేయబోతున్నట్లు వార్తా పత్రికలలో వచ్చింది. అదేమాదిరిగా సరియైన వసతులు లేవన్న కారణం చేత రాష్ట్రంలోని కర్నూలు మెడికల్ కాలేజీలో 20 సీట్లు, గుంటూరు మెడికల్ కాలేజీలో 20 సీట్లు, కాకినాడ మెడికల్ అదేవిధంగా కర్నూలు మెడికల్ కాలేజీలో 20 సీట్లు, వరంగల్ మెడికల్ కాలేజీలో 20 సీట్లుమరియు తిరుపతి వైద్య కళాశాలలో 50 సీట్ల చొప్పున మొత్తం 230 సీట్లను, అదేవిధంగా ప్రయివేట్ మెడికల్ కాలేజీల్లోని దాదాపు 700 సీట్లను కలిపి మొత్తం దాదాపు వెయ్యి సీట్లను ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ వారు రద్దు చేయబోతున్నట్లు పేపర్లలో న్యూస్ రావడం జరిగింది. ఆయా మెడికల్ కాలేజీల్లో అవసరమైన వసతులు కల్పించేలా తగిన చర్యలు తీసుకోవడంలో గత ప్రభుత్వం శ్రద్ధ వహించకపోవడం వల్లనే మన రాష్ట్రంలో వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు దాదాపు వెయ్యి సీట్లను కోల్పోయే దురవస్థ ఏర్పడింది.

ఉ.11.10

ఇప్పుడున్నటువంటి మంత్రివర్యులు తప్పకుండా ఏవైతే మన రాష్ట్రానికి వచ్చే సీట్లున్నాయో వాటిని తప్పకుండా తేవడానికి , లేనటువంటి వసతులను తప్పకుండా కల్పిస్తామనే హామీ మెడికల్ కౌన్సిల్‌కు ఇచ్చి సఫలీకృతం కావాలి. అనంతపూర్‌లో మెడికల్ కాలేజీ కోసం ప్రైవేటు పరంగా డబ్బులు వసూలు చేసి రెండు బిల్డింగులు కట్టారు. ఆ బిల్డింగులు ప్రభుత్వానికి ఇవ్వడానికి రెడీగా వున్నాయి. కావున అక్కడ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ మరియు ఐ ఇనిస్టిట్యూట్‌లను ఏర్పాటు చేసి , మన రాష్ట్రానికి సంబంధించిన సీట్లు ఏమాత్రం తగ్గకుండా, వసతులన్నీ కల్పించి, డాక్టర్స్‌ను ఏర్పాటు చేయాలి. అనంతపూర్‌లో 74 మంది డాక్టర్లు తక్కువగా వున్నారు. మిగిలిన హాస్పిటల్స్‌లో కూడా తక్కువగా వున్నారు. ప్రమోషన్స్ ఇవ్వడానికి అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదు. వేకన్సీలున్న చోట పోస్టింగ్స్ ఇచ్చి, మనం నష్టపోయిన సీట్లను తప్పకుండా మెడికల్ కౌన్సిల్ ద్వారా తీసుకరావడానికి సంపూర్ణంగా ప్రభుత్వం ప్రయత్నం చేసి సఫలీకృతం కావాలని, విద్యార్థులకు కావలసిన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు తప్పకుండా చర్యలు తీసుకోవాలి. అనంతపూర్‌లో డాక్ట

ర్లను ఎపాయింట్ చేయడమే గాకుండా, క్యాన్సిల్ అయిన వంద సీట్లను మళ్లీ తీసుకరావడానికి ముఖ్యమంత్రిగారు తప్పకుండా చర్యలు తీసుకుని ఫలితాలు ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, తగిన చర్యలు తీసుకుని వారికి తెలియ జేస్తాం .

శ్రీ పి. గురునాథరెడ్డి (కొడంగల్) : అధ్యక్షా, గాజువాక మున్సిపాలిటిలో కనికి రిజర్వాయర్‌కు సంబంధించి ఒక మేజర్ వాటర్ స్కీమును దాదాపు 1999 లో రూ. 5కోట్లు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగింది. కేవలం మున్సిపాలిటీ నిధులతోటే ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. మాకు నీళ్లు ఇవ్వాలని అప్పుడున్న ప్రభుత్వాన్ని కోరితే, సుమారు ఐదు సంవత్సరాల తర్వాత – విశాఖ డిస్ట్రిక్ట్‌లో గల లోకల్ మున్సిపాలిటీలకు ఏలేరు రిజర్వాయర్ నుంచి రెండు టిఎంసిల నీరు ఇవ్వాలని చెబుతూ 23.3.2002 నాడు జీ.ఓ .నెం .32 ను జారీ చేశారు. ఇప్పటి వరకు కూడా ఆ జీ.ఓ. ఇంప్లిమెంటు కాలేదు. తర్వాత మళ్లీ మేము దాని మీద రూ. 5కోట్లు ఖర్చు పెట్టాం . రూ. 50 లక్షల మేరకు కరెంటు బిల్స్ కట్టామని ప్రభుత్వానికి మళ్లీ లెటర్ వ్రాశాం . మళ్లీ 26.4.2002 నాడు జీ.ఓ. నెం . 78 ను రిలీజ్ చేసి స్టీల్ ప్లాంటు నుంచి నీరు ఇస్తే మాకు అభ్యంతరం లేదని చెప్పారు. స్టీలు పాంటుకు 45 ఎంజిడి ల నీరు ఇవ్వవలసిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం 39 ఎంజిడి లు మాత్రమే ఇస్తోంది కావున మేము ఇవ్వలేమని స్టీలు ప్లాంటు వాళ్లు చెప్పడం జరిగింది. గాజువాక మున్సిపాలిటీలో గ్రౌండ్ వాటర్ కూడా పొల్యూట్ అయిన పరిస్థితులున్నాయి. దయచేసి గాజువాక మున్సిపాలిటీకి వెంటనే రెండు ఎంజిడి ల నీరు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : సార్, వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, దానికి సంబంధించి వారికి జవాబు వ్రాయిస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం వెంటనే హైదరాబాదు నగరానికి సంబంధించి చిన్నచిన్న బోట్స్‌ను యుద్ధ ప్రాతిప దికన కొనవలసిన అవసరం వుంది. అలాగే గజ ఈతగాళ్లను కూడా తాత్కాలిక పద్ధతిన రిక్రూట్ చేయవలసిన అవసరం వుంది. వర్షం వస్తే హైదరాబాదులో రోడ్లన్నీ జలమయం అయిపోతున్నాయి. మొన్న ముఖ్యమంత్రిగారు హైదరాబాదులో టూర్ చేసినపుడు, వారి కారు నీటిలో చిక్కుకుని కార్యక్రమానికి ఆలస్యంగా వచ్చినట్లు వారే స్వయంగా చెప్పారు. హైదరాబాదు నగరాన్ని వరదల నుంచి ఆదుకోవడానికి సరైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదు, అలాగే సికింద్రాబాదు ఈ జంట నగరాలలో వర్షా కాలంలో జనం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో, ఎక్కడైతే సరైన ప్లానింగ్ లేకుండా వుండే స్లమ్స్ వున్నాయో అక్కడ వర్షం వస్తే ఇళ్లలోకి నీరు వెళ్లి వందలాది ఇళ్లు జలమయం అయిపోతున్నాయి. అలాగే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. వర్షం వచ్చిన రోజు నగరంలో ట్రాఫిక్ జామ్ అయిపోయిన నగర పౌరులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మీలాంటి పెద్దవాళ్లు ఎక్కడికైనా వెళ్లేటపుడు ప్లాన్ చేసుకుని టైమ్ ప్రకారం వెళుతుంటారు, అలాంటపుడు ట్రాఫిక్ జామ్ వల్ల ఇబ్బంది ఏర్పడుతోంది. వర్షాలు వస్తే గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది. వెహికిల్స్ ఎక్కడివి అక్కడ ఆగిపోతున్నాయి. స్కూల్స్‌కు వెళ్లే చిన్న పిల్లలు, అలాగే ఆయా ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగస్తులు వర్షం వస్తే ఇక వాళ్లు పడే అవస్త వర్ణణాతీతం . స్కూల్ నుంచి ఇంటికి, ఇంటి నుంచి స్కూల్‌కు పెద్దపెద్ద బ్యాగులు వేసుకుని వెళ్లే చిన్న పిల్లలు – యుద్ధ రంగంలో పోరాటం చేసి వస్తున్నట్లుగా నానా ఇబ్బందులు పడు తున్నారు. అదే విధంగా ఉద్యోగస్తులు కూడా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ట్యాంక్‌బండ్ నుంచి అంబర్‌పేట వరకు మూసీ రివర్‌కు రీటెయినింగ్ వాల్ లేకపోవడం వల్ల 2000 సంవత్సరంలో వచ్చినపుడు వందలాది ఇళ్లు కూలిపోవడం జరిగింది. ఎంతో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. ఈ రీటెయినింగ్ వాల్‌ను నిర్మిస్తామని ప్రభుత్వం చెప్పింది, కాని ఈరోజు వరకు నిర్మించ లేదు. వేలాది ఇళ్లు నీటిలో మునిగి పోయాయి. 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డ్రెయిన వాటర్ సిస్టం ఈనాటి

పరిస్థితులకు అనుగుణంగా లేదు. ఈరోజు జనాభా పెరిగింది, నగరంలో అపార్ట్‌మెంట్లు పెరిగాయి, కాని ఈ డ్రెయిన్ సిస్టం బాగు పడలేదు. వర్షం వస్తే ఈనాడు అసెంబ్లీ నుంచి ఓల్డ్ ఎంఎల్‌ఏ క్వార్టర్స్‌కు ఏ ఒక్క ఎంఎల్‌ఏ కూడా పోలేని పరిస్థితి వుంది. ప్రభుత్వం వెంటనే ఈ డ్రెయిన్ సిస్టం గురించి ఆలోచించాలి. వర్షం వస్తే త్రాగునీరు, డ్రెయినేజీ వాటర్, వరద నీరు ఈ మూడూ కలిసి పోతున్నాయి. దీని వల్ల పాత నగరం, అలాగే మురికి ప్రాంతాల వాసులు ఇబ్బంది పడుతున్నారు. కావున ఈ డ్రెయినేజీ వాటర్ సిస్టం ను ఆధునీకరణ చేయడానికి ప్రభుత్వం ఒక స్పెషల్ ప్యాకేజీని తీసుకుని ఈ ఇబ్బందులను తొల గించాలి. ముఖ్యమంత్రిగారు స్వయంగా ఈ వరద నీటిలో చిక్కుకుని పోయినట్లు పేపర్లలో వచ్చింది(ఈ సందర్భంగా పేపర్ క్లిప్పింగ్స్ చూపించారు) . కావున హైదరాబాదు నగరాన్ని ఈ ఇబ్బందుల నుంచి ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రెయిజ్ చేసిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, దాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం .

• శ్రీ ఎం . సత్యనారాయణ రెడ్డి: అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రిగారన్నారు, ప్రభుత్వం కూడా చెబుతోంది. ఏ సైటులో నైతే ఇప్పుడు పులిచింతల ప్రాజెక్టును కట్టాలని అనుకుంటున్నారో అక్కడ గనుక ప్రాజెక్టు నిర్మాణం జరిగితే విస్తారమైన, అపారమైన సున్నపు రాయి నిక్షేపాలన్నీ కూడా మునిగిపోయే ప్రమాదం వుంది, అలాగే నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద సెటిల్డ్ ఆయకట్టు కూడా మునిగిపోయే ప్రమాదం వుంది.

రెండవదేమంటే, ఈ ప్రపోజ్డ్ సైట్ మరియు నాగార్జున సాగర్ ఈ రెండింటి మధ్యన అదనంగా కృష్ణానదిలోకి పెద్దగా నీరు వచ్చేది లేదు. కావున ప్రపోజ్డ్ సైట్ నుంచి కొంత డౌన్‌సైడ్ కు వెళ్లి ఎక్కడైతే పాలేరు నది మున్నేరు నది కలుస్తుందో దాని తర్వాత ప్రాజెక్ట్ కడితే అదనంగా నీరు వస్తుంది.

(అంతరాయం)

మేము పులిచింతలకు వ్యతిరేకం కాదు. మేము మొదటి నుంచి కూడా చెప్పేదేమంటే, నిత్యం కరువు కాటకాలకు గురయ్యే మహ బూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి చర్యలు తీసుకోమని కోరుతున్నాం . శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగాన్ని , అదే విధంగా భీమా, జూరాల, నెట్టెంపాడు ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి. పులిచింతల ప్రాజెక్టుకు ఏవిధంగానైతే ప్రాధాన్యం ఇచ్చి స్పీడుగా నిర్మిస్తామంటున్నారో, అదే ప్రాధాన్యత ఈ ప్రాజెక్టులకు కూడా ఇవ్వాలని కోరుతున్నాం .

(అంతరాయం)

పులిచింతల కడితే రక్తం పారుతుందని మేము ఎన్నడూ అనలేదు. దయాకర్‌రావు గారు తిప్పి చెబుతున్నారు. రాముడితోక పిప రిండట్లనియె అన్న విధంగా చెప్పకండి. తెలంగాణా ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వకపోతే అడ్డుపడతామని చెప్పిన మాట వాస్తవం . ఈ ప్రభుత్వం తెలంగాణా ప్రాజెక్టులను కూడా ప్రోగ్రాములో చేర్చింది కాబట్టి వేరే వాటికి ఏవిధమైన ప్రాధాన్యం ఇస్తున్నారో వీటికి కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలంటున్నాం . మేము పులించింతలకు వ్యతిరేకమని ఆనాడు అనలేదు, ఈరోజు కూడా అనలేదు. కరువు ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాం .
ఉ.11.20

• An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ సభ్యులు తెలిపిన విషయాలను తప్పనిసరిగా పరిశీలిస్తాము. దీనికి సరైన సమయంలో సమాధానం ఇస్తాము.

MR.SPEAKER: Now tea break for ten minutes.

(The House then adjourned for tea break for ten minutes at 11.21 a.m.)

(The House met at 11.45 A.M of the Clock of the House and Sri C. Narsi Reddy took the Chair.)

## 304 వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము
## ఆప్కాబ్‌లోని కోట్లాది రూపాయల కుంభకోణం గురించి

శ్రీ యస్. ఉదయభాను (జగ్గయ్యపేట): అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఆప్కాబ్‌లో జరిగిన కోట్లాది రూపాయల కుంభకోణాల గురించిన అనేక విషయాలను ఈ సభ ముందు పెట్టదలచాను. ముఖ్యంగా కోఆపరేటివ్ వ్యవస్థను గౌరవనీయులు కీర్తిశేషులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ఆనాటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రైతులకు, రైతు కూలీలకు, గ్రామీణులకు ఆర్థిక స్వావలంబన కొరకు సమాజంలోని వ్యక్తుల పరస్పర ఆర్థిక సహకారం కొరకు ఈ సహకార వ్యవస్థను తన అపారమైన అనుభవంతో ఆనాడు రూపకల్పన చేశారు. ఆనాడు ప్రకాశం పంతులు గారు ఈ వ్యవస్థను ఒక ఉద్యమంలాగా ప్రజలలోకి తీసుకువెళ్లారు. '' రెండు చేతుల కలయిక సహకారం '' అనే గుర్తును రూపకల్పన చేశారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, కాంగ్రెస్ ప్రభుత్వం వున్న కాలంలో సహకార వ్యవస్థ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లింది. 1995లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు సహకార సంస్థ ఎన్నికలు జరిగి రాష్ట్రంలో ఆప్కాబ్ పాలకవర్గం ఏర్పడింది. 1995లో రాష్ట్రంలో వున్న 4,400 సహకార సంఘాలకు ఎన్నికలు జరిగి ఆప్కాబ్ కమిటీ ఏర్పడిన తరువాత దాని కాల పరిమితి మూడు

సంవత్సరాలుగా వుండేది. తిరిగి 1998లో ఆప్కాబ్ కాలపరిమితి అయిపోయినప్పటికి కూడా ఆనాడు వున్న తెలుగు దేశం ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ ద్వారా తిరిగి రెండు సంవత్సరములుపాటు దీని కాలపరిమితిని పెంచింది. మూడు సంవత్సరాల కొరకు ఎన్నుకోబడిన సహకార సంఘాల కాలపరిమితిని ఐదు సంవత్సరాల కాలపరిమితిగా పొడిగిస్తూ ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేసిన సంగతి యావన్మందికీ తెలిసిన విషయమే. ఈ విధంగా సహకార సంస్థను తిరిగి 1998వ సంవత్సరం నుండి 2004 సంవత్సరం ఎన్నికలు జరిగే ముందు వరకు కూడా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఒక జీవోను తీసుకువచ్చి మొత్తం 8 సార్లు ఆ జీవోను విడుదల చేసి సుమారు 10 సంవత్సరములు ఈ సహకార సంస్థను ఆర్డినెన్స్ ద్వారా వెలగబెట్టిన ఆప్కాబ్ ప్రబుద్ధులు జరిపిన అనేక కుంభకోణాలను, సహకార సంఘాలలో రాష్ట్రం యావత్తూ జరిగిన విషయాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక రకాలుగా ఆప్కాబ్‌లో అనేక మోసాలు జరిగాయి. అందులో ముఖ్యంగా రాష్ట్రంలో వున్న 4,400 సహకార సంఘాలలో 1800 సహకార సంఘాల్లో గవర్నమెంట్ ఆడిట్ ప్రకారం 80 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలో వున్న 22 జిల్లాలలో వున్న డిసిసిబిలలో (జిల్లా కోఆపరేటివ్ బ్యాంకులలో ) 17 బ్యాంకులు నష్టాలలో వున్నాయి. ఆప్కాబ్ బైలాస్ ప్రకారం 25 లక్షలకు మించి రుణాలు మంజూరు చేయరాదు. బైలాస్‌ను అతిక్రమించి కోట్లాది రూపాయల రుణాలు ఇచ్చారు. అందులో ముఖ్యంగా ఆప్కాబ్ డబ్బును ఉదాహరణకు కర్నూలు జిల్లాలోని ఆదోనిలో ఒక ప్రమోటర్‌కు రెండు లోన్‌లు ఇచ్చారు.

ఉ.11.50

అధ్యక్షా, వీటి విలువ 5 కోట్లు. రెండు సంవత్సరాలలోనే ఆ కంపెనీ మూత పడింది. దానికి నకిలీ దస్తావేజులు ఇచ్చారు. అదే విధంగా ప్రకాశం జిల్లా చీరాలలో మాస్టర్ పెరల్స్ కంపెనీ, ముత్యాల తయారీకి మూడు కోట్ల యాభై లక్షలు మంజూరు చేసారు. ఆ కంపెనీ కూడా కొద్ది రోజులలోనే మూతపడింది. కర్నూలులో పెట్రో కెమికల్స్‌కు 76 లక్షలు మంజూరు చేసారు, రెండు సంవత్సరాలలోనే ఆ కంపెనీ కూడా మూత పడింది. అదే విధంగా ఖమ్మం జిల్లాలో 15 కోట్ల రూపాయలు గ్రనైట్ సంస్థలకు, మినీ సిమెంట్ కర్మాగారాలకు లోన్స్ మంజూరు చేసారు అది కూడా కృష్ణార్పణం అయింది. దానిలో పది శాతం అప్పు చెల్లించడంలో కూడా విఫలమయ్యారు. రాష్ట్రంలో సహకార సంఘాలలో గ్యాస్ కుంభకోణం ప్రధానమైనది. ఆనాడు ఈ విషయం అన్ని పత్రికలలో కూడా వచ్చింది. 96, 97, 98 సంవత్సరాలలో సూపర్ గ్యాస్ పేరు మీంద సుమారు 38 కోట్ల రూపాయలు ఆప్‌కాబ్ డబ్బును దుర్వినియోగం చేసారు. అదే విధంగా జనతా యాక్సిడెంట్ స్కీమ్‌లో పదహారు కోట్ల రూపాయల యాభై లక్షలు ముప్పై మందిని సంఘసభ్యులుగా చేర్చి సుమారు యాభై శాతం కమీషన్‌ను దండుకున్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఛీఫ్ జనరల్ మేనేజర్‌గా పనిచేసిన సిహెచ్. రామజోగయ్య అనే వ్యక్తి పై అనేక అవకతవకల మీద ఆనాడు కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ మీద రెండు వందల పేజీలతో నివేదికను గత ప్రభుత్వానికి సమర్పించారు. అయినప్పటికీ యాక్షన్ తీసుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైంది. కుంభకోణాలలో ఇంకా కొన్ని ఉన్నాయి. డిపాజిట్స్ కుంభకోణం, ట్రావెలింగ్ కుంభకోణంలో విమాన యానంలో సీతా ట్రావెల్స్ అనేది రికార్డ్స్‌లో చూస్తే అర్థం అవుతుంది. అదే విధంగా అవార్డ్స్ కోసం కృత్రిమంగా డిపాజిట్స్ తీసుకొచ్చారు, కేవలం బ్యాంక్ యొక్క అవార్డ్స్ కోసం డిపాజిన్ వేయకుండానే డిపాజిట్స్ వేసినట్లుగా రికార్డ్స్‌లో చూపించారు. బ్యాంక్‌లో జిల్లా సహకార అధ్యక్షుల ఫోటోలు పెట్టుకొని ఒక కుంభకోణం జరిపారు. ఒక ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ రాష్ట్ర ఆప్‌కాబ్ యం.డిగా ఉన్నప్పుడు వేధింపులు చేసారు. అదే విధంగా నాన్ కాబ్ ఐసిడిపిలో ఒక కుంభకోణం, కంప్యూటర్ కుంభకోణం నాలుగు జిల్లాలలో జరిగింది. ఈ విధంగా నాన్ ఫార్మ్ సెక్టార్‌లో రుణాల మంజూరులో అనేక రకాల కుంభకోణాలు జరుగుతున్నాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి ఉదాహరణకు చెబుతాను. కోట్లాది రూపాయలు కుంభకోణాలలో

సహకార సంఘాల డబ్బు దుర్వినియోగం అయింది. కర్నూలు జిల్లా ఆదోనిలో ప్రమోటర్ ఆధీనంలో ట్రెజరీ న్యూటెక్ అనే కంపెనీకి ఐదు కోట్లు మంజూరు చేసారు. నకిలీ డాక్యుమెంట్స్ చూపించి, స్థిరాస్తుల విలువ ఐదు రెట్లుగా దానికి చూపించారు. ఆ కంపెనీ మూసివేసిన తరువాత నకిలీ డాక్యుమెంట్స్‌తో ఉన్నప్పటికీ దాని మీద ఈనాడు చర్య తీసుకోడంలో ఆప్‌కాబ్ విఫలమై య్యిందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రకాశం జిల్లా చీరాలలో పెరల్స్ కంపెనీకి నకిలీ దస్తావేజులు చూపించి మూడున్నర కోట్లు రుణాలు తీసుకున్నప్పటికీ ఇవాల్టి వరకు డబ్బు కట్టనప్పటికీ వారి మీద ఎటువంటి సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోలేదు. అదే విధంగా కర్నూలు పెట్రో కెమికల్స్, ఇంటిగ్రేటెడ్ స్టోన్ యాక్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌కి 86 లక్షలు వడ్డీతో సహా అయ్యింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘ బ్యాంక్ లిమిటెడ్ , హైదరాబాద్ సీల్డ్ టెండర్స్ వేసారు. ఇది డిప్యూటి రిజిస్ట్రార్ హోదాలో ఓ.ఎస్.డి ఒక కరపత్రం ముద్రించి కర్నూలులో ఆక్షన్ పెట్టారు. స్థిరాస్తి వివరాలు కూడా ఇచ్చారు. అప్పు తీసుకున్న వాటికి వడ్డీతో సహా 86 లక్షలు అయ్యింది. అప్పు కట్టని పక్షంలో స్థరాస్తిని వేలం పెడితే అందులో అతను ఇచ్చిన పది ఎకరాల శ్యూరిటీకి బ్యాంకు ఆవరణలో 14.2.03 నాడు ఆక్షన్ పెడితే పది ఎకరాలకు లక్షా ఇరవై వేలు వచ్చింది. తీసుకున్న రుణాలు 86 లక్షల 14 వేలయితే ఆక్షన్ పెడితే లక్షా అయిదు వేలు వచ్చింది. దీనికి సంబంధించిన ఎవిడెన్స్ కూడా ఉంది. కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేటలో మిని సిమెంట్ ఫ్యాక్టరీకి, కర్నూలు జిల్లా గ్రనైట్ కంపెనీకి కమీషన్‌కి కక్కుర్తి పడి ఆప్‌కాబ్ వారు తమ స్నేహితులకు, పైరవీదారులకు నిధులు మంజూరు చేసి సుమారు 15 కోట్లు నష్టపోయింది. గ్యాస్ కుంభకోణం గురించి ఆనాడు అన్ని పత్రికలలో కూడా వచ్చింది. ఇది ఏడు జిల్లాలలో జరిగింది. 7 డి.సి.సి.బిలలో గ్యాస్ కుంభకోణం జరిగింది. ఆప్‌కాబ్ , 38 కోట్ల రూపాయలు విలువ చేసే రుణాలను మంజూరు చేసిన అతి పెద్ద కుంభకోణంగా పేర్కొనవచ్చు. డి.సి.సి.బి పాలక సభ్యులు, ఉన్నతాధికారులు కొందరు ఆప్‌కాబ్ పరిధిలో కృష్ణా, ప్రకాశం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, రంగారెడ్డి జిల్లాలలో ఈ కుంభకోణంలో భాగస్వాములు కాబడ్డారు. కేంద్ర సహకార సంఘాలలో గ్యాస్ రుణాలు మంజూరు చేసిన తతంగం ఇది. భద్రాద్రి ఎంటర్‌ప్రైజెస్ అనే హైదరాబాద్ వారికి పది కోట్ల రూపాయల విలువ చేసే గ్యాస్‌ను పంపిణి చేయమని సూపర్ గ్యాస్ అనే పేరుతో పంపిణీ చేయాలని వారికి అధికారం ఇచ్చారు. సూపర్ గ్యాస్ లాగనే స్పిక్ జ్యోతి, అంజని అనే కంపెనీలు కూడా ఉన్నాయి. సహకార సంఘ సభ్యులకు అప్పుగా కొన్ని నిధులు మంజూరు చేసారు. సూపర్ గ్యాస్ వారు పన్నెండు కేజీల సిలెండర్‌ను, గ్యాస్ స్టౌను, రెగ్యులేటర్‌ను 2700 రూపాయలుగా నిర్ణయించారు. అదే ప్రైవేట్ గ్యాస్ కంపెనీలు అంటే స్పిక్ జ్యోతి, అంజనీ వారు పదహారు వందలకే ఇస్తామని పేపర్లలో, కరపత్రాల ద్వారా చెప్పారు. పదహారు వందలెక్కడ, రెండు వేల ఏడు వందలు ఎక్కడ? సుమారు 1100 రూపాయలు ఒక సూపర్ గ్యాస్‌కు తేడా వస్తుంది. కంపెనీకి అధికారికంగా పదికోట్ల రూపాయల ఆర్డరును మంజూరు చేసి ఐదు జిల్లాలలో పంపిణీ చేయమని ఆప్‌కాబ్ వారు మంజూరు చేసారు. సుమారు పదకొండు వందల రూపాయలు ఎక్కువగా సూపర్ గ్యాస్ ద్వారా రుణాలు ఎందుకు మంజూరు చేసినటు? దీనిమీద ఎంక్వయిరీ జరిపించాలి. ఇది కోట్లాది రూపాయల కుంభకోణం, ఈనాడు సొసైటీలన్నీ మూత పడ్డాయి. సుమారు 1800 సొసైటీలు నష్టాలలో ఉన్నాయి. కృష్ణా జిల్లాలో సుమారు 18,500 మంది సభ్యులకు సూపర్ గ్యాస్ ద్వారా పదొకొండు వందల రూపాయలు ఎక్కువ రుణాలతో మంజూరు చేసారు. భద్రాద్రి మార్కెటింగ్ సూపర్ గ్యాస్, హైదరాబాద్ వారి మీద వెంటనే విచారణ చేసి దీనికి బాధ్యులైన వారి మీద చర్చలు చేపట్టాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ గ్యాస్ రుణాల మంజూరులో ఇంకొక కుంభకోణం కూడా ఉంది. బినామి పేర్లతో, ఫోర్జరీ సంతకాలతో, నకిలీ అడ్రెస్‌లతో గ్యాస్ రుణాలు మంజూరు చేసి నిధులు దిగమింగారు. రుణాలు చెల్లించమని లబ్ధిదారులకు బ్యాంక్ నోటీసులు పంపిస్తుంటే ఆ అడ్రెస్‌లో వారు లేక నోటీసులు తిరిగి వస్తున్నాయి. ఈ విధంగా గ్యాస్ రుణాల పేరుతో కోట్లాది రూపాయలు, ఏడు జిల్లాలలో రకరకాల గ్యాస్ ఏజెన్సీల పేరుతో మూడు పువ్వులు ఆరు కాయలుగా ఈ తతంగం నడిచింది. జనతా యాక్సిడెంట్ స్కీమ్ ద్వారా 1600 కోట్ల రూపాయలు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియంగా చెల్లించారు. గత నాలుగైదు

సంవత్సరాలుగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులలో రైతులు వ్యవసాయానికి గిట్టుబాటు లేక తెలుగు దేశం ప్రభుత్వ హయాములో ఆత్మహత్యలు చేసుకున్నారు. 97లో ఈ జనతా స్కీమ్ పెట్టడం జరిగింది, అది సుమారు నాలుగు సంవత్సరాల పాటు కొనసాగింది. రాష్ట్రంలో 4610 సహకార సంఘాలు, ముప్పై లక్షల మంది సభ్యులను ఈ స్కీమ్‌లో చేర్చుకున్నారు. ప్రతి సభ్యుడి దగ్గర నుండి ఏడు రూపాయలు కలెక్ట్ చేసి ప్రతి సంవత్సరం రెండు కోట్ల పద లక్షల రూపాయలను ప్రీమియంగా చెల్లించారు. 1997 సంవత్సరంలో దానిని ఏడు రూపాయల నుండి 21 రూపాయికి పెంచి యాభై వేల యాక్సిడెంట్ పాలసీకి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారు. 1999-2000 సంవత్సరం వరకు పన్నెండు వందల కోట్ల రూపాయలను ప్రీమియంగా చెల్లించారు.

మ.12.00

విధంగా 4,610 సంఘాలలో స్కామ్ జరిగింది. కోపరేటివ్ సహకార సంఘాల ద్వారా ఎంతమందికి ఇన్స్యూరెన్స్ ఇచ్చారు? వందలోపు వరకు జనతా ఇన్స్యూరెన్సు ద్వారా సభ్యులకు చెల్లించడం జరిగింది. కమీషన్ ద్వారా ఆప్కాబ్ మేనేజ్‌మెంట్ వారు డబ్బును దుర్వినియోగం చేశారు. వ్యవసాయాధారిత రుణాల అవకతవకలపై విచారించమని , సిహెచ్ రామజోగయ్య కమీషన్ వేయగా , రెండు వేల పేజీల నివేదికను వారు ప్రభుత్వానికి సమర్పించారు. కాంగ్రెసు వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు , ఆనాడు ఉన్న సహకార శాఖా మంత్రి గారు రెండు మాసాలలో నివేదికను బయట పెడతామని చెప్పారు. ఇప్పటి వరకు ఆ నివేదిక ఏమైంది? దానిలో ఎంత పెద్ద కుంబకోణం ఉందో చూడాలని కోరుతున్నాను. ఇప్పటి వరకు ఆ రెండు వేల పేజీల నివేదికను ఎందుకు బయట పెట్టలేదు? దీనిలో కోట్లాది రూపాయల కుంబకోణం జరిగింది. జిల్లా సహకార బ్యాంకుల్లో రైతుల దగ్గర నుండి డిపాజిట్ సేకరించి వారోత్సవాలు, పక్షోత్సవాలు అని ప్రతి ఏటా రైతుల నుండి వందల కోట్ల రూపాయలు సేకరించింది. వాటిని ప్రయివేటు బ్యాంకుల్లో గ్లోబల్‌ట్రస్ట్ లాంటి బ్యాంకుల్లో రు.305 కోట్లు డిపాజిట్ చేశారు. ఈయన తరువాత వచ్చిన వారు కొందరు అధ్యక్షులు గుడ్డిగా ఊరు పేరు లేని బ్యాంకుల్లో నిధులు డిపాజిట్ చేశారు. విశాఖ జిల్లాలో కేంద్ర సహకార బ్యాంకు, సిక్కిం బ్యాంకులో కోట్ల రూపాయలు డిపాజిట్ చేయడం జరిగింది. తరువాత సిక్కిం బ్యాంకు దివాలా తీయడం, డబ్బు దుర్వినియోగం కావడానికి ఒక ఉదాహరణ. సీతా ట్రావెల్స్ ద్వారా ఆప్కాబ్ ఛైర్మన్ దేశ విదేశాలు తిరిగి డబ్బు దుర్వినియోగం చేశారు. రికార్డులు తనిఖీ చేస్తే వాస్తవాలు వెల్లడి అవుతాయి. ఆయన సంవత్సరానికి పదిసార్లు సింగపూర్ వెళ్లారు. ఆప్కాబ్ హెడ్ ఆఫీసు సింగపూర్‌లో ఉందా? ఎక్కడ ఉంది? దీని పైన విచారణ జరిపించాలి.

ఛైర్మన్ః అర్థగంటలో ముగించాలి. బ్రీఫ్‌గా ఉండాలి.

శ్రి ఎస్.ఉదయభానుః అవార్డుల కోసం డిపాజిట్లు ఎక్కువ చేశారు. అవార్డుల కోసం ఆప్కాబ్ వారు బ్యాంకును కొల్లగొట్టారు. జోనల్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి 2001–02లో విచారణ జరిపించి, డిసిసిబి బ్యాంకులో వడ్డీలు చెల్లించి బ్యాంకు నిధులను దుర్వినియోగం చేసినట్టుగా నిర్ధారించి తదుపరి చర్య తీసుకోకుండా అడ్డుకున్నారు. డి.కె. పన్వర్, ఎ.కె.శర్మ, ప్రీతి సూడాన్ మొదలైన ఐఎఎస్ ఆఫీసర్లు ఈ దుర్వినియోగాలను అడ్డుకునేసరికి, ఆప్కాబ్ మేనేజ్‌మెంట్ వారు అప్పటి ముఖ్యమంత్రి గారి వద్ద పలుకుబడి ఉపయోగించి వారిని బదిలీ చేయించారు. డిసిసిబి, ఆప్కాబ్ కార్యాలయాలలో పదోన్నతులలో అవినీతి చోటు చేసుకుంది. ఐసిడిపి క్రింద సుమారు రు.21 కోట్లు మంజూరయ్యాయి. దీనిలో అన్ని సహకార సంఘాలలో క్యాష్ కౌంటర్లు, ఫర్నిచర్స్, గోడౌన్ నిర్మాణాలు, వరికోత మిషన్, జొన్న కోత మిషన్‌లు కొనడం జరిగింది. ఆ మిషన్లు సుమారు 75 శాతం సహకార సంఘాలలో పని చేయడం లేదు. అవి మూలపడిపోయాయి. ఆ విధంగా కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరిగింది. వాటి మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. కంప్యూటర్ల కొనుగోలు.

ఛైర్మన్ః యు మస్ బ్రీఫ్. గంట సేపు మాట్లాడితే ఎలా? అర్థ గంటలో ముగించాలి.

శ్రీ ఎస్.ఉదయభానుః కృష్ణా జిల్లా, పశ్చిమ గోదావరి, చిత్తూరు, నిజామాబాద్ జిల్లాలలో సహకార సంఘాలకు కంప్యూటర్లు కొనుగోలు చేయమని కో ఆప్షన్ టెక్నాలజీస్, హైదరాబాదు వారిని ఎంపిక చేశారు. ఆ విధంగా తే.7.9.01, జి.ఒ. నెం .236 జారీ చేసి, పిఎసి, ఎస్‌టిటి 60/459 తేది. 14.12.01న కో ఆప్షన్ టెక్నాలజీస్, హైదరాబాదు వారు ఈ కుప్యూటర్లను సహకార సంఘాలకు రు.3,45,600లతో ఖరీదు చేయడం జరిగింది. ఏ దేశంలో కాని, ప్రపంచంలో కాని ఒక్క కంప్యూటర్ ఖరీదు రు.3,45,600లు ఉంటుందా?

(ఆ ప్రతిని సభకు చూపించారు.)

కంప్యూటర్ బిల్ అంత ఉంటుందా? సభ్యులంతా కంప్యూటర్లు వాడుతున్నారు. ఏ కంప్యూటర్ ఖరీదు అయినా లక్ష రూపాయల లోపే ఉంటుంది. ఆ కంపెనీ ఈ రేటు ఎందుకు నిర్ణయించిందో ఆలోచించాలి. దీనికి సంబందించి బిల్ కూడా ఇచ్చారు. ఇన్‌వాయిస్ కాపీకూడా ఉంది. దీనికి రు.3,45,600 ఎవరు నిర్దేశించారు? దీనిలో ఎంతమంది చేతులు మారాయి? సుమారు 200 కంప్యూటర్లు కొన్నారు. నాలుగు జిల్లాలలో ఈ కంపెనీ వారు సరఫరా చేశారు. దీనిని అర్వై నెలల్లో రీపేమెంట్ చేయాలి. సుమారు రు.7కోట్లు సహకార సంఘ బ్యాంకులలో రైతుల సొమ్ము దుర్వినియోగం చేశారు. దానికి సంబందించి విచారణ జరిపించాలి.

ఛైర్మన్ః యు కోపరేట్ విత్ ది ఛెయిర్. లేదంటే సభ నడపడం కష్టమవుతుంది. సమాచారం బ్రీఫ్‌గా మాట్లాడాలి.

శ్రీ ఎస్.ఉదయభానుః ఇదెక్కడి న్యాయం? మేము క్వశ్చన్ వేశాము. కోట్లాది రూపాయల సమాచారం బ్రీఫ్‌గా అంటే ఎలా? ఈ విధంగా సుమారు రు.2.5 కోట్లు వ్యవసాయాధారిత రుణాలు బినామి పరిశ్రమలకు పోయిన ప్రభుత్వ కాలంలో మంజూరు అయ్యాయి.
మ 12.10

దీనివల్ల బ్యాంకుకు తీరని నష్టం జరిగింది. దీని మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. మీరు సమయం ఇవ్వడం లేదు. చాలా సమాచారం నా దగ్గర ఉంది. పాయింట్స్ అన్నీ ఇస్తాను. ఇవ్వాళ సహకార శాఖా మంత్రులకు సమర్పించిన వాటి మీద సమగ్రమైన విచారణ జరిపించండి. కోట్లాది రూపాయల దుర్వినియోగం ఆప్కాబ్ మేనేజ్‌మెంట్ ఆనాడు ఉన్న ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా ఈ కుంభకోణాలు మొత్తం అన్నీ జరిగాయి. అసెంబ్లీలో ప్రస్తావించడం కాదు. ఇవన్నీ కూడా సరైన ఎవిడెన్స్ నా దగ్గర ఉంది. దీని మీద విచారణ కమిటీ వేసి ఉన్నతాధికారిని నియమించి సి.ఎస్ లెవల్లో అధికారిని నియమించి సమగ్రమైన విచారణ జరిపించి దాని మీద ఆనాడు ఉన్న మేనేజ్‌మెంట్ మీద విచారణ చేసి ఈ సంఘాల ఆస్థులను కాపాడాలని, ఆనాడు దుర్వినియోగానికి పాల్పడిన వారిని రికార్డు చేయాలని, సంఘాలను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్:- అధ్యక్షా, ఆప్కాబ్ అనేది రైతాంగానికి సంబంధించిన నోడల్ ఏజెన్సీ. నాబార్డ్ నుంచి డిసిసి లకు లోన్స్ ఇచ్చే విధానంలో కాని డిసిసి ల యొక్క పని తీరును పరిశీలించే విషయంలో కాని ఆప్కాబ్ నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది అన్న విషయం మన అందరకు తెలిసిందే. ఇంతకు ముందు గౌరవ సభ్యులు మాట్లాడారు. ఒకసారి మంత్రి యొక్క సమాధానంలో 304 యొక్క హెడ్డింగ్ చూస్తే దానిలో ఒక సెంటెన్స్ చదువుతాను. "Regarding hundreds of crores of rupees of scam in APCOB in the State since 1995" అని ఇచ్చారు. Sanction of loans in benami names

ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. 1995 నుంచి వారు చెప్పినట్లుగా ఇప్పటివరకు ఇచ్చిన లోన్ పరిమాణాన్ని చూస్తే కేవలం 13.84 కోట్లు ఇచ్చారు. వందల కోట్ల రూపాయల స్కామ్ ఎక్కడ జరిగిందీ అని ఆలోచించాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా మంత్రి గారి సమాధానంలో చెప్పారు. దీనిలో ఒక ఎంక్వయిరీ కూడా వేశారు. 51 ఎంక్వయిరీ క్రింద ఎంక్వయిరీ చేసినప్పుడు కొన్ని అంశాల వారీగా సభ ముందు పెట్టారు. నేను గౌరవ మంత్రి గారిని దీని పైన స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అడుగుతున్నాను. గతంలో బోర్డు ఏదైతే ఉన్నదో, అది వీరికి అధికారాలు లేకుండా శాంక్షన్ ఇచ్చాయా? రు.50 లక్షలు అదనంగా ఇచ్చారని వారు చెప్పడం జరిగింది. ఈ రకంగా శాంక్షన్ ఇవ్వడం అన్నది కేవలం 1995 తరువాతే ఇచ్చారా? 1989 నుంచి 1994 లోపల కూడా వారికి ఉన్న పరిమితిలో నుంచి ఎక్సెస్ ఇచ్చిన కేసులు ఏమైనా మీ దగ్గర ఉన్నాయా? ఎందుకంటే మా దగ్గర చాలా ఉదాహరణలు ఉన్నాయి. అంతే కాదు ఇది ప్రధానమైన అంశం. మనం దాని మీద ఒక సీనియర్ ఆఫీసర్ చేత ఎంక్వయిరీ చేయించాలి. అవసరం అయితే 1989 నుంచి 2004 వరకు ఆప్కాబ్‌లో జరిగిన విషయాలు, ఆప్కాబ్ ఇష్యూ చేసిన లోన్స్ అన్నీ కూడా ఎవరైతే లోన్స్ తీసుకున్నారో, వారికి ఎవరెవరు హామీలు ఇచ్చారో, అసలు హామీలు లేకుండా ఆప్కాబ్ లోన్స్ శాంక్షన్ చేశారో వాటిలో అవసరం అయితే సిటింగ్ జడ్జ్‌ని వేశారంటే తెలుగు దేశం పార్టీ వారికి ఎలాంటి అభ్యంతరం లేదు. 1989 నుంచి 2004 వరకు ఆప్కాబ్ ద్వారా ఇవ్వబడిన లోన్స్ ద్వారా సమగ్రమైన విచారణ చేయాలని ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాము. మంత్రి గారి సమాధానంలో ఒక విషయం చెప్పారు. Many units which are in no way connected with the agriculture and allied activities అని చెప్పారు. నేను మంత్రి గారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. అగ్రికల్చర్, నాన్ అగ్రికల్చర్ యాక్టివిటీస్‌కు లోను ఇచ్చే సంప్రదాయం ఏ సంవత్సరం నుంచి మొదలైంది? ఏ సంవత్సరానికి ఈ నాన్ అగ్రకల్చర్ సెక్టార్స్‌కు, ఎలైడ్ సెక్టార్స్‌కు ఆప్కాబ్ ఎప్పటి నుంచి లోన్స్ ఇస్తూ ఉన్నది? కేవలం 1995 నుంచే ఇస్తున్నారా? లేక 1989 నుంచీ కూడా ఈ లోన్సు ఇస్తున్నారా? మీ సమాధానంలో చెప్పాలి. 1995 నుంచి ఇప్పటి వరకు రు.13 కోట్లు ఇస్తే నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 1989 నుంచి 94 వరకు రొయ్యల పెంపకం యూనిట్స్ కాని, పరిశ్రమలకు కాని మొత్తం 66 యూనిట్లకు రు.77.82 కోట్లు ఇచ్చిన మాట వాస్తవమా? ఇందాక గౌరవ సభ్యులు మాట్లాడుతూ చెప్పారు. ఆప్కాబ్‌లో ఎంతో తీవ్రమైన అవినీతి జరిగిపోయింది అన్నారు. నేను అడుగుతున్నాను – ఆప్కాబ్‌లో ఏ నిర్ణయం తీసుకున్నా కేవలం అధ్యక్షులే కాదు. ఆప్కాబ్ బోర్డు ఉంటుంది. ఎవరైతే డిసిసి సభ్యులు ఉన్నారో వారందరూ ఆప్కాబ్‌లో మెంబర్స్‌గా ఉన్న మాట వాస్తవమా? ఏవైతే నిర్ణయాలు ఆప్కాబ్ చేత చేయబడతాయో ఆ బాధ్యత బోర్డులో ఉన్న అందరి సభ్యుల మీద ఉన్నదా, లేదా? ఒకవేళ బోర్డు సభ్యుల మీద అందరి మీద ఉన్నట్లయితే ఈనాడు ఉన్న భారీ పరిశ్రమల శాఖా మాత్యులు బి. సత్యనారాయణ గారు ఆనాడు విజయనగరం డిసిసి అధ్యక్షులుగా ఉన్నారు. ప్రస్తుతం ప్రత్తిపాడు శాసన సభ్యుడిగా ఉన్న పి.సుబ్బారావు గారు ఈస్ట్ గోదావరి డిసిసి సభ్యులుగా ఆ బోర్డులో ఉన్నారు. ఒకవేళ నిజంగా ఆప్కాబ్ నిర్ణయాలలో అవినీతి జరిగితే మీకు సంబంధించిన సభ్యులు, ఆ నిర్ణయాల మీద ఎప్పుడైనా డిసెంట్ నోటీస్ ఇవ్వడం కాని, బోర్డు తీసుకున్న నిర్ణయాలు వ్యతిరేకించడం కాని జరిగిందా, తెలియజేయాలి అని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

ఇంకో విషయం కూడా మంత్రి గారు చెప్పాలి. మంత్రి గారు సమాధానంలో ఒక మాట చెప్పారు.

శ్రీ ఎస్. ఉదయభాను:–నేను ఆరోపణలు చేసిన మాట చెప్పాను.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్:– మీ పక్కన మంత్రి గారు ఉన్నారు. సమాధానం చెప్పవలసిన బాధ్యత వారిదే. "The Bank had not evolved a policy or set of guidelines for sanction of non-agricultural loans as well as collateral

security requirements and a procedure of valuation of the securities offered etc." అని చెప్పారు. నేను అడుగుతున్నాను. ఆప్కాబ్‌లో మనం ఏదైతే నాన్ ఫార్మింగ్ సెక్టార్స్‌కు ఇచ్చిన లోన్స్ గతంలో కూడా ఏవైతే ఇచ్చారో చాలా మంది గతంలో వివిధ సందర్భాలలో చెప్పారు. ఏ సమస్య అయినా పరిష్కారం కావాలంటే దాని మూలాల్లోకి వెళ్లాలి. మూలాల్లోకి వెళ్లి సమస్యలు పరిష్కారం చేసే విధంగా చేయాలి కాని మన యొక్క ఈ సభ రాజకీయ పరమైన అంశాలకు ఒక వేదిక కాకూడదు. ఎందుకంటే ఈనాడు నాన్ ఫార్మింగ్ సెక్టార్స్‌కు లోన్స్ ఇవ్వడం లేదు. నాన్ ఫార్మింగ్ సెక్టార్స్‌కు గతంలో జీరో నుంచి 10 శాతం సెక్యూరిటీస్ కూడా ఇవ్వకుండా లోన్స్ ఇచ్చిన ఉదాహరణలు ఉన్నాయి. కొన్ని ఉదాహరణలు నేను గౌరవ మంత్రి గారికి చెబుతాను. అవి వాస్తవం కాదా? సభ్యులకు తెలియజేయాలి. ఒకసారి చూస్తే విశాఖ ఆక్వా ఫామ్స్‌కు ఆనాడు దాదాపు రు.5.00 కోట్లు ఒక్క రూపాయి హామీ లేకుండా ఇచ్చారు. అలాగే స్ప్రింగ్ ఫీల్డ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే సంస్థకు కోటి రూపాయల పైన ఇచ్చారు. జయశ్రీ ఆక్వాలైన్ అనే సంస్థకు రు.2.5 కోట్లు రుణాలు ఇచ్చారు. 1989-94 మధ్య రు.77.82 కోట్లు ఆప్కాబ్ ద్వారా లోన్స్ ఇస్తే ఎంత సెక్యూరిటీ తీసుకున్నారు? ఆ యా సంస్థలలో ఎవరి దగ్గర ఎంత సెక్యూరిటీ తీసుకుని ఈ లోన్ మంజూరు చేశారు? ఎందుకంటే రు.77 కోట్లు తిరిగి కట్టడం జరిగింది. ఇందాక గౌరవ సభ్యులు చెప్పారు. నాన్ ఫార్మింగ్ సెక్టార్‌కి ఈ లోన్స్ అన్నీ కూడా ఈ పాలక వర్గం వచ్చిన తరువాత ఇచ్చిన లోన్స్ కాని, గతంలో ఇచ్చిన లోన్స్ కాని 16 మందికి ఏవైతే లోన్స్ ఇచ్చారో అవన్నీ కూడా రెవ్యూ చేసిన తరువాత 1998-99 నుంచి ఒక్క నాన్ ఫార్మింగ్ సెక్టార్‌కు కూడా లోన్ ఇవ్వని మాట వాస్తవమా? గతంలో మీరు ఏ మేరకు సెక్యూరిటీ తీసుకున్నారు ఈ రు.77 కోట్లు ఇచ్చినప్పుడు. అసలు సెక్యూరిటీ లేకుండానే ఇన్ని కోట్లు ఇచ్చారా? ఏ మేరకు సెక్యూరిటీ తీసుకుని ఈ లోన్స్ ఇచ్చారు అన్నది నేను చాలా స్పష్టంగా మంత్రి గారిని అడుగుతున్నాను. మీరు ఇచ్చిన సమాధానంలో ఈ 23 యూనిట్స్ ఏవైతే ఉన్నాయో రు.13 కోట్లకు ఏ మేరకు సెక్యూరిటీ తీసుకుంది. టర్మ్ లోన్‌కి ఈ పాలక వర్గం 35 నుంచి 40 శాతం వరకు వర్కింగ్ క్యాపిటల్ రుణాలకు, సెక్యూరిటీ హామీ తీసుకున్న మాట వాస్తవమా?
మ. 12.20

అదేవిధంగా క్యాపిటల్ రుణాలకు సంబంధించి నూటికి నూరు శాతం హామీ లేకుండానే రుణాలు యిచ్చిన మాట వాస్తవమా? అధ్యక్షా, ఈ పాలకవర్గం వచ్చిన తరువాత ఏమేరకు అప్కాబ్ ద్వారా లోన్స్ యివ్వబోయారో, ఎంతమేరకు రికవరీ చేశారో గౌరవసభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. లోన్స్ యివ్వడం ఒక ఎత్తు, రికవరీ మరొక ఎత్తు. లోన్స్ రికవరీ విషయంలో ఈ పాలకవర్గం శ్రద్ధ చూపించి అసలు ఏమయినా డబ్బు వసూలు చేసిందా అనేది తెలియజేయవలసిందిగా గౌరవమంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. సెక్యూరిటీ మార్జిన్స్‌కు సంబంధించి మంత్రిగారు తమ సమాధానంలో "The security margins were decided by the Board on a case to case basis using their discretion and 100% coverage was not ensured" అని చెప్పారు. అధ్యక్షా, నేను మంత్రిగారిని అడుగుతున్నాను, డిస్క్రెషన్ అనేది కొత్తగా వచ్చిందా? ఎప్పటి నుండి వస్తూవుంది? గతంలో ఎలా సెక్యూరిటీస్ యిచ్చారు? ఆప్కాబ్‌లో లోన్ యివ్వాలని నిర్ణయం తీసుకున్నప్పుడు గైడ్‌లైన్స్ ఏవయినా పెట్టారా? సెక్యూరిటీస్‌కు సంబంధించిన లోన్స్ విషయంలో గతంలో ఆప్కాబ్ ఏమి చేసింది? బ్లూ గోల్డ్ మారెటెక్ అనే సంస్థకు రు. 3 కోట్లు యిచ్చిన మాట వాస్తవమా? అందులో ఎంత తిరిగి కట్టడం జరిగింది? కుమారస్వామి ఆర్.కె. యూనిట్‌కు రు. 3 కోట్లు యిచ్చిన మాట వాస్తవమా? ఈ రకంగా యిచ్చినవి ఎన్ని వున్నాయి?

(బెల్)

అధ్యక్షా, ముగిస్తాను. సబ్జెక్ట్ పైననే మాట్లాడుతున్నాను. రొయ్యల యూనిట్స్‌కు గత ప్రభుత్వ హయాంలోనే లోన్స్ యిచ్చారు తప్ప ఈ పాలకవర్గ హయాంలో ఒక్క రొయ్యల యూనిట్‌కు కూడా లోన్ యివ్వని విషయం వాస్తవమా? దీనికి సంబంధించి ఒక ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేశారు. రిజిస్ట్రార్ ఒక నోట్ కూడా యిచ్చారు. "The enquiry officer has not thoroughly examined appraisal notes put up to the Board. He has not taken any depositions from the members of the Board or the former Managing Directors" అని దీనిలో యిచ్చారు. వారి సమాధానంలో కూడా ఇది అసంపూర్ణంగా

వుందని తెలియజేయడం జరిగింది. ఇందాక గౌరవసభ్యులు మాట్లాడుతూ కోఆపరేటివ్ వ్యవస్థ సమున్నతమైన ఆశయాలతో, సమున్నతమైన వుద్దేశంతో, రైతాంగానికి మేలు చేయడం కోసం పెట్టడం జరిగిందని చెప్పారు. మనకున్న రాజకీయాలను, రాజకీయ పరపతిని మనకు సంబంధించిన వ్యక్తులు లోన్స్ పొందడానికి ఉపయోగించవద్దని కోరుతున్నాను. ఆరకంగా చేయడంవల్లనే సహకార వ్యవస్థ ఈనాడు ఈవిధంగా వుందనే విషయం మనం దృష్టిలో వుంచుకోవాలి. ఈనాడు మీరు చెబుతున్నారు, నాన్‌ఫార్మింగ్ సెక్టార్ లోన్స్ ఏవయితే వున్నాయో, అవి 1995 నుండి వచ్చినవి కాదు. 1989లో ఆప్కాబ్ ద్వారా నాన్‌ఫార్మింగ్ సెక్టార్‌లో లోన్స్ యివ్వాలని నిర్ణయం తీసుకొని ఆ ప్రకారం యివ్వడం జరిగింది. దీనిలో సరియగు న్యాయం జరగాలన్నప్పుడు , సహకార వ్యవస్థ నిజంగా ముందుకు పోవాలన్నప్పుడు నిష్పక్షపాతంగా వ్యవహరించడం అవసరం . గ్యాస్‌కు సంబంధించిన కుంంభకోణాలు కూడా జరిగినట్లుగా చాలా డిసిసిబిల మీద ఆరోపణలు వున్నాయి. ఈస్ట్ గోదావరి జిల్లాలో కోటి రూపాయల చొప్పున గ్యాస్‌కు సంబంధించి కనెక్షన్స్ పొందకుండా అవినీతి చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి. నేను మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను. దీని విషయంలో నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరగవలసిన అవసరం వుంది. దీనికి రాజకీయాలు అవసరం లేదు. రాబోయే రోజుల్లో అయినా ఆప్కాబ్ సమర్థవంతంగా నడవాలంటే యిటువంటి పరిస్థితులు అక్కడ వుండకూడదని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. 1989 నుండి పెద్ద పెద్ద వారికి ఎటువంటి హామీలు లేకుండా లోన్స్ యివ్వడం జరిగింది. అటువంటివన్నీ బైటికి రావడం కోసం హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి. 1989 నుండి ఈనాటివరకు ఎవరయినా, ఏ పార్టీ వారయినా కానీయండి, తప్పుచేసిన వారికి శిక్షపడవలసిన అవసరం వుంది. 1989 నుండి 2004 వరకు ఆప్కాబ్ ద్వారా ఏవయితే రుణ పంపిణీలు జరిగాయో, నాన్ ఎగ్రికల్చర్ లోన్స్ ఏవయితే పంపిణీ చేశారో , వాటిమీద సమగ్ర విచారణ జరిపించాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

( బెల్ )

ఆ రకంగా ఎంక్వయిరీ చేసి, ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ ఆప్కాబ్ ద్వారా నాన్ ఎగ్రికల్చర్, ఎగ్రికల్చర్ ఎలైడ్ సెక్టార్‌లో లోన్స్ మంజూరు చేసి, విధానాలను డీవియేట్ చేయడం జరిగిందని చెప్పారు. 1994 తరువాతే కాకుండా, అంతకుముందు కూడా ఈ విధంగా జరిగినట్లుగా గౌరవసభ్యులు చెప్పారు. సహకార వ్యవస్థ అనేది ప్రధానంగా రైతాంగాన్ని దృష్టిలో వుంచుకొని వారిని వ్యవసాయపరంగా, ఆర్థికంగా ఆదుకోవాలనే భావంతో ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయానికి అనుబంధంగా నెలకొల్పబడే పరిశ్రమలకు రుణాలను కల్పిస్తే బాగుండేది. అలా కాకుండా వ్యవసాయానికి ఏమాత్రం సంబంధం లేకుండా వున్న పరిశ్రమలకు మీరు రుణాలు యివ్వడం జరిగింది. అధ్యక్షా, ఒక్కసారి పరిశీలించండి. సిద్దార్థ హాస్పిటల్స్, కోట్సన్ కెమికల్స్, శ్రీ షిర్డీ సాయి ప్లాస్టిక్స్, ఫెర్రో ఎలక్ట్రానిక్స్, ఇంటిగ్రేటెడ్ స్టోనెక్స్, మాష్టర్ పెరల్స్, ఇటువంటి వాటికి రుణసదుపాయం కల్పించి, వీటన్నింటిని సమర్థించుకోవడానికి ప్రయత్నం చేస్తూ వుంటే నాకు ఆశ్చర్యంగా వుంది. వారు రొయ్యల పెంపకం గురించి చెబుతున్నారు. దాన్ని కొంతవరకు అంగీకరించవచ్చు. ప్రాన్ కల్చర్ ఎగ్రికల్చర్‌కు అనుబంధమైనది. ప్రాన్ కల్చర్‌కు గత ప్రభుత్వ కాలంలో అంటే 1989-94 సంవత్సరాల మధ్య రుణం యివ్వడానికి, హాస్పిటల్స్‌కు, కెమికల్స్‌కు, పెరల్స్‌కు యివ్వడానికి చాలా తేడా వుంది. దీన్ని సమర్థించడం మంచిది కాదు. ఈనాడు సహకార వ్యవస్థలో రుణాలు తీర్చే రైతాంగానికి కూడా రుణసౌకర్యం కల్పించలేకపోయారు. ఆంధ్ర రాష్ట్రంలో రైతాంగం దిగజారి ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఉత్పన్నం అయిందంటే కేవలం తెలుగుదేశం ప్రభుత్వం దానికి బాధ్యత వహించవలసి వుంటుంది. ముందుగా మీరు చేసిన తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేయండి.

( ఇంటరప్షన్స్)

ఆ రకంగా చేసిన తప్పులను సమర్థించుకోవడం మంచిది కాదు. సహకార వ్యవస్థ దిగజారిపోవడానికి కారణం మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించవలసిన ఎన్నికలను నిర్వహించకపోవడమే. ఎన్నికలను నిర్వహించకుండా పర్సన్ యిన్‌ఛార్జ్‌ని పెట్టి ఎన్నోసార్లు ఎలక్షన్స్ టైమ్ ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. మూడు సంవత్సరాలకు ఒకసారి ఎన్నిక కావలసిన ఆప్కాబ్ అధ్యక్షునికి కాలపరిమితి ముగిసిన తరువాత కూడా పదేపదే ఎక్స్‌టెన్షన్ యివ్వడంవల్ల రాజ్యాంగేతర శక్తిగా తయారు కావడం జరిగింది. ఒక స్వంత వ్యవస్థగా తమకు కావలసిన వారికి అప్పులు యిప్పించడానికి ప్రయత్నం చేశారు తప్ప ఏవిధంగా కూడా రైతులకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తీసుకురాలేకపోయారనేది సత్యం . గౌరవ మంత్రిగారు కూడా విచారణ అసంపూర్తిగా వుందని చెప్పారు. "The Bank had not evolved a policy or set of guideliens for sanction of non-agricultural loans as well as collateral security requirements"- అని చాలా క్లియర్‌గా చెప్పారు. వ్యవసాయేతర రంగంలో ఆప్కాబ్ నుండి రుణ సౌకర్యం కల్పించడానికి ఏవిధమైన నిర్దేశక సూత్రాలు, మార్గదర్శక సూత్రాలు ఏర్పాటు చేయలేదని చాలా క్లియర్‌గా చెప్పారు. ఆ రకంగా రుణసౌకర్యం కల్పించడానికి బాధ్యులు ఎవరు? మేనేజింగ్ డైరెక్టర్లా, అధికారులా, ఎవరు బాధ్యులు? మీరే నిర్ణయించండి. మీరు నిర్ధారించి బాధ్యులైన వారిపై తగు చర్యలు చేపడితే భవిష్యత్తులో ఇటువంటి పొరబాట్లు జరగకుండా వుంటాయనే భావన నేను వ్యక్తం చేస్తున్నాను.

మ.12.30

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, చాలా ఇంపార్టెంట్ ఇష్యూ హౌజ్ ముందుకు వచ్చింది. ఇప్పటి అధ్యక్షుడు కూడా ప్రభుత్వం చేత మాట మాటకి రెన్యూవల్స్ పొందుతూ, రైతాంగానికి ఉపయోగపడవలసిన ప్రజా ధనాన్ని తన ఇష్టం వచ్చిన పద్ధతిలో దుర్వినియోగం చేస్తున్నాడనే ఆరోపణ సభ ముందు ఉంది. కాని దురదృష్టం ఏమిటంటే దీనిని కూడా రాజకీయం చేస్తూ, మీ హయాంలో కూడా చేశారనే పద్ధతిలో వాళ్లు (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి)మాట్లాడటం దురదృష్టకరం . 1994 సంవత్సరంలో అధికారంలో ఎవరు ఉన్నారు? 1994 నుండి 2004 వరకు ఏమి చేశారు వారు?

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, ఈ రోజున ఫ్రెష్‌గా కొన్ని అలిగేషన్స్ సభ ముందుకు వచ్చాయి.....

(అంతరాయం )

సార్, సభ ఆర్డర్‌లో లేకపోతే ఎట్లా? ఎందుకు వారు భుజాలు తడుముకుంటున్నారు? ఇందులో కేశవ్‌గారికి, సరేంద్రకుమార్‌లకు ఏదైన సంబంధం ఉందా? దయచేసి నన్ను మాట్లాడనీయండి. వినండి.... భుజాలు ఎందుకు తడుముకుంటున్నారు? ఈ రోజు రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ రోజున రైతులకు అప్పులు ఇవ్వవలసిన డిసిసిబిలు దగ్గర కాని, పిఎసిఎస్‌లు దగ్గర కాని డబ్బులు లేవు. ఉద్యోగులకు కూడా 15, 20 నెలల నుండి జీతాల్లేవు. ఈ రకంగా వేధింపులకు గురవుతున్నటువంటి పరిస్థితుల్లో ఒక అధ్యక్షులు కేళీ విలాసం కోసం, సింగపూర్ ట్రిప్ కోసం, కంప్యూటర్లు పేరుతో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారనే ఆరోపణల మీద మీరు సీరియస్‌గా స్పందించాలి. అట్లా కాకుండా ఒకరినొకరు దాడులు చేసుకుని కప్పిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించడం మంచిది కాదు. ఐఎఎస్ ఆఫీసర్ అన్నారు. వారితోనే ఎంక్వయిరీ చేయదలిస్తే ఇక్కడ 304 పెట్టవలసిన అవసరం లేదు. గవర్నమెంట్ నేరుగా ఎంక్వయిరీ జరిపించవచ్చు, గవర్నమెంట్‌కు ఆ హక్కు ఉంది. కాబట్టి హౌజ్ కమిటీని లేదా జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించి, కఠినాతి కఠినంగా శిక్షించాలి. ఎంత పెద్ద వ్యక్తి

అయినా కావచ్చు, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిని శిక్షించవలసిందే. ఆ రకంగా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఈ 304 మీద కాంగ్రెస్ మరియు మా పార్టీ తరఫున కూడా మాట్లాడారు. ఇది రైతులకు సంబంధించిన విషయం. దీనిని సభ తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో చూస్తూ ఉంటే చాలా మంది పేర్లు వచ్చాయి. అందులో చాల మంది ఇప్పుడు ఉన్న సభలో మంత్రులుగా ఉన్నారు, ఎం.ఎల్.ఏ.లుగా ఉన్నారు, ఈ సభలో ఉన్న సభ్యుల బంధువులు కూడా చాలా మంది ఉన్నట్లు వారి పేర్లు ఇందులో వస్తున్నాయి. కాబటి మీ ద్వారా మంత్రిగారికి నేను ఒక విషయాన్ని అడగదలచుకున్నాను. మనమందరం కూడా దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. ఇప్పుడు జరిగిందా, అప్పుడు జరిగిందా, గతంలో జరిగిందా అనే విషయాన్ని మనం చర్చకు తీసుకోవలసిన అవసరం లేదు. ఆప్కాబ్‌లో అవకతవకలు జరిగాయి. అది టి.డి.పి. హయాంలో జరిగిందా లేక అంతకు ముందు జరిగిందా అనేది మనమందరం దృష్టిలో పెట్టుకోకుండా సమస్యను చర్చించుకోవాలి. ఆప్కాబ్ అనేది 1989లో కూడా ఉంది. అప్పుడు కూడా అవకతవకలు జరిగాయి. కాబట్టి మా పార్టీ తరఫున నేను స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాను--1989 నుండి నేటి వరకు ఈ సంస్థలో ఎవరు తప్పులు చేశారో, రైతుల యొక్క ధనాన్ని ఎవరయితే దుర్వినియోగం చేశారో అన్నది వాస్తవంగా బయటకు రావాలంటే, రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగానికి న్యాయం జరగాలంటే, 1989 నుండి నేటి వరకు ఎక్కడయితే అవినీతి జరిగిందో విచారణ అక్కడ జరిపించాలి. ఎందుకంటే చాలా మంది పేర్లు ఇందులో ఉన్నాయి. మంత్రి బొత్సా సత్యనారాయణ పేరు ఉంది. పిన్నమనేని కోటేశ్వరరావు అంటే వాళ్ల అబ్బాయి ఇక్కడ మినిస్టర్‌గా ఉన్నారు, అలాగే పరుపుల సుబ్బారావు ఇక్కడ శాసనసభ్యులుగా ఉన్నారు.......

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు చంద్రబాబునాయుడు పేరు కూడా ఉందని అన్నారు )

నేను స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాను 1989 నుండి నేటి వరకు ప్రతి ఒక్క విషయంపై కూలంకషంగా ఎంక్వయిరీ జరగాలి. కాబట్టి దీనిపైన హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత ఎంక్వయిరీ జరిపించాలి. ఇందులో రాజకీయాలతోనూ, పార్టీలతోనూ సంబంధం లేకుండా, ఎవరైతే తప్పుచేశారో వారందరిని కఠినంగా శిక్షించాలి. ఈ రోజున కోఆపరేటివ్ సంస్థలు రాష్ట్రంలో చాలా దారుణంగా ఉన్నాయి. రైతులకు లోన్స్ ఇచ్చే పరిస్థితి లేదు. కాబట్టి దీనిపైన ఎంక్వయిరీ జరిపించాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (సహకార శాఖ మంత్రి ): అధ్యక్షా, ప్రభుత్వ పరంగా ఇచ్చిన సమధానాన్ని చదవవలసిన అవసరం లేదని నేను అనుకుంటున్నాను, ఎందుకంటే గౌరవ సభ్యులకు ముందుగానే సమాధానం ఇవ్వడం జరిగింది. దానిని ఆధారంగా చేసుకునే వారు మాట్లాడారు. 304 లో అడిగింది ఏమిటంటే, 1995 తరువాత ఆప్కాబ్‌లో జరిగినటువంటి కుంభకోణం గురించి. సహాకార సంఘాల చట్టం ప్రకారం , బై లా ప్రకారం 25 లక్షల రూ.లకు మించి లోన్స్ ఇవ్వకూడదు. దానిని అతిక్రమిస్తూ, నాన్ ఫార్మింగ్ సెక్టార్‌కు లోన్స్ ఇచ్చిన మాట వాస్తవము. అది 95 తరువాత కాని, 95 ముందు కాని జరిగి ఉండవచ్చు. కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ అక్వా కల్చర్‌కు ఇచ్చారన్నారు. కొంత మంది అక్వా కల్చర్ కూడా వ్యవసాయ సంబంధిత రంగమే అని చెప్పారు. ప్రధానంగా ఈ సమస్యను గౌ.సభ్యులు ఉదయభానుగారు రేయిజ్ చేశారు. నాన్ ఫార్మింగ్ సెక్టార్‌కు బై లాను అతిక్రమిస్తూ ఇచ్చిన లోన్సే కాకుండా చాల ప్రధానమైన అంశాలను లేవనెత్తారు కుంభకోణాలకు సంబంధించి. గ్యాస్ కనెక్షన్ల కుంభకోణం, జనతా యాక్సిడెంట్ స్కీమ్, జోగయ్యగారి కమీషన్ ఇచ్చిన రిపోర్టు గురించి, ట్రావలింగ్ కుంభకోణం, అవార్డుల కుంభకోణం, ఫోటోల కుంభకోణం గురించి కూడా చెప్పారు. అప్పటి అధికార పార్టీ చేత నియమింపబడిన బోర్డు మెంబర్స్ ఐఏఎస్ ఆఫీసర్స్‌ను ఏ విధంగా హరాస్ చేసింది, ఐసిడిపిలో జరిగినటువంటి కుంభకోణం గురించి, కంప్యూటర్ల కొనుగోలు విషయంలో జరిగిన కుంభకోణం గురించి కాని వీటన్నింటి గురించి స్పెసిఫిక్‌గా గౌరవసభ్యులు

ఉదయభానుగారు మాట్లాడుతూ రేయిజ్ చేశారు. అట్లాగే గౌ.సభ్యులు నరేంద్రగారు మాట్లాడుతూ, 1995లో లేదా దానికి ముందు కాని ఈ విధంగా నాన్ ఫార్మింగ్ సెక్టార్‌లో లోన్స్ ఇచ్చే ఆనవాయితీ ఉందా అని అడిగారు. 1995 సంవత్సరం ముందు కూడా నాన్ ఫార్మింగ్ సెక్టార్‌కు లోన్స్ ఇచ్చిన మాట వాస్తవమే. ఇందులో దేనిని దాచిపెట్టవలసిన అవసరం లేదు. అంతకు ముందు కూడా మీరు అధికారంలో ఉన్నారు. హౌజ్ కమిటీ రిపోర్టు ఇచ్చింది, దాని మీద ఏమి యాక్షన్ తీసుకున్నారని అడిగారు. దానికి అప్పుడు అధికారంలో ఉన్న మీరు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. 1995కు ముందు అనేకసార్లు ఈ హౌజ్‌లో ఈ సమస్యను లేవనెత్తిన సందర్భాలు చాలా ఉన్నాయి. అనేకమార్లు అసెంబ్లీలో సమస్యను లేవనెత్తినపుడు, అప్పుడు ఉన్నటువంటి బోర్డు అనేక రకాలైన అవినీతి, కుంభకోణాలకు పాల్పడుతున్నదని అసెంబ్లీలో రేయిజ్ అయినప్పటికీ ఆ బోర్డుకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చిన మాటా కూడా వాస్తవమే. అదే విధంగా గౌరవ సభ్యులు గఫూర్‌గారు, జీవన్‌రెడ్డిగారు, అచ్చన్నాయుడుగారు అందరూ పార్టీలకు అతీతంగా మట్లాడారు. ఈనాడు సహకార వ్యవస్థ చాలా చిన్నాభిన్నం అయినా మాట కూడా వాస్తవమే. మ.12.40

దీనిని ఈ రోజు మీరంతా రీవైవ్ చేయాలని భావిస్తున్నాగానీ ఈ సహకార వ్యవస్థ ప్యారలల్ అయిన మాట వాస్తవం . కుంభకోణాలలో కూరుకుపోయిన మాట వాస్తవం . ఈ చట్టసభ స్పందించి తీసుకునే నిర్ణయాల మీద, చేయబోయే నిర్ణయాల మీద ఇది రీవైవ్ అయినా, రీ స్ట్రక్చర్ చేసిన తరువాత మళ్లీ కొన్ని డికేడ్స్ వరకు ఈ సహకార వ్యవస్థ ద్వారా రైతులకు సహాయం అందించాల్సిన అవసరం ఉందని చెబుతూ, ఏదైతే గౌరవసభ్యులు ఉదయభాను గారు రెయిజ్ చేసినదానిమీద ఒక స్పెషల్ సి ఎస్ చేత రెండు మాసాల టైం బౌండ్ పెట్టి ఎంక్వయిరీ చేయిస్తాను . స్పెసిఫిక్ టైంలో అప్పుడు డిసిసిబి ఛైర్మన్‌గా వున్నవారు ఇప్పుడు మంత్రులుగా ఉన్నారని అన్నారు . హౌస్‌కమిటీ వేశారు అన్నారు . హౌస్‌కమిటీ వేసే దానిపై ఎటువంటి చర్య తీసుకున్నారో మీరే చెప్పాల్సిన అవసరం ఉందిగానీ , ఇంకా మీదగ్గర ఎటువంటి ఇన్‌వావల్వ్‌మెంట్ సమాచారం అయినా ఉంటే ప్రభుత్వానికి ఇవ్వండి . గౌరవసభ్యులు ఉదయభానుగారు మాట్లాడుతూ స్పెసిఫిక్‌గా సబ్జక్టువైజ్ కుంభకోణాలు జరిగిన దానిని సభదృష్టికి తెచ్చారు . గౌరవసభ్యుల పేర్లు చెప్పారు . పాతకాలంలో మీ దగ్గర ఉన్నవాళ్లు కూడా మంత్రులుగా చేసినవారు ఉనారు . కాని ఇది సరైనది కాదు . ఏదైతే స్పెసిఫిక్ ఎలిగేషన్ ఈ హౌస్ దృష్టికి వచ్చిందో దాటిపై స్పెషల్ సి ఎస్‌తో రెండు మాసాల వ్యవధిలో ఎంక్వయిరీ చేయించి , ఎంత పెద్దవారు ఇందులో ఇన్‌వాల్వ్ అయినా, ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటాము . ఎవరిన ఫీల్డ్ చేయాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదు . తప్పకుండా యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నాను .

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు : అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్, గౌరవ మంత్రిగారు, ఇంతకుముందు చాలా వివరాలు సభముందుకు వచ్చిన తరువాత , అసలు రాజకీయాలకు సంబంధం లేకుండా , అనేక అంశాలు మన దృష్టికి వచ్చాయి . దీనిపై సిట్టింగ్ జడ్జి ద్వారా జుడీషియరీ ఎంక్వయిరీ పెట్టాలని కోరడం జరిగింది . మంత్రిగారు దీనిపై పెద్దగా వ్యతిరేకించినట్లు లేదు గానీ ఎంక్వయిరీ విషయంలో ఒకే కాలానికి సంబంధించి సిద్ధంగా ఉన్నారు . దీని పూర్వాపరాలు సభ్యులు కోరినవిధంగా అక్రమాలు స్పెసిఫిక్ పీరియడ్‌కు చెబుతున్నారు . హౌస్‌కమిటీ వేశామని చెబుతూ దాని రిపోర్టు ఇంతకుముందు హౌస్‌లో పెట్టారు. దానిపై ప్రభుత్వం యాక్షన్ తీసుకుందా ? తీసుకోకపోతే , హౌస్‌కమిటీ రిపోర్టుకు చాలా విలువ ఉంటుంది . అది సభముందుంచితే, ఈ సభలో చర్చ వస్తే మంత్రిగారి రిప్లయిలో స్పష్టంగా వస్తుంది . కాబట్టి హౌస్‌కమిటీ రిపోర్టు రేపు హౌస్‌లో టేబుల్‌పై పెట్టిస్తారా ? రిపోర్టు సబ్మిట్ చేయకపోతే తెప్పించండి .

( టిడిపి గౌరవసభ్యులు శ్రీ డి నరేంద్రకుమార్ తమస్థానం నుండి నిలబడి అవకాశం ఇవ్వాలని అడుగసాగారు )

ఛైర్మన్ ః వారు పాయింటాఫ్ ఆర్డర్ అడిగారు . దానికి సమాధానం కావాలి కదా ? ప్లీజ్ కూర్చోండి . మీ సభ్యుడు పాయింటాఫ్ ఆర్డర్ లేవదీస్తే , ఆయనకు సమాధానం అవసరం లేదా ? మీరే మాట్లాడుతారా ? దయచేసి కూర్చోండి . ప్లజ్ సిడౌన్ .

శ్రీ జి వెంకట రెడ్డి ః అధ్యక్షా, మనం గతంలో ఏదయితే హౌస్‌కమిటీకి ఇన్‌వాల్వ్ అయ్యామో, అవి మర్చిపోతే ఎట్లా ? 94-99 మధ్య ఈ శాసనసభ తూర్పుగోదావరి కోపరేటివ్ బ్యాంకు మీద ఎలిగేషన్ వస్తే ముఖ్యమంత్రి కీర్తిశేషులు శ్రీయన్ టి రామారావుగారు ఒక్కబ్యాంకు మీద ఎలిగేషన్ వస్తే, రాష్ట్రం మొత్తం మీద బ్యాంకులకు హౌస్‌కమిటీ వేయడం జరిగింది . ఇందులో చంద్రమోహన్ రెడ్డిగారు ఛైర్మన్‌గా వున్నారు .

ఛైర్మన్ ః వారు రెయిజ్ చేసిన పాయింటాఫ్ ఆర్డర్ మీద మీరేమయినా చెబుతారా ?

శ్రీ గాదె వెంకట రెడ్డి ః హౌస్‌కమిటీ వేశారు. అయామ్ ...... అని జిల్లాలకు వెళ్లాము . పాయింటౌట్ చేశాము . 78-84 మధ్య వున ఇర్రెగ్యులారిటీస్ విషయంలో యాక్షన్ తీసుకోమని రిపోర్టులో చెప్పాము .
I am a member of that Committee. My question is, what was the action that the Government has taken from that day onwards. The Committee's findings say that loans were granted against the norms prescribed. What was the action taken by the Government with regard to that?

( టిడిపి గౌరవసభ్యులు శ్రీ డి నరేంద్రకుమార్ తమస్థానం నుండి నిలబడి అవకాశం ఇవ్వాలని అడుగసాగారు )

ఛైర్మన్ ః వారు మాట్లాడుతున్నారు . మీరు నిలబడితే ఎట్లా ? ఇదేమన్నా పద్ధతా ?

శ్రీ గాదె వెంకట రెడ్డి ః మంత్రులకు ఇందులో ఎటువంటి సంబంధం ఉందనేది వారే చెప్పాలి . దీనిని సీరియస్‌గా తీసుకుని ఎవరయితే బాధ్యత తీసుకున్నారో క్రోర్స్ ఆఫ్ మనీ ........ ఇందులో జుడీషియరీ ఎంక్వయిరీ వేసి కాలయాపన చేయడం కంటే గవర్నమెంట్ ఇప్పుడు చెప్పినట్లుగా సీనియర్ ఆఫీసర్‌ను వేస్తూ, రెండుమూడు మాసాల సమయం తీసుకుని ఎ రెస్పాన్సిబిల్ ఆఫీసర్ ......

( టిడిపి గౌరవసభ్యులు శ్రీ డి నరేంద్రకుమార్ మరల తమస్థానం నుండి నిలబడి అవకాశం ఇవ్వాలని అడుగసాగారు )

ఛైర్మన్ ః నేను ఇస్తాను అంటే మీరు మాటి మాటికి నిలబడడం ఏమిటి ?

శ్రీ డి నరేంద్ర కుమార్ ః నేను గౌరవ మంత్రిగారిని స్పెసిఫిక్‌గా కోరేది ఏమిటంటే, గౌరవసభ్యులు ఉధయభాను గారు చెప్పిన ఆరోపణల మీద ........

ఛైర్మన్ ః రాజేశ్వర రావుగారు మాట్లాడిన దానిమీద మీరు ఏమైనా చెబుతారా ? వేరే విషయం చెబితే నేను మీకు అవకాశం ఇవ్వను . పాయింటాఫ్ ఆర్డర్ ముందు క్లియర్ కావాలి . తరువాత వేరే విషయం .

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు ః గాదె వెంకట రెడ్డిగారు నా పాయింట్ బలపరిచారు అధ్యక్షా .
మ.12.50

శ్రీ కనా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, హౌస్‌కమిటీ రిపోర్టు సభముందు పెట్టడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు . మీరు ఎప్పుడు పర్మిషన్ ఇస్తే అప్పుడు సిద్ధంగా వున్నాను . అయితే రిపోర్టు రడీగా ఉందా లేదా అనే సమాచారం ప్రస్తుతం నా దగ్గర లేదు . అటువంటి రిపోర్టు ఏదయినా ఉంటే మీరు పర్మిషన్ ఇస్తే తప్పకుండా టేబుల్ మీద పెడతాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడే వెంకట రెడ్డిగారు చాలా స్పష్టంగాచెప్పారు . రాష్ట్రం అంతా తిరిగాము . కొన్ని ఆరోపణలు వచ్చిన మాట వాస్తవం . 89-94 మధ్య రిపోర్టు పెడతామని అంటున్నారు . వెంకట రెడ్డిగారు చెప్పినా, రాజేశ్వరరావుగారు చెప్పనా 89 నుండి అక్కడక్కడా ఆరోపణలు వచ్చాయి . హౌస్‌కమిటీ వేశారు ఎవరు అవినీతికి పాల్పడినా వారిపై యాక్షన్ తీసుకోవాలి తప్ప 95 నుండి యాక్షన్ తీసుకుంటాము అని అనడం కరక్టు కాదు . 89 నుండి ఏ ఎంక్వయిరీ కావాలంటే ఆ ఎంక్వయిరీ వేయించి అందరికీ యూనిఫాంగా పనిష్‌మెంట్ ఇస్తే సరిపోతుంది కాబట్టి ఇందులో రాజకీయాలకు పోకుండా దీనిని రీవైవ్ చేయించి 89-94 ముందు ఎంక్వయిరీ చేయించడానికి భయపడవలసిన పరిస్థితి ఏమిటి ? ప్రయర్ 94 ఏదయితే ఉందో అదంతా ప్రజలకు భయపడి చేయము అనడం కరక్టు కాదు .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ప్రజల దగ్గర మాకు దాపరికం లేదు . 94 నుండి మొన్నటి వరకు వారే అధికారంలో వున్నారు . ఆప్కాబ్ అవినీతిమీద చాలా సందర్భాలలో ఈ హౌస్‌లో సభ్యులు రైయిజ్ చేశారు . అందులో నేను కూడా వున్నాను . అప్పుడు మీరు యాక్షన్ తీసుకోడానికి ఎందుకు భయపడ్డారు ? ఆ అవినీతి కుంభకోణంపై ఎందుకు యాక్షన్ తీసుకోలేదో మీకు తెలుసు . కానీ నాకు తెలియదు . ఇందులో మా ప్రభుత్వానికి సంబంధం లేదు . మంత్రులు గానీ , శాసనసభ్యులు గానీ సంబంధం ఉన్న పరిస్థితి కాదు . ఆప్కాబ్ బోర్డ్ స్థానిక సంస్థ, సహకార సంస్థ . ఇందులో దాచుకోవాల్సిన పని లేదు . మీరు భయపడాల్సిన అంశం లేదు . ఇప్పుడైనా మేము చంద్రబాబు నాయుడుగారు బాధ్యత వహించాలని అనడంలేదు . గౌరవ సభ్యులు నరేంద్రకుమార్‌గారు ఎలిగేషన్స్ చెప్పినా, నేను చెప్పినా 95కు ముందు నాన్ ఫార్మింగ్ సెక్టారులో లోన్స్ ఇచ్చారు అంటే ఇచ్చారు అన్నాను .. ఈ రోజు ప్రయర్ టు 95 గానీ , 95 తరువాత గానీ గౌరవసభ్యులు దగ్గర దగ్గర పది కుంభకోణాలు సభదృష్టికి వచ్చాయి . దానికి ముందు కూడా అనేక సందర్భాలో సభ్యులు రెయిజ్ చేసింది ఉంది . అందువలన నేను దాచిపెట్టాల్సిన అవసరం లేదు . మీరు ఎందుకు భయపడుతున్నారో నాకు తెలియదు . కానీ మేము భయపడడం లేదు . స్పష్టంగా చెబుతున్నాను . స్పెషల్ సి ఎస్ ద్వారా రెండుమాసాలలో ఎంక్వయిరీ చేయించి బోర్డ్ డైరెక్టర్ గానీ, ఛైర్మన్‌గానీ ఐ ఏ ఎస్ అధికారులు ఎవరు గానీ ఇన్‌వాల్వ్ అయినా ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటామని సభకు తెలియజేస్తున్నాను .

ఛైర్మన్ : ఎంక్వయిరీ పెడతామని అన్నారు . వాటెవర్ .....మీరు అడిగినదానికి మంత్రిగారు సమాధానం చెప్పారు . దయచేసి కూర్చోండి .

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు : అధ్యక్షా, నేను మీ అనుమతితో మాట్లాడుతున్నాను . సమస్య చిన్నగా జటిలం చేయబడడం జరుగుతున్నది . హౌస్‌కమిటీ వేసినట్లు గౌరవసభ్యులు వెంకటరెడ్డిగారు చెబుతూ, అనేక కుంభకోణాలు ఇందులో వెలుగుచూసినట్లు చెబుతున్నారు . ఆ హౌస్‌కమిటీ రిపోర్టు ఉందా ? ఉంటే ప్రభుత్వం కొత్తగా దీనిపై ఎంక్వయిరీ చేస్తామని అంటున్నారు . కేవలం 96 తరువాత జరిగినవి, ఆ మంచి చెడులు మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా మళ్లీ ఎంక్వయిరీ చేయించడంలో అర్థం లేదు . ఆ హౌస్‌కమిటీ రిపోర్టు ఈ సభముందు పెట్టిన తరువాత , దానిపై ఒక రౌండ్ చర్చ జరిగిన తరువాత దాని కాలపరిమితి ఏ విధంగా ఎంక్వయరీ చేయాలనేటటువంటివి నిర్ణయించడం హౌస్ బాధ్యత . రిపోర్టు సభముందు రానిదే ప్రభుత్వం ఫర్‌దర్‌గా చర్య తీసుకోవడం నిబంధనలకు విరుద్ధం . ముందు హౌస్‌కమిటీ రిపోర్టు సబ్మిట్ చేయమనండి . తరువాత తమరి అనుమతితో హౌస్‌కమిటీ ఎంక్వయిరీ చేయుంచవచ్చు .

ఛైర్మన్ : హౌస్‌కమిటీ రిపోర్టు ఉంటే తప్పకుండా సభముందు పెడతానని మంత్రిగారు అన్నారు . దానిపై అభ్యంతరం లేదు గదా ? హ ఈజ్ నాట్ ... ఉంటే తప్పకుండా పెడతానని అన్నారు .

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు : అధ్యక్షా,ఆప్కాబ్‌కు సంబంధించిన సమస్యపై ఒక రిపోర్టు ప్రభుత్వం చూడలేదు . మంత్రిగారికి తెలియదు . ముందు రిపోర్టు రానివ్వండి వచ్చిన తరువాత దాని వెలుగులో ఏ కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఎవరిమీద ఎంక్వయిరీ చేయించాలి అని నిర్ణయించాలి గానీ 304 నిబంధన క్రింద వచ్చిందని ఏదో ఎంక్వయిరీ చేస్తామని అంటే, ఇందులో రాజకీయ పక్షపాతం స్పురించే అవకాశం ఉంది . కాబట్టి హౌస్‌కమిటీ రిపోర్టు సభలో ఉంచండి .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, రాజేశ్వరరావుగారు చాలా సీనియర్ సభ్యులు . కమ్యూనిస్ట్ ఉద్యమాల నుండి వచ్చినవారు . వారంటే నాకు చాలా గౌరవం . వారి ఆర్గ్యుమెంట్‌ను బట్టి ఎవరినో కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నారు అని అర్థం అవుతున్నది . గౌరవసభ్యులు నరేంద్రకుమార్‌గారు మాట్లాడుతూ శ్రీ బొత్సా సత్యనారాయణగార పేరు, ఇంకా కొంతమంది పేర్లు డిసిసిబి ఛైర్మన్లుగా ఉన్నవారి పేర్లు మెన్షన్ చేశారు . డిసిసిబి మీద హౌస్ కమిటీ వేశారు . దానిని క్లారిఫై చేశాను . ఆప్కాబ్ కుంభకోణంపై చర్చ జరిగింది . ఈ రోజు ఈ చర్చలో గౌరవసభ్యులు నరేంద్రకుమార్‌గారు మాట్లాడుతూ, డిసిసిబి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు అవకతవకలు జరిగాయని ఇక్కడ వన్న గౌరవసభ్యుల పేర్లు మెన్షన్ చేశారు . అప్పుడు వేసిన హౌస్‌కమిటీ, వెంకట రెడ్డిగారు చెప్పనట్లు చాలా క్షుణ్ణంగా పరిశీలించింది . వారి టైంలో రిపోర్టు టేబుల్ మీద పెట్టారు . మళ్లీ కావాలంటే పెడతాము . దాచాల్సిన అవసరం లేదు . దానిపై యాక్షన్ ఎందుకు తీసుకోలేదు అనేదానికి సమాధానం చెప్పాల్సింది నేను కాదు . ఇప్పుడున్న చర్చ డిసిసిబి ఏదన్నా స్పెసిఫిక్‌గా ఉంటే చెబితే సమాధానం ఇస్తాను . ఖచ్చితంగా నేను అన్నదానికి కట్టుబడి ఉంటానని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను .

( దశలో బిజెపి గౌరవసభ్యులు శ్రీ జి కిషన్ రెడ్డి లేచి నిలబడి తమకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు . )

ఛైర్మన్ : మీకు హక్కు లేదు . ఇందులో మీ పేరు లేదు .

## ప్రకటన

**CHAIRMAN:** I am to announce to the House that the Andhra Pradesh Regulation of Appointments to Public Services and Rationalization of Staff Pattern and Pay Structure (Amendment) Bill, 2004, (L.A. Bill No.4) will be taken up tomorrow. Amendments to the Bill will be received upto 5.00 p.m., today.

**మీరు ఛైర్‌కు గౌరవం ఉంటే కూర్చోండి . ఇట్లా చేస్తే హౌస్ నడవదు . ఇది పద్ధతి కాదు . ఇష్యూ ఆల్‌రడీ క్లోజ్ అయింది . ఓపెన్ కాదు . ఆ ఇష్యూ ఐపోయింది .** The second subject posted under Rule 304 is postponed.

మ.1.00

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

## 2004-2005వ సంవత్సరానికిగాను ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . XXX(30) - సహకారం**

**అభ్యర్థన నెం . XXVII (27) - వ్యవసాయం**

అభ్యర్థన నెం . **XXXVIII(38)** – పౌరసరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం . **XXVIII(28)** –పశుసంవర్థన మరియు మత్స్యాగారములు
(ప్రతిపాదించబడినవి)

**SRI K. LAKSHMINARAYANA:** Speaker sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.156,37,05,000/- under Demand No. XXX (30) - Cooperation. "

**SRI N. RAGHUVEERA REDDY:** Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.781,94,36,000/- under Demand No. XXVII (27) - Agriculture. "

**DR. G. VIJAYARAMA RAO:** Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.579,57,64,000/- under Demand No. XXXVIII (38) - Civil Supplies Administration. "

**SRI GOLLAPALLI SURYA RAO:** Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.220,38,14,000/- under Demand No. XXVIII (28) - Animal Husbandry and Fisheries. "

**CHAIRMAN:** Demands moved. Cut Motion numbers 1-64 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

( తిరిగి అంతరాయం )

చైర్మన్ ః నేను ఎవరి మాట వినాలి ? నా మాట మీరు వింటారా, లేక మీరు చెప్పేదే నేను వినాలా ? నా మాట వినండి. మీరు అల్లరి చేస్తూ వుంటే నేను ఏమి చెప్పాలి ?

( తిరిగి అంతరాయం )

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః స్పీకర్ సర్, నేను గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను. ఉదయభాను గారు చేసిన ఆరోపణల మీద ఏదైతే ఎంక్వైరీ చేసారో, ఆ ఆరోపణల మీద ఇప్పుడు వున్న చైర్మన్‌గారు ఎక్స్‌టెన్షన్‌కు కోర్ట్‌కు వెళ్లిన మాట వాస్తవమేనా ? కోర్టుకు వెళితే ఆ ఆరోపణలను కొట్టివేసిన మాట వాస్తవమేనా ? కోర్టుకు వెళ్లినపుడు ఆ ఆరోపణలను కోర్ట్ కొట్టివేసి, ఎక్స్‌టెన్షన్ ఇవ్వడానికి అభ్యంతరం లేనపుడు మీరు దేనికోసం ఎంక్వైరీ చేయిస్తున్నారు ? స్పెసిఫిక్ కేసుల గురించి చెప్పమని మంత్రిగారు అన్నారు. స్పెసిఫిక్ కేసుల గురించి చెబితే తాను ఎంక్వైరీ చేయిస్తానని మంత్రిగారు చెప్పారు. విశాఖ ఆక్వా ఫార్మ్‌కు రూపాయి హామీ లేకుండా రు.5 కోట్లు లోన్ ఇచ్చారు. స్ప్రింగ్ ఫీల్డ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే సంస్థకు కోటి రూపాయలు రుణం

ఇచ్చారు. జయశ్రీ ఆక్వా ఫార్మ్ అనే సంస్థకు రు.2.5 కోట్లు ఇచ్చారు. జీరో నుంచి 10 శాతం వరకూ సెక్యూరిటీతో రు.77 కోట్లు ఒక సంస్థకు రుణం ఇచ్చారు. మీకు ఇంకేమి కావాలి సర్ ?

మేమేమీ డిఫెండ్ చేయడం లేదు. అసలు నాన్ అగ్రికల్చరల్ లోన్స్ అనేవి ఎప్పటి నుంచి ఇవ్వడం మొదలు పెట్టారు ? అగ్రికల్చర్‌కు మాత్రమే రుణాలు ఇవ్వడానికి అవకాశం వున్నపుడు ఎందుకు ఆప్కాబ్ నాన్ ఫార్మింగ్ సెక్టార్‌కు లోన్స్ ఇచ్చే అవకాశం ఏర్పడింది ? దేని ప్రాతిపదికగా నాన్ అగ్రికల్చరల్ లోన్స్ ఇచ్చారు ? 1989 నుంచీ కూడా ఈ లోన్స్ ఇచ్చారు. మీరు ఏదైతే ఎంక్వైరీ వేస్తున్నామంటున్నారో, మేము ఇచ్చే కంప్లయింట్స్ కూడా దాని పరిధిలోకి తీసుకొచ్చి ఎంక్వైరీ చేయించండి. హౌజ్ కమిటీ నివేదిక కూడా వుందని రాజేశ్వర రావు గారూ, వెంకట రెడ్డి గారూ చెబుతున్నారు. హౌజ్ కమిటీ నివేదిక వున్నపుడు, నేను స్పెసిఫిక్ కంప్లయింట్స్ ఇస్తున్నపుడు, ఆ అపాయింట్ చేసే స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారు చేసే ఎంక్వైరీ పరిధిలోకి నేను ఇచ్చే కంప్లయింట్స్‌ను కూడా తీసుకోస్తే బాగుంటుంది.

అంతే కాని, 1995 వ సంవత్సరం నుంచీ జరిగినవి మాత్రమే ఎంక్వైరీ చేయిస్తే, రాజకీయ పరంగా వేధించడానికి తీసుకునే చర్యగా భావించవలసి వస్తుంది. సహకార రంగాన్ని రాజకీయాలకు అతీతంగా బాగు చేద్దామనుకుంటే అసలు ఈ లోన్స్ ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో కూడా విచారించాలి. 1989 నుంచీ ఈ లోన్స్ ఇవ్వడం మొదలు పెట్టారు. ఆప్కాబ్ ఏ బేసిస్ మీద నాన్ అగ్రికల్చరల్ లోన్స్ ఇవ్వడం మొదలు పెట్టారు అనే విషయాలన్నీ బయటకు రావాలి. అవన్నీ మానేసి మీరు చేతులు దులుపుకుని కూర్చుంటే, సహకార వ్యవస్థకు న్యాయం జరగదని నేను భావిస్తున్నాను.

విశాఖ ఆక్వా ఫార్మ్‌కు ఒక్క రూపాయి హామీ లేకుండా రు.5 కోట్లు లోన్ ఇచ్చారు. స్ప్రింగ్ ఫీల్డ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే సంస్థకు కోటి రూపాయలు రుణం ఇచ్చారు. జయశ్రీ ఆక్వా ఫార్మ్ అనే సంస్థకు రు.2.5 కోట్లు ఇచ్చారు. కుమారస్వామి ఆక్వాకు రు.3 కోట్లు ఇచ్చారు. ఇట్లా కొన్ని కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. వారికి ఎటువంటి హామీలూ లేకుండా ఇచ్చారు కాబట్టి వీటన్నిటి మీదా ఎంక్వైరీ చేయించాలని కోరుతున్నాను. మంత్రిగారు కోరినట్లుగా నేను స్పెసిఫిక్ ఇష్యూస్ గురించి చెబుతున్నాను. మీరు వేసే విచారణ పరిధిలోకి నేను చెప్పిన అవకతవకలను కూడా తీసుకురండి. మేము సమాచారం ఇస్తున్నాము, ఈ వ్యవస్థను బాగు చేద్దామని మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ గాదె వెంకట రెడ్డి : స్పీకర్ సర్, తమకు ఒక విషయం మనవి చేయాలి. హౌజ్ కమిటీ రిపోర్ట్ గురించి రాజేశ్వరరావు గారు మాట్లాడుతున్నారు. నేను మనవి చేసేదేమిటంటే, ఎస్.చంద్రమోహన్ రెడ్డిగారి అధ్యక్షతన కమిటీ వేసారు. ఆయనకు మంత్రి పదవి ఇచ్చారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

చైర్మన్ : ఒకసారి ఇష్యూను క్లోజ్ చేసిన తరువాత మళ్లీ మాట్లాడవచ్చా ?

శ్రీ గాదె వెంకట రెడ్డి : సర్, ఆయనకు అవకాశం ఇచ్చారు, ఆయన మాట్లాడింది రికార్డులలోకి వెళ్లింది కదా. మరి మేము చెప్పేది కూడా రికార్డులలోకి వెళ్లాలి.

వారు 1983లో అధికారంలోకి వచ్చారు. 1989-94 మధ్య 5 సంవత్సరాల కాలం తప్ప మొన్నటి వరకూ కూడా వారే అధికారంలో వున్నారు. దాదాపు 15 సంవత్సరాల పాటు వారు అధికారంలో వున్నారు. 1989-94 మధ్య 5 సంవత్సరాల కాలంలో ఆప్కాబ్ పరంగా ఏమైనా మేము తప్పులు చేసి వుంటే, What action you have taken all these years? You are there in power for ten years. Why you have not taken action? Secondly, I would like to clarify one thing. ఇన్‌టెరిమ్ రిపోర్ట్‌ను సబ్మిట్ చేసామని మనవి చేస్తున్నాను. రాజేశ్వర రావు గారు ఫుల్ రిపోర్ట్ అంటున్నారు, I have clearly said that an interim report was submitted to the government regarding all these issues. ఆ హౌజ్ కమిటీలో శివరామకృష్ణ గారిని కూడా వేసారు. It is an interim report, whether it has to be placed again on the Table of the House is to be decided. It has to be placed on the basis of the rules. నేను ఏమంటున్నానంటే, మంత్రుల విషయం చెప్పారు, శాసన సభ్యుల విషయం చెప్పారు. దీనికి వైల్డ్ ఎలిగేషన్స్ చేసి రికార్డులలోకి పోవడం తప్పని అంటున్నాను. ఏ మంత్రి చేసారో, ఏ శాసన సభ్యుడు చేసారో చెప్పవలసిన బాధ్యత వారి మీద వుంది. వైల్డ్ ఎలిగేషన్స్ చేయడం తప్పు. ఇంకొక విషయం ఏమిటంటే, 10 సంవత్సరాలు వారు అధికారంలో వుండి, మేము తప్పు చేసి వుంటే, ఎందుకు యాక్షన్ తీసుకోలేదో వారు చెప్పాలి కాని మమ్మల్ని అడుగుతారేమిటి ? ఆ బాధ్యత వారి మీద వుంది. ఈ 3 విషయాలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత వారి మీద వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఆప్కాబ్‌కు సంబంధించి కొన్ని ఇర్రెగ్యులారిటీస్ జరిగాయనే మాట వాస్తవం. ఇందులో ప్రైమా ఫసీగా కొన్ని వాస్తవాలు కనబడుతున్నాయి. దీనికి సంబంధించి అనేక రకాల విషయాలు గతంలో పత్రికలలో కూడా వచ్చాయి. ఏ ప్రభుత్వమైనా కానీయండి, ప్రభుత్వ మనేది ఒక కంటిన్యువస్ ప్రాసెస్. చీఫ్ సెక్రటరీ లెవెల్‌లో కానీ, మరొక ఆఫీసర్ చేత కాని, ఎంక్వైరీ అనేది జరగడంలో తప్పు లేదు. నేననేది థరో ఎంక్వైరీ జరగాలి.

మ.1.10

అఫీషియల్ సైడ్‌కానీ, లేదా హౌజ్ కమిటి ద్వారా కానీ థరో ఎంక్వయిరీ జరగాలి. ఇంకొక విషయం ఏమిటంటే, అపోజిషన్‌లో ఉన్న సోదరులు గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు 1995లోచేసి ఉండవచ్చు, అంతకుముందు చేసి ఉండవచ్చు, వాటిని తీసి వెలుగులోకి తెస్తే, వారు సమర్ధులుఅని అనుకునేవారు. దానిని పెట్టకుండా దీనిలో కలుపుకుంటే, ఇదేదో దీనిలో లోపం ఉందనే మెసేజ్ కి పోతుంది. ఆ విధంగా పోవడానికి వీలు లేదు. గతంలో ఉందో లేదో it is left to the previous government. ఇంతకు ముందు ప్రభుత్వం కొన్ని తప్పులు చేసిందని భావిస్తున్నప్పుడు ఇది ప్రజా ధనానికి నష్టం జరగకుండా ఉండడానికి హై లెవెల్ కమిటి కానీ, హౌజ్ కమిటికానీ వేసి విచారించవలసిందిగా మా సిపిఐయం పార్టీతరఫున డిమాండ్ చేస్తున్నాను.

ఛైర్మన్: ఇష్యూ అయిపోయింది, ఇప్పుడు అగ్రికల్చర్ డిమాండ్ మీద చర్చ. నరేంద్రకుమార్‌గారూ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇంటరీమ్ రిపోర్ట్ ఇచ్చారని సభ్యులు వెంకటరెడ్డిగారు అన్నారు. అది మీ నోటీసులో లేకపోవచ్చునని అన్నారు. ఆ ఇంటరీమ్ రిపోర్ట్ రెకమెండేషన్స్ ఇచ్చింది. అదే విధంగా ఇంకా ఏమయినా ఉంటే అది కూడా ఆఫీసర్ ద్వారా ఎంక్వయిరీ చేస్తే తప్పు ఏమిటి? ఎందుకు దానిని అవాయిడ్ చేస్తున్నారు. ఒకవేళ ఆ రోజు మేము యాక్షన్ తీసుకోకపోతే వారిని తీసుకోవద్దనలేదుకదా? ఏదయినా తప్పు జరిగి ఉంటే దాని మీద యాక్షన్ తీసుకోవచ్చు. ఇంటరీమ్ రిపోర్ట్ కూడా ఇంక్లూడ్ చేయమనండి. వారిని ఎంక్వయిరీ చేయించమనండి. హౌజ్ కమిటి ద్వారా ఎవరి తప్పు ఉన్నా చర్య

తీసుకోమనండి. వారు చేస్తే అది ఒప్పు. ఇతరులు చేస్తే తప్పు కాదని అనడం లేదు. ఎవరు చేసినా తప్పు తప్పే. కాబట్టి అది కూడా ఎంక్వయిరీ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డిః 1995 నుండి ఇప్పటివరకూ జరిగిన దాని మీద 304 ఉంది. గతంలో ఉన్న శాసనసభ్యులు చెప్పారు. హౌజ్ కమిటి వేశారు. ఇంటరీమ్ రిపోర్ట్ ఉందంటున్నారు. దాని గురించి అప్పటి నుండి ఇప్పటివరకూ జరిగిన విషయాల మీద సమగ్రంగా చర్చించవలసిన అవసరం ఉంది. గతానికి సంబంధించి పోవాలంటే, మన హౌజ్ ముందున్నది 1995 నుండి , గతానికి పోవడం లేదు. ఇవన్నీ అయ్యేది కాకపోయినా 1995 నుండి 2000 వరకూ సమగ్రంగా దర్యాప్తు చేయడానికి హౌజ్ ముందుంది. వాస్తవాలను దర్యాప్తు చేస్తే బయటకు వస్తాయి. ఆప్కాబ్ ఏర్పడిన నాటి నుండి పోవాలి. ఉదాహరణకు 1995 నుండి 2004 వరకూ ఉంది. దానికి సంబంధించి సమగ్రంగా దర్యాప్తు చేసి దోషులు ఎవరయితె ఉన్నారో వారి మీద చర్య తీసుకోవాలని మా సిపిఐ పార్టీ తరఫున కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఇది మన రైతాంగం వెన్నెముకకు సంబంధించింది. ఇది ఏ పార్టీనో, వ్యక్తో కాకుండా ఇందులో దోషులు ఎవరయినప్పటికీ వారిపై చర్య తీసుకొని తీరాలి. మన వ్యవస్థకే గౌరవ వ్యవస్థ రైతాంగం. వారిని రక్షించుకోవాలంటే తప్పకుండా సమగ్రమైన విచారణ జరిపాలి. తూ.తూ మంత్రం ఎవరు చేసినా, మోసం చేసుకోవడం అవుతుంది, కాబట్టి ప్రభుత్వం దీని మీద కఠినంగా ఉండాలి. మోసం చేసిన దోషులు బయటపడాలి. ఈ గౌరవ వ్యవస్థను రక్షించుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ చెబుతోంది. 1980 నుండి తీసుకోమని చెబుతోంది. అప్పటి నుండి ఇప్పటివరకూ దోషులు ఎవరనేది ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉంది. ఎవరు మోసం చేసినప్పటికీ అక్కడా, ఇక్కడా ఎవరు మోసం చేసినప్పటికీ రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ఈ విషయంలో దోషులకు శిక్ష పడవలసిన అవసరం ఉందని మా పార్టీ తరఫున కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః ప్రతిపక్షనాయకులు ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు. ఎవరు భయపడుతున్నారనేది ప్రజలు చూస్తున్నారు. హౌజ్ కమిటి ఇంటరిమ్ రిపోర్ట్ ఇచ్చిందని అన్నారు. ఆ రిపోర్ట్‌ను నేను సభలో పెడతాను. అది క్లియర్. వారు 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి తాను ఫెయిల్ అయిన దానిని , తాను తీసుకోని దానిని, తాను చేయనిదానిని నన్ను తీసుకోమని చెప్పడం ఎంత వరకూ సమంజసం . నాకయితే తెలియదు. అది ఆయనే చెప్పాలి. నేను చెప్పేది కాదు. ప్రతిపక్షనాయకులు సిపిఐ, సిపియంవారు 1995 వరకూ అన్నారు. కోర్టికి వెళ్లారని చెప్పడం జరిగింది. కోర్ట్ ఈ సబ్జక్ట్‌లోకి వెళ్లడం లేదు. ఏదో మెరిట్స్ మీద కేసు కొట్టివేసినంతమాత్రాన దానిలోని సబ్జక్ట్ కరెక్ట్‌అని చెప్పడం లేదు. నేను చాలా క్లియర్‌గా చెప్పాను. లోన్ శాంక్షనింగ్ కాకుండా ఇర్రెగ్యులర్‌గా శాంక్షన్స్ ఎక్కడెక్కడ అయ్యాయో, ఎక్కడెక్కడ ఎలిగేషన్స్ ఉన్నాయో, మిగతా ఆధారాలు గౌరవ సభ్యులు సభ ముందు ఉంచారు. దాని మీద స్పెషల్ చీఫ్ సెక్రటరీతో రెండు నెలలు టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి ఖచ్చితంగా ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకుంటానని సభలో క్లియర్‌గా చెప్పాను. ఇందులో భయపడవలసిన పని లేదు. భయమనేది ఉంటే వారే భయపడుతున్నారు. ఏమవుతుందో, ఏమవుతుందోనని భయపడి ఎలా కంగారుపడి లేస్తున్నారో కనబడుతోంది. వారంతా భయపడి ఉలిక్కిపడుతున్నారు. ఎంతో భయపడి చూస్తున్నారు. వారు 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి తీసుకోలేనిది, నన్ను ఇప్పుడు తీసుకోమనడం బాధ్యతా?, అది సబబు కాదు. ప్రజలంతా చూస్తున్నారు. ఇందులో ఎవరినీ దాచవలసిన అవసరం, ఆవశ్యకత లేదు. ఖచ్చితంగా ఎంక్వయిరీ చేసి ఎవరు ఇన్‌వాల్వ్ అయినా చర్య ఖచ్చితంగా తీసుకుంటామని సభ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

ఛైర్మన్ః ఇష్యూ అయిపోయింది, దయచేసి ఎవరూ అడగవద్దు. రి–ఓపెన్ చేసే ప్రశ్న లేదు. తరువాతి సబ్జక్ట్‌కి వెళదాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు తమ తమ స్థానాలలోనిలబడి మాట్లాడసాగారు )

ఇంత మంది నిలబడితే ఎలా? దయచేసి కూర్చోండి ఒక్కసారి 10 మంది నిలబడితే ఎలా? ఇది ఎక్కడి సాంప్రదాయం? ఒక్కరు మాట్లాడాలని ఉంటే ఒక్కరే మాట్లాడండి. డిసిప్లిన్ లేకపోతే ఎలా చెప్పండి.

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః ఇప్పుడు మేము ఇక్కడ భయపడుతున్నామని వారంటున్నారు. 1989 నుండి 1994 వరకూ చేయించడానికి వారెందుకు భయపడుతున్నారో? న్యాయం జరగాలి. మంత్రిగారు చెప్పిన మాట కరెక్ట్‌కాదు. ఆ రోజు మా దృష్టికి రాకపోవచ్చు. మేము చేయలేదు. మీరు చేయలేదు కాబట్టి మేము చేయముఅనడం అసమంజసం. ఈనాడు మనం వాస్తవాలను బయటకు తేవడానికి ఇక్కడ కూర్చున్నాము. 1989 నుండి 1994 వరకూ తరువాత 2003-04 వరకూ ఏమి జరిగిందో మనం విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. అప్పుడు చేయలేదు కాబట్టి మేమూ చేయము అనడం సమంజసం కాదు. మంత్రిగారు ఎందుకు దీనికి భయపడుతున్నారో ఒకసారి విశదీకరించాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః ఈహౌజ్ కమిటి రిపోర్ట్‌ను ఎందుకు దాచుకున్నారో వారే సమాధానం చెప్పాలి. నేను ఎందుకు భయపడాలి. వారే భయపడాలి. హౌజ్ కమిటి ఇంటరిమ్ రిపోర్ట్ ఎందుకు దాచారో వారే సమాధానం చెప్పాలి. నేను ఎందుకు చెబుతాను. 1995 నుండి ఎంక్వయిరీ చేయిస్తానని చాలా క్లియర్‌గా చెప్పాను. వారు దాచిన దానికి నేను ఎందుకు సమాధానం చెప్పాలి.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు తమ తమ స్థానాలలోనిలబడి మాట్లాడసాగారు )

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః మాకెందుకు భయం .......

ఛైర్మన్ః జనార్ధనరెడ్డిగారూ, ఎన్నిసార్లు చెప్పిందే చెబుతారు. సభలో ఒకసారి ఒక సభ్యుడే మాట్లాడాలి. ఈ విధంగా మాట్లాడడం పద్ధతి కాదు. నేను కూర్చోమంటే మీరు కూర్చోవాలి. అది మర్యాద. స్పీకర్ మాట వినాలి. వినకపోతే అమర్యాద. వినకుండా, స్పీకర్ మీద రెస్పెక్ట్ లేకుండా సభ నడవద్దు అంటే మంచిది కాదు. ముందు మీరు కూర్చోండి. ఇలా చేయడం పద్ధతి కాదు. పిలిస్తేనే లేవండి. మంత్రిగారు చెప్పారు. దయచేసి కూర్చోండి. ఆ ఐటెం క్లోజ్ అయింది. తరువాతి ఐటెంకి వెళదాము. ఇప్పుడు అగ్రికల్చర్ డిమాండ్ మీద డిస్కషన్.

( అంతరాయం )

మ. 1.20

శ్రీ పి.కేశవ్ :- నేను సబ్జక్టులోకి వెళ్లడం లేదు. మంత్రి గారు మాట్లాడుతూ, సభా కమిటి, సభకు సంబంధించింది. సభా కమిటి రిపోర్టుని, ప్రభుత్వం దాచిపెట్టిందని అంటే అది ఈ సభని అవమానించడమే ఔతుంది. Speaker is the custodian for that report as it belongs to the House. ప్రభుత్వానికి సంబంధం లేని విషయాన్ని, దాచి పెట్టారని ఆరోపించడమన్నది సరైన పద్ధతి కాదని మంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్):- అధ్యక్షా, గౌరవ సభ్యులు కేశవ్, ఇది సభకి అవమానం అనే విధంగా మాట్లాడారు. House Committee report, It is the property of the House. వారు చెప్పినప్పుడు హౌజ్ కమిటి ప్రాపర్టీ ఔతుంది.

మరి మంత్రి గార్ని అది పెట్టమనప్పుడు ఏ విధంగా సమంజసంగా ఉంటుంది. మీరు ఈ చర్చను ఆపితే సరిపోతుంది. మీరు రూలింగ్ ఇచ్చి let us proceed with the business.

(అంతరాయం)

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):- నేను మాట్లాడుతుంటే, వారు నాకు అడ్డు తగులుతున్నారు. ప్రొద్దుటి నుండి నేను కామ్‌గా కూర్చొని ఉన్నాను. రోశయ్య గార్ని చెప్పమనండి. వారి పైపు కూడా చూడకుండా కూర్చొన్నాను. హౌస్ కమిటి రిపోర్టు ఉండేది స్పీకర్‌గారి దగ్గర. ఇది హౌస్‌కి ప్రాపర్టీ. కాబట్టి స్పీకర్ గారు ఎప్పుడు తలచుకొంటే అప్పుడు హౌజ్‌లో ప్రవేశపెట్టడానికి పర్మిషన్ ఇస్తారు. కానీ, ఈ హౌజ్ కమిటి ఛైర్మన్‌గా ఎవరు ఉన్నారు. వారు స్పీకర్ గార్కి రిపోర్టు సబ్మిట్ చేస్తే, సభా సమక్షంలో పెట్టారా? తదితర విషయాలు సభలో చెప్పాల్సిన అవసరం వీరికి ఉందా, లేదా? నాకు మంత్రి గార్ని చూస్తే బాధ వేస్తోంది. 1989 నుండి 1994 వరకు చాలా ఎక్కువ అన్యాయాలు, అవకతవకలు జరిగి ఉంటాయి. అందుకే వీరు అంత భయపడుతున్నారు. ఎందుకు ఇంక్లూడ్ చేయడంలేదో అర్థం కావడం లేదు. దోషులెవరైనా తప్పకుండా శిక్షించాలి. 1995-2004 వరకు ఎవరు అవకతవకలకు పాల్పడ్డా శిక్షించండి. మేము వెనుకకు పోవడం లేదు. 1989 -1994 మధ్యలో జరిగిన విషయాలపై ఎందుకు ఇంక్లూడ్ చేయడం లేదో, ఎందుకు మంత్రి గారు భుజాలు తడుముకొంటున్నారో మంత్రిగారు వివరించాలని మనవి చేస్తున్నాను.

ఛైర్మన్ :- దయచేసి కూర్చోండి. ఆయన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కి జవాబు చెపుతాను. సభా కమిటి రిపోర్టు ఏదైనా ఉంటే దానిని సభ ముందు పెట్టాలన్నది నా రూలింగ్. Now we are going to the next item.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మంచి రూలింగ్ ఇచ్చినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఏదైతే ఇంటిరీయం రిపోర్టు పెడుతున్నారో దాన్ని కాగ్నిజన్స్‌లోకి తీసుకొని, అందులో అవకతవకలు ఉంటే, యాక్షన్ తీసుకోమనండి. It is a public report. There is nothing wrong in it. అది చేస్తే ఇంకా హుందాగా ఉంటుంది. గవర్నమెంట్ నుండి రిపోర్టు మీ దగ్గరకు వస్తుంది. రిపోర్టు ఎటూ సభలో పెడుతున్నారు. పెట్టినప్పుడు, దీంట్లో ఉన్న కంటెంట్స్‌పైన, ఆరోపణలు, ఫ్యాక్ట్స్‌పైన స్పెషల్ సి.ఎస్. గారితో విచారణ అన్నారు. మీరు రెఫర్ చేయడండి. యాక్షన్ తీసుకోండి. ఇంకా హుందాగా ఉంటుంది. Government is continuous process. ఎవరు చేసిన, ఎప్పుడు వచ్చినా, మీరు యాక్షన్ తీసుకవాలి. ప్రజాస్వామ్యంలో ఎవరూ శాశ్వతం కాదు. ఎక్కడ అవకతవకలు జరిగాయో వాటిపైన యాక్షన్ తీసుకోవాలి. అది కూడా ఇంక్లూడ్ చేయండి.

CHAIRMAN: It is up to the Government. I cannot direct the Government. హౌజ్ కమిటి రిపోర్టు, హౌజ్ ప్రాపర్టీ కాబట్టి నేను పెట్టమని చెప్పాను. మిగతా వాటితో నాకు సంబంధం లేదు. If they want, they can. I have no objection.

(అంతరాయం)

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు.

CHAIRMAN : You can't compel the Government.

మ. 1.30

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, వ్యవసాయ డిమాండ్ పై చర్చ ప్రారంభమయ్యే ముందు గౌరవ సభ్యులు ఒక చిన్న సవరణను గుర్తించాలి. వ్యవసాయం డిమాండ్ 27, పేజీ నెం.9, 11వ లైన్‌లో విత్తనాలు 15.85 లక్షల క్వింటాళ్లు అని ఉంది. దానిని 17.95 లక్షల క్వింటాళ్లుగా సవరణ చేయడం జరిగింది. అది గమనించాలని సభ్యులను కోరడం జరుగుతోంది.

(అంతరాయం)

ఛైర్మన్ :- ఒక విషయం మీకు తెలియజేయాలి. స్పీకర్ గారు ముఖ్యమంత్రి గార్ని, మంత్రి గార్ని గానీ నా అంతట నేను మాట్లాడమని చెప్పడానికి అధికారం లేదు. మీరు కోరినదానికల్లా సమాధానం చెప్పాలని నేను అడగరాదు. వారు చెప్పదలచుకొంటే, చెప్పవచ్చు. దయచేసి సభ్యులు కూర్చోండి. మనం ఎవర్ని సభలో బలవంత పెట్టలేము. It is up to you.

(అంతరాయం)

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- 1989-95 వరకు జరిగిన అవకతవకలను వారు షీల్డ్ చేస్తున్నారు.ఈ విషయమై ముఖ్యమంత్రి గారు తన అభిప్రాయాన్ని చెప్పాలి.

(అంతరాయం)

ఛైర్మన్ :- ఇది పద్ధతి కాదు. దయచేసి కూర్చోండి. మీరు ఎవర్నీ బలవంతపెట్టలేరండి. వారు స్పందించి జవాబుచెపితే చెపుతారు, లేకపోతే లేదు. మీరు మంత్రిగా చేశారు. మీకు అన్ని విషయాలు తెలుసు. మీరు కూర్చోండి. సభా సమయం వృధా అవుతోంది. మీరు ఈ విధంగా అడ్డు తగులుతూనే ఉంటా మంటే అది మీ ఇష్టం. నేనేమి చేయలేను.

(అంతరాయం )

దయచేసి కూర్చోండి. Nothing will go on record. మీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తామంటే ఎట్లా. నేను చెప్పినట్లు మీరు వినాలి కదా.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మేము కూడా సవినయంగా మనవి చేస్తున్నాము. దానిని కూడా ఇంక్లూడ్ చేయండి.

(అంతరాయం)

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 08.30 AM on Tuesday, the 6th July, 2004.

(The House then adjourned at 1.32 PM to meet again at 08.30 AM on Tuesday, the 6th July, 2004.)